అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 1-7-2023

సంపుటి : 9 | సంచిక : 139 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

తమిళనాడు గవర్నర్‌ను తొలగించండి

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : తమిళనాడు మంత్రివర్గం నుంచి మంత్రి సెంథిల్ బాలాజీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి తొలగించడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. గవర్నర్ పదవి నుంచి ఆర్ ఎన్ రవిని వెంటనే వెనక్కి పిలవాలని భారత రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి సలహా లేకుండా మంత్రులను నియమించే లేదా తొలగించే హక్కు గవర్నర్‌కు లేదని, ఈ చర్య పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని పొలిట్‌బ్యూరో తెలిపింది. రాష్ట్ర రాజకీయాల్లో, రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో జోక్యం చేసుకునే విధంగా ఆర్‌ఎన్ రవి వరుసగా చర్యలకు ...9లో

కలిసే ముందుకెళ్తాం...

సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి సమావేశం నిర్ణయం

- పొత్తుల కోసం వెంపర్లాడం • బలమున్న నియోజకవర్గాల్లో పనిచేస్తున్నాం
- మా రాజకీయ విధానంలో మార్పులేదు • కాంగ్రెస్‌తో వెళ్తామన్నది నిరాధార ఆరోపణ
- బీజేపీకి వ్యతిరేక శక్తులను ఏకం చేయడమే మా లక్ష్యం
- అవసరమైతే ఆ ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహించాలి
- పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదు
- 11 లక్షల ఎకరాలకు హక్కు పత్రాలివ్వాలి : విలేకర్ల సమావేశంలో తమ్మినేని, కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'కమ్యూనిస్టులం కలిసే ముందుకు సాగుతాం'. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో చావైనా, రేవైనా కలిసే ఉండాలని నిర్ణయించాం. అలాగే ముందుకెళ్తాం. కమ్యూనిస్టుల్లేని అసెంబ్లీ, పార్లమెంటు దేవుడు లేని దేవాలయం లాంటిది. ప్రజలు దాన్ని గుర్తిస్తున్నారు. మా స్ఫూర్తిని, ఐక్యతను ప్రజలు ఆదరించాలి.'అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు.

'కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కలిసుండాలని నిర్ణయించాం. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడిన ఘనత సీపీఐ, సీపీఐ(ఎం)కు దక్కింది. దానిపై అనేక విమర్శలు వచ్చినా ప్రజలకు, ఇరు పార్టీల కార్యకర్తలకు బీజేపీ ప్రమాదాన్ని వివరించి చెప్పాం. మంచి ఫలితం వచ్చింది. మునుగోడులో బీజేపీ గెలిస్తే ఎమ్మెల్యేల కొనుగోలుకు ఓ సాధనంగా ఉపయోగపడేది. బీఎల్ సంతోష్ ఆ ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అస్థిరంగా మారే ప్రమాదంలో పడేది. కానీ మునుగోడు ఫలితం తర్వాత మమ్మల్ని విమర్శించిన వారు కూడా హర్షించారు.'అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.

హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో శుక్రవారం సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుల ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, ...9లో

పోడు రైతులపై కేసులు రద్దు...

గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ

కుమురంభీం-ఆసిఫాబాద్‌లో సీఎం కేసీఆర్

- రాష్ట్రంలో 4లక్షల ఎకరాలకు పట్టాలతోపాటు రైతుబంధు
- 75ఏండ్లు సాగులో ఉన్నట్టు ఆధారాలు చూపితే గిరిజనేతరులకూ పట్టాలు
- గిరిజన గూడేలు.. తండాలకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం
- ధరణి పోతే పైరవీకారులు దోచుకుంటారని వ్యాఖ్య
- సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రారంభం

"రాష్ట్రంలో 4లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందిస్తున్నాం.. ఈ ప్రక్రియ కుమురంభీం జిల్లా నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో 47వేల ఎకరాలకు పోడు పట్టాలు అందజేస్తున్నాం.. అవి కూడా మహిళల పేరున ఇస్తున్నాం.. పట్టాలతోపాటు రైతుబంధు నిధులు కూడా జమ చేస్తాం.. పోడు లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చాక కూడా వారిపై కేసులు ఉంటే బాగుండదు.. ఆ కేసులన్నీ ఎత్తేస్తాం.. ఇకపై వారిపై ఎలాంటి కేసులూ ఉండవు.. మరోపక్క పొలాలకు రూ.300కోట్లతో త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.."

\- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

శుక్రవారం కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ముఖ్యమంత్రి నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనం, బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు పోడుపట్టాల పంపిణీ చేశారు. అలాగే, పలువురికి రైతుబంధు చెక్కులు ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజనేతరుల గురించి స్పందిస్తూ.. 75 సంవత్సరాలుగా పోడు భూముల్లో సాగులో ఉన్నట్టు ఆధారాలు చూపిస్తే వారికీ త్వరలో పట్టాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగుల సహకారాన్ని గుర్తుచేసి.. అభినందించారు. అంతకు ముందు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

గతంలో మంచం పట్టిన మన్యం అనే వార్తలు వచ్చేవని..భగీరథ నీరు వచ్చిన తర్వాత ఆ సమస్య లేకుండా పోయిందని తెలిపారు. మన్యం వీరుడు కుమురంభీం పేరుతో ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసుకోవడం ...9లో

నేడు గ్రూప్-4 రాతపరీక్ష

- 9.51 లక్షల మంది దరఖాస్తు
- 2,846 కేంద్రాల ఏర్పాటు
- 15 నిమిషాల ముందే గేట్లు మూసివేత

వివరాలు 2లో..

13 వేలతో ఎట్ల బతకాలో చెప్పండి

- జీవో 21 గెజిట్ చేసి రూ.27వేలు వేతనం ఇవ్వాలి
- మార్కెట్ సెక్యూరిటీ గార్డుల యూనియన్ ధర్నాలో పాలడుగు భాస్కర్

వివరాలు 3లో..

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

అటవీ సంరక్షణ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- అటవీ భూమి దోపిడి ఆపాలి
- దేశవ్యాప్తంగా భూమి అధికార్ ఆందోళన్ నిరసనలు

న్యూఢిల్లీ : అటవీ సంరక్షణ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని భూమి అధికార్ ఆందోళన్ (బీఏఏ) డిమాండ్ చేసింది. శుక్రవారం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అటవీ సంరక్షణ చట్ట తిరోగమన సవరణలు, అటవీ భూమి దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లో రైతు, వ్యవసాయ కార్మిక, గిరిజన తదితర 50కిపైగా సంఘాల కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. వివిధ రాష్ట్రాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు జరిగాయి. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో ఆందోళన జరిగింది. అలాగే కర్నాటకతో పాటు వివిధ రాష్ట్రాల్లోనూ ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంగా బీఏఏ నేత హన్నన్ మొల్లా మాట్లాడుతూ అటవీ భూములు కనికరం లేకుండా దోపిడీకి గురవుతున్నాయనీ, ఇది తీవ్రమైన పర్యావరణ నష్టానికి, స్థానిక ప్రజలను వేరే చోటకి తరలింపుకు దారితీసిందని విమర్శించారు. అటవీ పరిరక్షణ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు గిరిజన వర్గాల హక్కులకు తీవ్ర ముప్పు తెచ్చిపెడతాయని తెలిపారు. ప్రతిపాదిత సవరణలు 2006 అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ), 2013 నాటి భూ సేకరణ, పరిహారం, పునరావాస చట్టం (ఎల్ఏఆర్ఆర్)లోని నిబంధనలను విస్మరిస్తాయని చెప్పారు. తద్వారా అట్టడుగు వర్గాల హక్కులను ఉల్లంఘిస్తున్నాయన్నారు. గ్రామ సభలను పిలిచే స్థానిక పరిపాలన సంస్థల అనుమతి లేకుండా అటవీ భూమి మళ్లింపులను వేగవంతం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అట్టడుగు వర్గాల రాజ్యాంగ హక్కులను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. ఈ సవరణలు కేంద్ర ప్రభుత్వానికి విస్తృతమైన అధికారాలను మంజూరు చేస్తాయనీ, ఈ అధికార కేంద్రీకరణ అటవీ సలహా కమిటీ, కేంద్ర సాధికారిత కమిటీ వంటి ఇప్పటికే ఉన్న చెక్‌లు, బ్యాలెన్స్‌లను బలహీనపరుస్తాయని విమర్శించారు. తగిన అటవీ అనుమతుల అవసరాలు లేకుండా అడవులు, అటవీ వనరులపై నియంత్రణ సాధించడానికి ప్రయివేటు సంస్థలకు అవకాశాలను కల్పిస్తాయని, ప్రభావ అంచనాలు, నియంత్రణ పర్యవేక్షణ లేకపోవడం ఆవాసాలు, జాతులు, అటవీ పర్యావరణ వ్యవస్థలకు ప్రమాదాలను కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రతిపాదిత సవరణలు గ్రామసభల అధికారాన్ని బలహీనపరుస్తాయనీ, కేంద్ర ప్రభుత్వ చేతిలో పాలనా అధికారాన్ని కేంద్రీకరించాయని అన్నారు. ఇది జీవవైవిధ్య పరిరక్షణ కోసం స్థానిక స్థాయి చర్యలను బలహీనపరుస్తుందనీ, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉంటుందని అన్నారు. అందుకే అటవీ సంరక్షణ సవరణ బిల్లు-2023ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ గమనం

ఉక్రెయిన్ వైఫల్యంతో బైడెన్ భవితకు తిప్పలు

న్యూయార్క్: ఉక్రెయిన్ రష్యాపై చేస్తున్న ప్రతిదాడి విఫలం కావటంతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రాబోయే ఎన్నికల్లో ఓటమిపాలయ్యే అవకాశం ఉన్నట్టు ప్రముఖ జర్నలిస్టు సేమౌర్ హెర్ష్ అభిప్రాయపడ్డారు. డోనెట్స్క్, లుగాన్స్క్, ఖేర్సన్, జపోర్జియా ప్రాంతాలపైన రష్యా పట్టు ఏమాత్రం సడల లేదని ఆయన ఓ పత్రికకు రాసిన వ్యాసంలో పేర్కొన్నాడు.

రష్యాలో 24గంటలపాటు జరిగిన తిరుబాటు ఉక్రెయిన్ ప్రతిదాడి వైఫల్యం నుంచి కాసేపు అందరి దృష్టిని మరల్చినా ఉక్రెయిన్ ఘోర పరాజయం పాలవటం ఖాయమనిపిస్తున్నది. ఉక్రెయిన్‌లో అమెరికా పోషిస్తున్న పాత్రను తన విదేశాంగ విధాన విజయంగా ప్రకటించుకుని 2024లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించాలన్న ఆశతోవున్న బైడెన్ రాజకీయ భవితను ఉక్రెయిన్ పరాజయం దెబ్బ తీస్తుందని హెర్ష్ విశ్లేషించాడు. ఇప్పటివరకు అమెరికా ఉక్రెయిన్‌కు 150 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను అందించింది. ఉక్రెయిన్ ఓడిపోతే దాని ప్రభావం బైడెన్ భవితపై తీవ్రంగా ఉంటుంది.

ఉక్రెయిన్ ప్రతిదాడి ముందుకు సాగకపోవటానికి గల కారణం అది కేవలం ప్రారంభం మాత్రమేనని, పశ్చిమ దేశాల్లో శిక్షణ పొందిన సైన్యాన్ని ఇంకా రంగంలోకి దింపలేదని ఉక్రెయిన్ రక్షణ మంత్రి అలెక్సీ రెజనికోవ్ ప్రకటించాడు. ఉక్రెయిన్ విజయం గురించి మీడియాలో ఎంతగా ప్రచారం చేసినా యుద్ధరంగంలో ఫలితాలు అంతగా ఆశాజనకంగా లేవు. అమెరికాలో బైడెన్‌కున్న జనామోదం రోజురోజుకూ క్షీణిస్తున్న స్థితిలో డెమోక్రాట్లు అప్రమత్తం కావాలని హెర్ష్ హెచ్చరించాడు. ఉక్రెయిన్ సైన్యం ఎంతగా ముందుకు తోసుకొచ్చినా తమ రక్షణ రేఖలను అధిగమించటం అటుంచి కనీసం వాటి సమీపంలోకి కూడా రాలేకపోతున్నాయని రష్యన్ రక్షణ శాఖ ప్రకటించింది. అంతేకాకుండా జర్మనీ సరఫరా చేసిన లియోపార్డ్ 2 భారీ ట్యాంకులు, అమెరికా సరఫరా చేసిన బ్రాడ్లే యుద్ధ శకటాలు రష్యా దాడుల్లో కుప్పయిపోతున్నాయి.

ఇదిలావుండగా నాటో దేశాలకు చెందిన అధికారులు కూడా ఉక్రెయిన్ చేస్తున్న ప్రతిదాడి సజావుగా సాగటంలేదని తమ ప్రయివేటు సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. తత్ఫలితంగా ఉక్రెయిన్‌కు చేస్తున్న సహాయంలో కోతపడే అవకాశం ఉంది. రష్యాపై ఉక్రెయిన్ చేస్తున్న ప్రతిదాడిలో చెప్పుకోదగిన విజయాలు ఏమీలేవని నాటో కమాండర్, క్రిష్టోఫర్ కవోలి ఒక ప్రయివేటు సమావేశంలో చెప్పాడు. దీని ప్రభావం ఉక్రెయిన్‌కు అందిస్తున్న ధన సహాయం, మద్దతు, అన్నింటికంటే ముఖ్యంగా రానున్న శాంతి చర్చలపై ఉంటుందని అన్నాడు. ఇటువంటి అవగాహన ఉన్నప్పటికీ పైకి మాత్రం రష్యాను ఓడించే వరకు ఉక్రెయిన్‌కు తమ మద్దతు ఉంటుందని పశ్చిమ దేశాల అధికారులు భీరాలు పలుకుతున్నారు.

నేడు గ్రూప్-4 రాతపరీక్ష

9.51 లక్షల మంది దరఖాస్తు

- 2,846 కేంద్రాల ఏర్పాటు
- 15 నిమిషాల ముందే గేట్లు మూసివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 పోస్టులకు రాతపరీక్ష శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఏర్పాట్లను పూర్తి చేసింది. శనివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2ను ఓఎంఆర్ ఆధారంగా ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అయితే పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తారు. అభ్యర్థులు పేపర్-1కు ఉదయం 9.45 గంటల్లోపు, పేపర్-2కు మధ్యాహ్నం 2.15 గంటల్లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఆ తర్వాత అభ్యర్థులను అనుమతించరు. పేపర్-1కు ఉదయం ఎనిమిది గంటల నుంచి పేపర్-2కు మధ్యాహ్నం ఒంటి గంట నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి వెళ్లే ముందు భద్రతా సిబ్బందికి, గదిలోకి వెళ్లాక ఇన్విజిలేటర్‌కు ఫొటో గుర్తింపు కార్డును చూపించాలి. ఈ పరీక్షకు అభ్యర్థులు భారీగా హాజరు కానుండడంతో వేలిముద్రను తప్పనిసరి చేశారు. ఓఎంఆర్ పత్రంలో బ్లూ/బ్లాక్ పెన్‌తో పేరు, కేంద్రం కోడ్, హాల్‌టికెట్, ప్రశ్నాపత్రం నెంబర్ రాయాలి. హాల్‌టికెట్, ప్రశ్నాపత్రం నెంబర్ సరిగా రాయకున్నా, బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ కాకుండా ఇంక్‌పెన్, జెల్‌పెన్, పెన్సిల్ ఉపయోగించినా ఓఎంఆర్ పత్రం చెల్లుబాటు కాదు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, రిమోట్‌తో కూడిన కారు తాళాలు, విలువైన, నిషేధిత వస్తువులను అభ్యర్థులు తీసుకెళ్ల కూడదు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలి. షూ వేసుకుని రాకూడదు. గ్రూప్-4 రాతపరీక్ష నిర్వహించే పరీక్షా కేంద్రాలున్న విద్యాసంస్థలకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం సెలవును ప్రకటించింది. వచ్చేనెల ఎనిమిదిన రెండు శనివారాన్ని పనిదినంగా పరిగణించాలని సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం గతేడాది డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్ ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-4కు రాష్ట్రవ్యాప్తంగా 9,51,205 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 2,846 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేసిన వారిలో శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల వరకు 9,01,051 (94.72 శాతం) మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50,154 (5.27 శాతం) మంది డౌన్‌లోడ్ చేసుకోలేదని వివరించారు. 2,846 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

- ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొట్టిన మరో కంటైనర్
- వంటకోసం తెచ్చుకున్న సిలిండర్ పేలి.. అకస్మాత్తుగా మంటలు
- డ్రైవర్‌తోపాటు, క్లీనర్ సజీవ దహనం
- పుర్రె, మొండెం మాత్రమే మిగిలి.. భయంకరంగా దృశ్యాలు..



నవతెలంగాణ-నార్సింగి

జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఓ కంటైనర్ లారీని వెనుక నుంచి వచ్చిన మరో కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి డ్రైవర్, క్లీనర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోగా.. వంటకోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో.. వారిద్దరూ సజీవ దహనం అయ్యారు. కేవలం పుర్రె, మొండెం మాత్రమే మిగిలి ఉన్న.. ఈ భయానక ప్రమాదం శుక్రవారం తెల్లవారుజామున మెదక్ జిల్లాలోని నార్సింగి మండలం కాస్లాపూర్ శివారులోని జాతీయ రహదారి 44పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రైవర్ భజంత్రీ బసవరాజ్(35), క్లీనర్ పుజేర్ నాగరాజు(27) కంటైనర్ లారీలో గత నెల 29న బెంగుళూరు నుంచి నాగపూర్‌కు బయల్దేరారు. అయితే నార్సింగి మండలం కాస్లాపూర్ గ్రామ శివారులో మరమ్మతుల కోసం నిలిపి ఉంచిన మరో కంటైనర్ లారీని.. వెనుక నుంచి వచ్చి బసవరాజ్ నడిపిస్తున్న కంటైనర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బసవరాజు, నాగరాజు ఇద్దరూ క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. అదే సమయంలో వంటకోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ పేలడంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో వారిద్దరూ అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. డ్రైవింగ్ సీట్లో ఉన్న మృతదేహానికి సగభాగం కాలిన పుర్రె, పక్క సీట్లో పడుకుని ఉన్నట్టు ఉన్న మృతదేహానికి కాలిపోయిన మొండెం, పుర్రె మాత్రమే మిగిలి ఉండడంతో.. ఘటనను చూసిన వారు భయభ్రాంతులకు గురయ్యారు. అంతేకాకుండా ఈ నిలిపి ఉన్న లారీలో లోడ్ చేసి ఉన్న టైర్లకు మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ శ్రీధర్, ఇతర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సాయంతో మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాద ఘటనపై నార్సింగి ఎస్ఐ నర్సింలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీలోనూ కేసీఆర్ కోవర్టులు

ఇతరుల స్వేచ్ఛ, గౌరవానికి భంగం కలిగించొద్దని చురకలు

- ఈటల కౌంటర్ ఎటాక్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీలో 'దున్నపోతు' వ్యవహారం దుమారం రేపుతున్నది. చినుకు చినుకు కాస్త జడివానలా మారినట్టు జితేందర్‌రెడ్డి ట్వీట్‌తో గ్రూపుల పోరు తారాస్థాయికి చేరుకున్నది. ఈటల కౌంటర్ ఎటాక్‌తో ఇంటి పోరు బజారున పడ్డది. జితేందర్‌రెడ్డి ట్వీట్ చేసి రెండు రోజులవుతున్నా దాన్ని నేతలెవ్వరూ ఖండించలేదు. పార్టీలో ఈ ధోరణి మంచిదికాదనీ, నేతలెవ్వరూ అలా ట్వీట్లు చేయొద్దని అధిష్టానం చెప్పలేదు. రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఎంపీ బండి సంజయ్‌కుమార్ వాటిని ఖండించకపోవడం పైనా ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఆ ట్వీట్‌ను ఉపసంహరించుకోవాలని ఎందుకు సూచించలేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఇంత రచ్చ జరుగుతున్నా జితేందర్‌రెడ్డి తొలగించకపోవడాన్ని బట్టి చూస్తేనే ఈటలకు వ్యతిరేకంగా ఆ పార్టీలో బలమైన ఫోర్స్ పనిచేస్తున్నదని అర్థమవుతున్నది. ఈ వాస్తవాన్ని పసిగట్టిన ఈటల రాజేందర్ తన స్థాయిలోనే విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. 'వయస్సు, అనుభవం ఉన్నవారు ఏదిపడితే అది మాట్లాడొద్దు. జాగ్రత్తగా ఉండాలి. ఇతరుల స్వేచ్ఛ, గౌరవానికి భంగం కలిగేలా చూడొద్దు' అంటూ తనదైన శైలిలో చురకలు అంటించారు. అదే సమయంలో కాంగ్రెస్‌పార్టీలోనే కాదు...బీజేపీలోనూ కేసీఆర్ కోవర్టులున్నారని మరోమారు బాంబు పేల్చారు. ఆ కోవర్టులు పార్టీలోనే ఉంటూ అదే పార్టీని ముంచుతారని మరోమారు హెచ్చరికలు జారీ చేశారు. కోవర్టులతోనే కేసీఆర్ రాజకీయం చేస్తారనీ, ఇంటిదొంగల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ 'కోవర్ట్' కామెంట్ చేయడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ చేశారు. ఆ సమయంలో తమ పార్టీలో 'కోవర్టులెవ్వరూ లేరు' అంటూ బండి, విజయశాంతి, పలువురు సీనియర్లు ఖండించిన సంగతి తెలిసిందే. తాజా ఈటల బాంబుతో...అసలు పార్టీలో కేసీఆర్ కోవర్టులు ఎవరు? అనే చర్చ తెరపైకి వచ్చింది. ఇది ఎటువైపు దారి తీస్తుందో అని ఆ పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, బలమైన ముదిరాజ్ సామాజిక తరగతి నుంచి వచ్చిన ఈటల రాజేందర్ సేవలను బీజేపీ సరిగ్గా వాడుకోవట్లేదనే విమర్శ రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్నది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు కూడా తాము గీసిన చక్రబంధంలో ఉండి పనిచేయాలనే బీజేపీ విధానం కూడా ఆ పార్టీకి చేటు చేస్తున్నదనే అభిప్రాయమూ వ్యక్తమవుతున్నది. ఈ పద్ధతే ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డి, కపిలవాయి దిలీప్‌కుమార్, తదితర నేతలు అంటీముట్టనట్టు ఉండటానికి కారణమనే చర్చ కూడా నడుస్తున్నది.

ఈటలకు వై ప్లస్ భద్రత
బుల్లెట్ ప్రూఫ్ కారు, 16 మంది పోలీసులతో రక్షణ

ఈటల రాజేందర్‌కు రాష్ట్ర ప్రభుత్వం వైప్లస్ భద్రతను కల్పించింది. అతనికి బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది. 16 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నుంచే ఆయనకు వైప్లస్ కేటగిరీ భద్రత అమల్లోకి రానున్నది. బీజేపీలో జరుగుతున్న పరిణామాలు, మరోవైపు తన భర్తను చంపించే కుట్ర జరుగుతున్నదని జమున చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యి ఈ నిర్ణయం తీసుకున్నది. దీనికి ముందే కేంద్ర ప్రభుత్వం ఆయనకు ప్రత్యేక భద్రత కల్పించబోతుందన్న ప్రచారం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఈటలకు భద్రత అంశాన్ని ఐపీఎస్ ఆఫీసర్‌ను పంపి పరిశీలించాలని కేటీఆర్...డీజీపీని ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో డీసీపీ సందీప్‌రావు ప్రత్యేక నివేదికను డీజీపీకి అందజేశారు. ఈ క్రమంలో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. సౌమ్యుడైన ఈటల రాజేందర్ విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూడా రాజకీయ ఎత్తుగడలో భాగమేనన్న చర్చ నడుస్తున్నది.

పాత, కొత్త లేకుండా కలిసి సాగుతాం..

- ఖమ్మం జిల్లాకు భట్టి, రేణుక రెండు కండ్లు.. పొంగులేటి మూడో కన్ను
- అధికారంలోకి రాగానే నూటికి నూరుపాళ్లు ధరణీ పోర్టల్ రద్దు
- పదవి ఇవ్వనందుకు మీ అయ్య టీడీపీని వీడలేదా..?
- పొంగులేటిపై కేటీఆర్ వ్యాఖ్యలకు : రేవంత్‌రెడ్డి కౌంటర్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"ఖమ్మం సభతో బీఆర్ఎస్ పాలనకు సమాధి కడతామని, తమ శీనన్న మూడో కన్నులాంటివాడని, శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో.. బీఆర్ఎస్ పరిస్థితి కూడా అంతే అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పొంగులేటి చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుందన్నారు. తెలంగాణ జన గర్జన సభ సాక్షిగా బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. జులై 2న ఖమ్మంలో జరిగే రాహుల్ సభ ఏర్పాట్ల పరిశీలన కోసం శుక్రవారం ఖమ్మం వచ్చిన రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ ఎన్ని అడ్డుగోడలు పెట్టినా కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని పడగొట్టి ఖమ్మం సభకు హాజరవుతారని అన్నారు. పార్టీలో పాత, కొత్త లేకుండా నాయకులందరం కలిసి ముందుకు సాగుతామని తెలిపారు. ఖమ్మంలో 10కి 10 సీట్లు గెలిపిస్తే.. రాష్ట్రంలో 80కి పైగా సీట్లు గెలిపించే బాధ్యత తమదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టంచేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డితో నాలుగైదు నెలలుగా చర్చలు జరిపామని, కార్యకర్తలు, అభిమానులతో చర్చించాకే వారి అభీష్టం మేరకు కాంగ్రెస్‌లో చేరాలని పొంగులేటి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాకు భట్టి విక్రమార్క, రేణుక రెండు కండ్లయితే.. పొంగులేటి మూడో కన్ను అని అన్నారు. జులై 2న ఖమ్మం సభ వేదికగా సమరశంఖం పూరించాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చిందన్నారు.

టికెట్లు ఇవ్వనందుకే పొంగులేటి కాంగ్రెస్‌లోకి వెళుతున్నాడనే కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. ఆనాడు చంద్రబాబు పదవి ఇవ్వకపోతేనే కదా.. కేసీఆర్ టీడీపీని వీడిందని చురకలు అంటించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి సాయంగా ఉండేందుకు పొంగులేటి 1500 బస్సులు సభ కోసం అద్దెకు తీసుకోవాలనుకున్నా.. బస్సులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని మంత్రి పువ్వాడను ఉద్దేశించి ఆరోపించారు. బస్సులు ఇచ్చినా ఇవ్వకపోయినా.. నడుచుకుంటూనైనా ఇక్కడి ప్రజలు సభకు వస్తారని, మీరు అడ్డుగోడలు కడితే దూకి వస్తారని, మీరే అడ్డు వస్తే తొక్కుకుంటూ వస్తారని స్పష్టంచేశారు. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరుతున్నారనే కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి కదిలారన్నారు. భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి వెయ్యి కిలోమీటర్లు నడిచారని, అందుకే కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. సచివాలయానికి రాని కేసీఆర్‌ను ప్రజల బాట పట్టించామన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజున తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని.. మరో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. అధికారంలోకి రాగానే నూటికి నూరుపాళ్లు ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ, నాయకులు మల్లు రవి, బలరాంనాయక్, వి.హనుమంతరావు, పొంగులేటి ప్రసాదరెడ్డి, మద్ది శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోరాటాల ఫలితంగానే పోడు భూములకు హక్కు పత్రాలు వచ్చాయని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘకాలం గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం 4 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను ఇస్తున్నదని గుర్తుచేశారు. పోడు పోరాటంలో గిరిజనులు, గిరిజన సంఘాలు నాయకులపై పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తేయాలని ఆసిఫాబాద్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చీఫ్ సెక్రటరీని ఆదేశించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గిరిజనులు, ఇతర పేదలు రాష్ట్రంలో 13 లక్షల ఎకరాల్లో పోడు భూములను సాగు చేస్తున్నారని తెలిపారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం వారందరికీ హక్కులు కల్పించాలని తొమ్మిదేండ్లుగా గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు పోరాటాలు నిర్వహించాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిందని తెలిపారు. వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టిందనీ, వందలాదిమంది జైళ్లకు వెళ్లారని గుర్తుచేశారు. ఇప్పటికీ అనేకమంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగానే సీఎం కేసీఆర్ గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 11.50 లక్షల ఎకరాలపై హక్కులు కల్పిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కానీ కేవలం 4 లక్షల ఎకరాలపై, 1 లక్ష 51 వేల మంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నారు. మరో 7.50 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా నిరాకరించడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం అట్టహాసంగా పంపిణీ చేస్తున్న పోడు హక్కు పత్రాలు అన్ని జిల్లాల్లో సమాంతరంగా పంపిణీ చేయకపోవడం వలన లబ్దిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని తెలిపారు. మరో వైపు ముఖ్యమంత్రి ,మంత్రులు పోడు భూముల పంపిణీకి జిల్లాలకు వెళ్లిన సందర్భంగా అనేక మంది గిరిజన సంఘం, గిరిజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం, గృహనిర్బంధం విధించడమేంటని ప్రశ్నించారు. గిరిజనులు, పేదల దరఖాస్తులను తిరస్కరించిన వాటన్నిటిని తిరిగి పరిశీలించి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

నేటినుంచి పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ వంటి ప్రక్రియ శనివారం ఉంటుందని వివరించారు. ఆదివారం ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. శనివారం నుంచి ఈనెల మూడో తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు గడువుందని పేర్కొన్నారు. ఈనెల ఏడో తేదీన తుదివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు https://tspolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పోడుపట్టాదారులకు ఉచిత విద్యుత్, రైతుబంధు

ఖమ్మం, పాల్వంచలో పోడుపట్టాల పంపిణీలో.. మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు పంపిణీ చేసిన రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలను వర్తించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పోడు రైతులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పోడు పట్టాలను మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో ఖమ్మం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజక వర్గాల్లోని 77 గ్రామ పంచాయతీలు, 9 మండలాల పరిధిలో ఉన్న 6589 మంది పోడు రైతులకు 13,139.04 ఎకరాలకు సంబంధించి పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ సుగుణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సభలో జిల్లాలో మొత్తం 50,595 మంది పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభల్లో ముందుగా గురువారం అకాల మృతి చెందిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ వేద సాయిచంద్‌కి సంతాపం తెలిపారు. అనంతరం మంత్రులు మాట్లాడారు.

రాష్ట్ర వ్యాప్తంగా 4.06 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ పోడు భూములపై గిరిజనులకు సర్వహక్కులు ఉంటాయని చెప్పారు. అలాగే, ఈ భూములు వారసత్వంగా కూడా సంక్రమించే హక్కు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 2471 గూడెంలు, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. 2005లో రూపొందించిన ఆర్ఓఎఫ్ఆర్ చట్టం మేరకు పోడు భూములు సాగుచేస్తున్న వారిని హక్కుదారులుగా పట్టాలు అందజేసినట్టు తెలిపారు. పట్టాలు పొందిన వారికి రైతుబంధు, రైతుబీమా తదితర అన్ని ప్రభుత్వ ఫలాలు అందుతాయన్నారు.



సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందుతుందని తెలిపారు. కాగా, భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెంలో 4541 మందికి 15311.27ఎకరాలు, భద్రాచలంలో 6,515 మందికి 16211.02 ఎకరాలు, ఇల్లందులో 12,347 మందికి 36,588.37 ఎకరాలు, పినపాకలో 15962 మందికి 52,438.39 ఎకరాలు, అశ్వారావుపేటలో 9,418మందికి 25,817.15 ఎకరాలు, వైరాలో 1,812 మందికి 4,826.40 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వర రావు, హరిప్రియ, రాములునాయక్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మెన్ రాయల శేషగిరిరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వారు ఫ్రంట్‌లైన్ వారియర్లు. కరోనా కాలంలో వారి విలువ మరింతగా తెలిసి వచ్చింది. రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా వైరస్‌పై జరిగిన యుద్ధం చేసి మానవాళిని కాపాడిన త్యాగధనులు. ఆ యుద్ధంలో ప్రాణాలను సైతం కోల్పోయిన వారెందరో. ఇంట్లో మనుషులే దగ్గర ఉండేందుకు ఇబ్బంది పడిన క్షణాలవి. అలాంటిది వేలాది మంది కరోనా రోగుల మధ్య నడుమ గడిపిన వీరత్వం వారిది. అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా హాయిగా జీవించేందుకు నిరంతరం ప్రజారోగ్య పరిరక్షణ కోసం పని చేస్తున్న డాక్టర్లను గుర్తించి, ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జూలై ఒకటో తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

వైద్యరంగంలో విశేష సేవలందించిన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని జూలై ఒకటో తేదీన నేషనల్ డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. ఆయన 1882 జూలై ఒకటో తేదీన జన్మించారు. 1962 జూలై ఒకటో తేదీన మరణించారు. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1961 ఫిబ్రవరి నాలుగున కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో ఆయన్ను సత్కరించింది. ప్రతి ఏడాది జూలై ఒకటో తేదీన ఆయా డాక్టర్ల సంఘాలు వివిధ కార్యక్రమాలతో తమ సేవలను గుర్తుచేసుకుంటున్నారు.

భగవంతునితో సమానుడిగా, అంతటి వాడిగా సమాజంలో డాక్టర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇటీవల కాలంలో ప్రజావైద్యులపై దాడుల పెరిగిపోతున్నాయి. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో తాము రోగులకు సేవలందిస్తున్నామని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు తగిన భద్రత కల్పించాలని కోరుతున్నారు. దీంతో పాటు నియామకాల కోసం ఎదురుచూస్తున్న డాక్టర్ల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటున్నది. వైద్యవిద్యను అభ్యసించిన వారి సేవలను ప్రజల కోసం ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకున్నప్పుడే డాక్టర్స్ డేకు నిజమైన సార్థకత చేకూరుతుంది.

13 వేలతో ఎట్ల బతకాలో చెప్పండి

- జీవో 21 గెజిట్ చేసి రూ.27వేల వేతనం ఇవ్వాలి ?
- ధరలు పెరిగేలా చేస్తున్న పాలకులకు జీతాలు పెంచాలనే సోయి లేదా?

- మార్కెట్ యార్డుల సెక్యూరిటీ గార్డులను పర్మినెంట్ చేయాలి : యూనియన్ ధర్నాలో పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికులకు, చిరుద్యోగులకు జీతాలు పెంచాలనే సోయిలేదా? చేతికొచ్చే రూ.13 వేల జీతంతో ఎట్ల బతకాలో చెప్పండి? అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రశ్నించారు. కనీస వేతనాల జీవో 21ని వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అంజయ్య భవన్(కార్మిక శాఖ కమిషనరేట్) ఎదుట మార్కెట్ సెక్యూరిటీ గార్డులు ధర్నా చేశారు. జేసీఎల్ చంద్రశేఖరానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ సెక్యూరిటీ గార్డుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులు, చట్టాల మీద దాడి చేస్తున్నదనీ, అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వమూ ప్రయాణిస్తున్నదని విమర్శించారు. నిత్యావసరాల ధరలు, జీవన వ్యయాలు పెరిగాయని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సీఎం కేసీఆర్ జీతాలు పెంచుకున్నారని విమర్శించారు. అదే సమయంలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నా బుద్ధి ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. షాపులోకి పోయి టమాటలు కొంటే ఎమ్మెల్యే కాబట్టి ఎక్కువ ధర, కూలోడు కాబట్టి తక్కువ ధరకు ఇస్తారా? ఇద్దరికీ ఇచ్చే రేటు ఒకటే కదా? అలాంటప్పుడు రూ.13 వేల జీతంతో సెక్యూరిటీ గార్డులు ఎట్ల బతుకతరు? జీవో విడుదల చేస్తే ప్రభుత్వ సొమ్మేం పోదుకదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జీవో జారీ చేసిన తేదీ నుంచీ మార్కెట్ సెక్యూరిటీ గార్డులకు ఎరియల్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఉన్నట్టుగానే మార్కెట్ సెక్యూరిటీ గార్డులకూ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలనీ, గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ యార్డుల్లో స్థలమిచ్చి ఇల్లు కట్టివ్వాలని కోరారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మార్కెట్ సెక్యూరిటీ గార్డుల యూనియన్ గౌరవాధ్యక్షులు వంగూరు రాములు మాట్లాడుతూ..ఐదేండ్ల కోసారి సవరించాల్సిన కనీసవేతనాల జీవోలను పదేండ్లు దాటినా ఎందుకు సవరించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 180 వ్యవసాయ మార్కెట్లలో 28 ఏండ్ల నుంచి కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ పద్ధతిన మార్కెట్ యార్డుల్లో, చెక్‌పోస్టులలో సెక్యూరిటీ గార్డులుగా సుమారు 1,200 మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిని ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. జీవితాంతం అదే పద్ధతిలో పనిచేయాలా? అని నిలదీశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా కనీస వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు.

ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల సాంబయ్య, యాటల సోమన్న మాట్లాడుతూ...ఏజెన్సీలు జీతాల్లో, పీఎఫ్ చెల్లింపుల్లో కోతలు పెడుతున్నాయనీ, దీనివల్ల సెక్యూరిటీ గార్డులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నేరుగా మార్కెట్ కమిటీల నుంచే వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము, కోశాధికారి టి. జనార్దన్, ఉపాధ్యక్షులు జి. లక్ష్మణ్, వెంకట నారాయణ, పి. రాము, మహమూద్, మహేందర్ రెడ్డి, సభ్యులు వెంకటేష్, ఎండి. యాకూబ్, ముత్తయ్య, ఎం. యాకయ్య, ఎం. భాస్కర్, లక్ష్మయ్య, నర్సయ్య, చంటన్న, శ్రీను, నర్సోజి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన జీపీ కార్మికులు

- కలెక్టరేట్ ఎదుట ధర్నా, భారీ ర్యాలీ
- సమస్యలు పరిష్కరించకుంటే 6 నుంచి సమ్మెకు సిద్ధం
- జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు సుధాకర్, జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు కలెక్టరేట్‌కు కదం తొక్కారు. పంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రిస్టియన్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైటాయించి కార్మికులు ధర్నా నిర్వహించారు. సుమారు 5 గంటలకు పైగా సాగిన ఈ ధర్నాలో.. ఐక్య పోరాటాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకుంటామని నినదించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సభలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు సుధాకర్, జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో పంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగానే జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు రాష్ట్రానికి వచ్చాయని, కానీ వారి సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని గ్రామపంచాయతీల్లో 11 నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో సుమారు 50 వేల మందికి పైగా పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడి పనిచేస్తున్నా వారిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటివి అమలుచేయడం లేదన్నారు. ఇప్పటికైనా వారిని పర్మినెంట్ చేసి పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం రూ.19 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు.. డీపీఓ కలెక్టర్ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, 8 గంటల పని దినం, వారాంతపు, పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. ఏడాదికి 3 జతల యూనిఫామ్, సరిపడా చెప్పులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ప్రభుత్వానికి అందించామని, జులై 5వతేదీ లోపు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్లు పగిడిపల్లి మల్లేష్, నారోజు రామచంద్రం, డి శ్రీశైలం, బత్తిని వెంకన్న, బస్వ రామచంద్రం, జిల్లా నాయకులు ఎస్ విజేందర్, జె ప్రకాష్, రాజేంద్రప్రసాద్, గుర్రం లాజర్, జీడి ఆనందం, గుగులోతు రతన్ సింగ్, టి. యాకూబ్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-మహేశ్వరం

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడానికి అంగన్‌వాడీలు సిద్ధమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి స్పష్టంచేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన జీపు జాత ముగింపు సభలో వారు మాట్లాడారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్లో కేటాయింపులు తగ్గడంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీలు, లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి అన్ని సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు.. ఉద్యోగ భద్రతకు ప్రమాదం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస చట్టబద్ధ హక్కులు, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని విమర్శించారు. 13 ఏండ్ల క్రితం ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసు చేసిన.. కనీస వేతనం ప్రతిపాదననూ అమలు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాడ్యు టీ ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్నేండ్లుగా బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తుండటం తోనే, నేడు 60 శాతం నిధులతో ఐసీడీఎస్ అనేక సమస్యలతో సతమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పెరిగిపోతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదన్నారు. 2018లో టీచర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1250 పెంచాలని కోరినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యం కాదంటున్నాయని తెలిపారు. నూతన విద్యావిధానం వల్ల ఐసీడీఎస్ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఐసీడీఎస్‌కు బడ్జెట్ కేటాయించి, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, చంద్రమోహన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, కిషన్, జగదీష్, రుద్రకుమార్, సాయిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, బాలరాజ్, పోచంనేని కృష్ణ, బుగ్గ రాములు, కె.కృష్ణ, సీహెచ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టూ న్యూయార్క్

తొలిసారి విదేశాలకు జీపీపీ కంపెనీ ప్రొడక్ట్స్

- పెద్దూరు అపెరల్ పార్క్‌లో ఇంటర్నేషనల్‌బ్రాండ్ కంపెనీ ఉత్పత్తుల తయారీ
- త్వరలోనే టెక్స్‌పోర్ట్ కంపెనీ అల్లికల యూనిట్ ప్రారంభం
- ట్విట్టర్‌లో ప్రజలతో పంచుకున్న మంత్రి కేటీఆర్

రెండు షిఫ్టుల్లో సుమారు 800 మందికి ఉపాధి



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్నేషనల్ బ్రాండ్ వస్త్ర ఉత్పత్తులు సిరిసిల్లలో రూపుదిద్దుకుని ముంబయి టూ న్యూయార్క్‌కు ఎక్స్‌పోర్ట్ అవుతున్నాయి. జిల్లా కేంద్ర శివారులోని పెద్దూరులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అపెరల్ పార్క్‌లో ఇండస్ట్రీ నెలకొల్పిన గోకుల్ అపెరియల్ సంస్థ స్థానికంగా 800 మంది మహిళలతో జీపీపీ బ్రాండ్ ఉత్పత్తులను తయారు చేయిస్తోంది. సంస్థ స్థాపించిన కొద్దిరోజుల్లోనే ఉత్పత్తులను న్యూయార్క్‌కు ఎగుమతి చేస్తున్న విషయాన్ని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'మేడ్ ఇన్ ఇండియా' ట్యాగ్‌తో జీపీపీ ఆర్గానిక్ కాటన్ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణమని ట్వీట్ చేశారు. మరో అంతర్జాతీయ ఉత్పత్తి సంస్థ టెక్స్‌పోర్టు త్వరలోనే ప్రారంభవుతున్నట్టు తెలిపారు.

అంతర్జాతీయ కంపెనీ అయిన జీపీపీ ఉత్పత్తులు బంగ్లాదేశ్, థాయిలాండ్ వంటి దేశాల నుంచే ఎక్కువగా విదేశాల్లోకి ఎగుమతి అవుతుంటాయి. అలాంటి కంపెనీకి చెందిన ఉత్పత్తులు సిరిసిల్లలోని పెద్దూరు అపెరల్‌పార్క్‌లో తయారై 'మేడ్ ఇన్ ఇండియా' ట్యాగ్‌తో శుక్రవారం ముంబయి నుంచి న్యూయార్క్‌కు ఎగుమతి అయ్యాయి. వస్త్ర పరిశ్రమకు జవసత్వాలు నింపేందుకు రాష్ట్ర సర్కారు ఇప్పటికే సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌కు రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్పత్తులైన బతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ గిఫ్ట్‌ప్యాక్‌లు, కేసీఆర్ కిట్స్, ఆర్‌వీఎమ్ వస్త్రాల ఆర్డర్లు ఇక్కడి నేతన్నకు ఇచ్చి ఉపాధి కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో వర్కర్ టూ ఓనర్ పథకం కింద పెద్దూర్‌లో అపెరల్, వీవర్ పార్క్‌లను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే ఇతర సంస్థలు, పెట్టుబడిదారులు ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న పెద్దూర్‌లో 60 ఎకరాల విస్తీర్ణంలో రూ.174కోట్లతో అపెరల్ పార్క్‌ను నిర్మించింది. 5వేల వరకు కుట్టుమిషన్ల ఏర్పాటుతో 8వేల మంది మహిళలకు ఉపాధి కల్పిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ ఇండస్ట్రీని స్థాపించిన 'గోకుల్ అపెరియల్ సంస్థ'కు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) రూ.14.50కోట్లతో షెడ్డును కేటాయిం చింది. ప్రస్తుతం ఆ ఇండస్ట్రీలో 800 మంది మహి ళలు రెండు షిఫ్టుల్లో పని చేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ బ్రాండెడ్ కంపెనీతో చేసుకున్న ఒప్పంద ఉత్పత్తులు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. బాక్సుల్లో ప్యాక్ చేసి నేరుగా ఎగుమతి అవుతున్నాయి.మరోవైపు టెక్స్‌పోర్ట్ ఓవర్సీస్ కంపెనీ సైతం పెద్దూర్ అపెరల్ పార్క్‌లో ఏర్పాటు అయ్యేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా అల్లికల యూనిట్ రంగంలో ఇక్కడ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందు కొచ్చింది. ప్రస్తుతం ఆ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒప్పందం పూర్తయింది. కంపెనీకి అవసర మైన షెడ్డు, ఇతర పనులు కూడా పూర్తి దశకు చేరుకున్నాయి. వచ్చే నెలలో ఆ పనులు పూర్తవనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్‌కు అభినందనల వెల్లువ

దేశంలోనే మొట్టమొదటిసారి జీపీపీ కంపెనీ ఉత్పత్తులు సిరిసిల్ల నుంచి విదేశాలకు నేరుగా ఎగుమతి కావడాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రజలతో పంచు కున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నుంచి అంతర్జాతీయ బ్రాండెడ్ ఉత్పత్తులు 'మేడ్ ఇన్ ఇండియా' ట్యాగ్‌తో ఎగుమతి కావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఆయన ట్వీట్‌ను చాలా మంది రీ ట్వీట్ చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

కేటీఆర్ హామీలన్నీ అమలు చేయాలి

- 10న కలెక్టరేట్ల ఎదుట ధర్నా: తెలంగాణ కల్లు గీత కార్మిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జనగామ

గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు వారం రోజుల్లో అమలు చేయకపోతే.. జులై 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట వేలాదిమంది గీత కార్మికులతో మహా ధర్నా చేపడతామని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 29, 30 తేదీల్లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర చైతన్య సభలో వారు మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సొసైటీలో సభ్యులందరికీ బైకులు,సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్ చేశారు. కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని, సొసైటీలకు భూమి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం ఐదువేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ సభలో తీర్మానించినట్టు తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కారం చేయని పక్షంలో 10వ తేదీన వేలాదిమంది గీత కార్మికులు ఆందోళనలో పాల్గొంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు చౌగానీ సీత రాములు, యస్.రమేష్ గౌడ్, బూడిద గోపి, అరుణ్, అంజయ్య, ఉపాధ్యక్షులు గోవింద్, వెంకట నరసయ్య, గౌని వెంకన్న, బల్నే వెంకట మల్లయ్య, బొలగాని జయ రాములు, సురుగు రాజేష్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా రాష్ట్ర, జిల్లా నాయకత్వం, కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

బోయినపల్లి గోపాల్‌రావుకు నివాళి

నవతెలంగాణ వరంగల్ రీజియన్ మేనేజర్‌గా పని చేస్తున్న ఆయన కుమారుడు



నవతెలంగాణ-వరంగల్

'నవతెలంగాణ' వరంగల్ రీజనల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు తండ్రి బోయినపల్లి గోపాల్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. కాగా, వారి స్వగ్రామమైన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి తిమ్మాపూర్‌లో శుక్రవారం జరిగిన ఆయన దశదినకర్మకు 'నవ తెలంగాణ' సీజీఎం పి.ప్రభాకర్, మఫిషల్ ఇన్‌చార్జి వేణుమాధవ్, అడ్వర్టయిజింగ్ జనరల్ మేనేజర్ వెంకటేశ్, జనరల్ మేనేజర్లు భరత్, శశి కుమార్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వాసుదేవ్ హాజరై గోపాల్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో 'నవతెలంగాణ' బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు, వరంగల్ జిల్లా రిపోర్టర్లు ఈర్ల సురేందర్, బవండ్లపల్లి కిరణ్ కుమార్, వెల్ది రాజేందర్, కందుకూరి సంజీవ్, సిబ్బంది శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పచ్చని కాపురాన్ని చిదిమేసిన మద్యం

- ముగ్గురు పిల్లలతో కలిసి మానేరులో దూకిన మహిళ
- మృతదేహాలను వెలికి తీసిన పోలీసులు
- భర్త మద్యానికి బానిసయ్యాడని..
- రాజన్నసిరిసిల్ల జిల్లాలో విషాదం



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పచ్చని కాపురాన్ని మద్యం కూల్చేసింది.. మతాలు వేరైనా వాళ్లను పెండ్లితో ఒక్కటి చేసిన ప్రేమను చిదిమేసింది. నలుగురి ప్రాణం తీసింది. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్న ఇంటి పెద్ద మద్యానికి బానిసవ్వడం.. ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతోపాటు.. అతనిలో మార్పు లేకపోగా.. తాను బతికుండగానే పట్టించుకోని భర్త తాను పోయాక పిల్లలను ఏం చూసుకుంటాడని మనస్తాపం చెందిన ఇల్లాలు.. ముగ్గురు పిల్లలు సహా తానూ మధ్యమానేరు డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలంలోని మిడ్‌మానేరులో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

వేములవాడ మండలం రుద్రవరానికి చెందిన రజిత, కరీంనగర్‌కు చెందిన మహమూద్ అలీ పదేండ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు పిల్లలు ఆయాన్(7), కుమార్తె అసరజా(5), 14నెలల పసికందు ఉన్నారు. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న మహమ్మద్ అలీ మద్యానికి బానిసయ్యాడు. క్రమంగా ఆర్థిక ఇబ్బందులూ ఎదురై కుటుంబంలో కలతలు తీవ్రమయ్యాయి. దీంతో రజిత పలుమార్లు భర్తను హెచ్చరించింది.. పంచాయితీ కూడా పెట్టించింది. అయినా అతని తీరు మారలేదు. చివరికి ఠాణా మెట్లు కూడా ఎక్కింది. ఈ నెల 27న భార్యాభర్తలిద్దరికీ పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. సర్దిజెప్పి పంపించారు. అయినా అలీ తాగుడు మానలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రజిత చనిపోవాలని నిర్ణయించుకుంది. ముగ్గురు పిల్లలనూ తీసుకుని వేములవాడ నుంచి బోయిన్‌పల్లి మండలం శాత్రాజుపల్లి వద్ద మధ్యమానేరు డ్యామ్ వద్దకు చేరుకుంది. డ్యామ్‌లో ముగ్గురు పిల్లలతోపాటు తానూ దూకి ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రానికి నలుగురి మృతదేహాలు నీటిపై తేలడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డ్యామ్ నుంచి మృతదేహాలను పోలీసులు వెలికి తీయించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోడు భూముల సర్వేలో చేతివాటం!

సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసిన కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్

- 650 మంది లబ్దిదారుల్లో 72 మందికే పాసు పుస్తకాలు
- రూ.రెండు వేల నుంచి మూడు వేలు వసూలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న వారికి హక్కు పత్రాల జారీకి సంబంధించిన సర్వేల్లో కొంతమంది అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. గతేడాది నవంబర్‌లో పోడు భూముల సాగుదారుల నుంచి అర్జీలను స్వీకరించిన అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. అక్రమాలకు తావు లేకుండా సాంకేతికతను వినియోగిస్తూ భూముల కొలతలు తీసుకుంటూ అర్జీదారుల ఫొటోలను చిత్రీకరించారు. ఇప్పుడు పట్టాదారు పాసుపుస్త కాలు జారీ చేస్తున్నారు. ఇదే క్రమంలో ఒకరిద్దరు అధి కారులు లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది. తిరుమలగిరి సాగర్ మండలం నాగార్జునపేటలో పోడుభూముల సర్వేలో ఆ గ్రామ కార్యదర్శి ఒక్కొక్కరి నుంచి భూమిని బట్టి రూ.2వేల నుంచి 3 వేలు.. 72 మంది నుంచి లక్ష రూపాయలకుపైగా తీసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలో 650 మంది దరఖాస్తు చేసుకోగా.. 72 మందికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేశారని గ్రామస్తులు తెలిపారు.సర్పంచ్ లేకుండానే సర్పంచ్ ఉన్నట్టు గ్రామసభ తీర్మానం చేసి సర్పంచ్ సంత కాన్ని ఫోర్జరీ చేశారు. కార్యదర్శితో ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మక్కై ఇష్టం వచ్చినట్టు డబ్బులు దండుకుంటూ సమీప బంధువులకు మాత్రమే పట్టాలు ఇప్పించా రంటూ గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అసలైన లబ్దిదారులకు పాస్ పుస్త కాలు ఇప్పించాలని, లేకుంటే ఆందోళన చేస్తామని, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలువురు గ్రామస్తులు తెలిపారు.

40 ఏండ్లుగా కబ్జాలో ఉంటున్నాం



మానాన్న, మా తాతలు 40 ఏండ్ల నుంచి కబ్జాలో ఉన్నారు. మాకు పాసు పుస్తకం రాలేదు. 600 మందికి పైగా లబ్దిదారులను ఎంపిక చేస్తే 72 మందికే పాస్ బుక్కులు ఇచ్చారు. సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ వారి దగ్గరి బంధు వులకు, డబ్బులు ఇచ్చిన వారికి పుస్తకాలు ఇచ్చారు. మేమంతా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

\- నేనావత్ శంకర్ (నాగార్జునపేట)

సర్వే చేసి పాసు పుస్తకాలు ఇవ్వలేదు



మాకు మూడెకరాల భూమి వుంది. అధికారులు సర్వే చేశారు. కార్యదర్శికి భూమికి సంబంధిం చిన కాగితాలు, జిరాక్స్‌లు ఇచ్చాం. మీకు రాస్తాం.. వెళ్లిపొమ్మని చెప్పారు. కానీ, డబ్బులు ఇచ్చిన వారికే రాసి పంపారు. మేము డబ్బులు ఇవ్వలేదు. మాకు పాసు పుస్తకం రాలేదు.

\- అంగోతు సాలి(నాగార్జునపేట)

రాజస్థాన్ వస్త్ర వ్యాపారి పరార్..?

- దాదాపు ఏడు కోట్లతో ఉడాయింపు

నవతెలంగాణ-ఆర్మూర్

నమ్మకంగా ఉంటూ.. ఏకంగా సుమారు ఏడు కోట్ల రూపాయలతో ఓ రాజస్థాన్ వ్యాపారి పరార్ అయ్యాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో వెలుగుజూసింది. దీనికి సంబంధించిన వార్త స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే, డబ్బు తీసుకున్న వ్యక్తి పేరు చెప్పడానికి బాధితులు నిరాకరిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఆర్మూర్ పట్టణంలో ఏడేండ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి.. వ్యాపారం కోసం ప్రముఖుల నుంచి, వడ్డీ వ్యాపారస్తుల నుంచి, ఫైనాన్స్‌ల వారి వద్ద అప్పులు తీసుకుంటూ తిరిగి చెల్లిస్తుండేవాడు. నమ్మకంగా ఉండటంతో అతనికి వారంతా పెద్దమొత్తంలో అప్పులు ఇస్తుండేవారు. ఈ నేపథ్యంలో ఒకరికి తెలియకుండా మరొకరి నుంచి సుమారు ఏడు కోట్ల రూపాయలకుపైగా తీసుకున్న వ్యాపారి రాత్రికిరాత్రే పరారైనట్టు సమాచారం. నెల రోజులైనా షాప్ తీయకపోగా, ఇంటికి సైతం తాళం వేసి ఉంది. ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో తాము మోసపోయినట్టు పలువురు బాధితులు వాపోతున్నారు. కానీ, బాధిత వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కొసమెరుపు.

పరీక్షలో విద్యార్థికి సమాధానాలు రాసిచ్చిన అధికారిపై కేసు

- ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలో ఘటన

నవతెలంగాణ-బేగంపేట

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థికి సమాధానాలు రాసిచ్చిన అధికారిపై ఎస్సార్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సార్ నగర్‌లోని అమోఘ జూనియర్ కాలేజీలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా.. జూన్ 15న గణితం-బి పరీక్ష జరిగింది. ఆ సమయంలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఆంజనే యులు ఓ విద్యార్థికి పెన్సిల్‌తో సమాధానాలు రాసి అందించాడు. ఇది గుర్తిం చిన పరీక్షా కేంద్రం అదనపు చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రావు పరీక్షల హైపవర్ కమిటీకి ఫిర్యాదు చేశారు. జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి డి.ఒడ్డెన్న ఫిర్యాదు మేరకు పోలీసులు ఆంజనేయులుపై కేసు నమోదు చేశారు.

సంపాదకీయం

విద్వేషపు ఆంక్షలు..!

తినే తిండి మీద ఆంక్షలు...కట్టుకునే బట్టమీద ఆంక్షలు...భావ ప్రకటన పైనా ఆంక్షలు...పుట్టిన నేలపై స్వేచ్ఛగా జీవించాలన్నా ఆంక్షలు. చివరకు బతుకుదెరువు కోసం చేసే పని మీద కూడా ఆంక్షలే! అసలు దేశం ఎటుపోతోంది? ఏమైపోతోంది? సగటు భారతీయుని ఆవేదన ఇది. ఓవైపు

> తాలిబన్ల పాలనలో ఉన్న అఫ్ఘానిస్తాన్‌లో ప్రజల మీద అమలు చేస్తున్న ఆంక్షల గురించి విన్నాం. వారు ఎదుర్కొంటున్న అవరోధాలను తెలుసుకున్నాం. విధిస్తున్న శిక్షలను చూసి ఆందోళనకు గురయ్యాం. ఇప్పుడు ఇక్కడ ముస్లింల మీద జరుగుతున్న ప్రత్యక్ష, పరోక్ష దాడులు చూస్తుంటే అవే పరిస్థితులు మనదేశంలోనూ గోచరిస్తున్నాయి. విభజించు, పాలించు నినాదంతో మత, విద్వేష పాలన సాగిస్తున్న కేంద్రం విధానాల్ని ఎదుర్కోవడం ప్రస్తుతం దేశ లక్ష్యం.

ఆధునిక ప్రపంచం అంతరిక్షంలో కూడా పరిశోధనలు చేసే స్థాయికి దూసుకుపోతుంటే, దేశాన్ని మరోవైపు మతవిద్వేషాలు, మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలమయం చేస్తున్న తీరును ఏమనాలి? రాజ్యమేలడం దేశానికి ఏం చెబుతున్నట్టు? ఏం సూచిస్తున్నట్టు? ఈ దేశం 'మీది కాదు మాది' అంటే భిన్నత్వంలో ఏకత్వంలా కలిసుండే ప్రజలు ఎక్కడివెళ్లాలి? ఇది విచ్ఛిన్న విధానం. ఇదే వ్యవస్థ ఇప్పుడు దేశంలో అమలవడం చూస్తుంటే ఆందోళనగా ఉన్నది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆంక్షల భోనును ప్రజల నెత్తిన పెట్టారు పాలకులు. ఉత్తర ప్రదేశ్‌లో జులై4న జరిగే కన్వర్‌యాత్ర సాగే ప్రాంతంలో మాంసాన్ని బహిరంగంగా అమ్మకూడదని నిబంధన తీసుకొచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ సమీక్ష జరిపి ఏకంగా నిషేధ ఉత్తర్వులు జారీ చేశారు. దానికి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. కానీ బాధితులకు కూడా మనోభావాలు ఉంటాయి కదా? వాటి సంగతేమిటి?



ఉత్తారఖండ్‌లో ఏం జరిగింది? ఉత్తరకాశీలో ఎక్కువమంది ముస్లింలు ఉండే ప్రాంతంలో బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ చేయకూడదని విశ్వహిందూ పరిషత్ ఆంక్షలు విధించింది 'వారి నివాసాల్లో నమాజ్ చేసుకుంటే ఎవరడ్డుకుంటారు' అంటూ వీహెచ్‌పి వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేంద్ర రావత్ వారిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఈ ఉద్దేశపూర్వకమైన మాటల దాడిని చూస్తుంటే కావాలనే ముస్లింలను రెచ్చగొట్టే పద్ధతిని ఆరెస్సెస్-సంఘ్‌పరివార్ ప్రేరేపిస్తున్నదా? అనే అనుమానం రాకమానదు! సంస్కృతీ సంప్రదాయాలను ఆచరిస్తున్నామనే పేరుతో, గౌరవిస్తున్నామనే సాకుతో ప్రజల్ని ఆంక్షల ఛట్రంలోకి లాగే అధికారం వారికి ఎవరిచ్చారు? దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే హిందువులు గుళ్లలో పూజలు చేస్తున్నారు. ముస్లింలు మసీదుల్లో ప్రార్థనలు చేస్తున్నారు. ఎప్పుడూ ఎలాంటి ఆటంకాలు రానిది ఇప్పుడే ఎందుకు సృష్టించబడుతున్నవి? 'హిందూ, ముస్లిం బాయ్‌బాయ్' అని సోదరుల వలే కలిసుండే వారి మధ్య విభజన చిచ్చును ఎందుకు రగిలిస్తున్నారో ఆలోచన చేయాల్సిన అంశంగా కనిపిస్తున్నది.

దేశంలో మైనార్టీ ప్రజలు నిత్యం అభద్రత, ఆందోళన, అసహనంతో బతుకులీడుస్తున్నారు. వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఫలాలకు కత్తెరేశారు. హిజాబ్ ధరించి కళాశాల, పాఠశాలలకు వెళ్లకూడదని ఆంక్షలు విధించారు. అంతకుముందే ఎవరూ బీఫ్ తినొద్దని హెచ్చరికలు చేశారు. ఆవు దేవుని ప్రతిరూపమని, దాన్ని పూజించాలని చెప్పుకొస్తున్నారు. ఆవు మూత్రం తాగితే సర్వరోగనివారిణిగా పనిచేస్తుందని ప్రచారం చేస్తున్నారు. ఆవు మూత్రం తాగి ఆవుపాలను గంగలో కలిపే సన్యాసులను చూస్తుంటే ఏమై పోతుంది దేశం అని అనిపించకమానదు. ముస్లింల వృత్తిలో ప్రధానమైనది మాంసం విక్రయించడం. ఇది ఏండ్లుగా సాగుతున్న వారి జీవనోపాధి. ఇప్పుడు కొత్తగా ఊరేగింపులు జరిగే ప్రాంతాల్లో, శోభాయాత్రలు నిర్వహించే ప్రదేశాల్లో, హోమాలు జరిగే చోట్ల మాంసపు అమ్మకాలు నిషేధం అంటే వారి జీవనోపాధి ఏం కావాలి? ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జంతు వధను నిషేధించారు. అక్కడక్కడ పట్టుబడిన మాంసాన్ని కూడా గో మాంసం పేరుతో దాడులు చేస్తూ ముస్లింలను చంపేస్తున్నారు. దానికి తాజా ఉదాహరణ మహారాష్ట్రలో హత్యకు గురైన అబ్దుల్ అన్సారీ. వాస్తవానికి దేశ, విదేశాలకు మాంసాన్ని సరఫరా చేస్తున్నవారిలో హిందువులు కూడా ఉన్నారు. కానీ బాధితులు మాత్రం ముస్లీంలే. దీన్ని బట్టి కాషాయపరివారానికి ముస్లింల మీదే ద్వేషం తప్ప మాంసం మీద కాదని అర్థమవుతున్నది.

తాలిబన్ల పాలనలో ఉన్న అఫ్ఘానిస్తాన్‌లో ప్రజల మీద అమలు చేస్తున్న ఆంక్షల గురించి విన్నాం. వారు ఎదుర్కొంటున్న అవరోధాలను తెలుసుకున్నాం. విధిస్తున్న శిక్షలను చూసి ఆందోళనకు గురయ్యాం. ఇప్పుడు ఇక్కడ ముస్లింల మీద జరుగుతున్న ప్రత్యక్ష, పరోక్ష దాడులు చూస్తుంటే అవే పరిస్థితులు మనదేశంలోనూ గోచరిస్తున్నాయి. విభజించు, పాలించు నినాదంతో మత, విద్వేష పాలన సాగిస్తున్న కేంద్రం విధానాల్ని ఎదుర్కోవడం ప్రస్తుతం దేశ లక్ష్యం. లౌకిక ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న శక్తులకు మద్దతునివ్వడం, వారిబాటలో అడుగులేయడం ప్రజల కర్తవ్యం. చీకట్లోకి నెడుతున్న భారతావనికి వెలుగులు చూపడం అందరి బాధ్యత. ఇక ఆలోచించాల్సింది పౌర సమాజమే...

నేటి తరాలకు చెరగని స్ఫూర్తి 'కొరటాల'


ఎం. కోటేశ్వరరావు

చరిత్ర నిర్మాతలు ప్రజలే. వారిని ఉద్యమాల బాట పట్టించినవారిలో అనేక మంది ఉన్నప్పటికీ కొన్ని ప్రత్యేకతలు కొందరి స్వంతం. వ్యక్తుల పాత్రను విస్మరించలేం. ఇది చరిత్ర చెప్పిన సత్యం. తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న నేతలలో కొరటాల సత్యనారాయణ ఒకరు. క్యాన్సర్‌తో 2006 జూలై ఒకటిన మరణించిన కొరటాల అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా అంతకు ముందు రైతు, వ్యవసాయకార్మిక సంఘాల కార్యదర్శిగా పని చేశారు. చేనేత, యువజన, విద్యార్థి, మహిళా ఉద్యమాలకు మార్గదర్శిగా, ప్రజాశక్తి సాహితీ సంస్థ అధ్యక్షుడిగా, శాసనసభ్యునిగా కూడా సేవలందించారు. వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమాలలో, పత్రికల నిర్వహణలో భాగస్వాములుగా ఉన్న నేటితరాలు కొరటాల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు అనేకం.

పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య తరం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల సీపీఐ(ఎం), వివిధ ప్రజాసంఘాలలో నాయకత్వ స్థానాల్లో ఉన్న నేటి తరాలకు ఒక వారధిగా కొరటాల పని చేశారంటే అతిశయోక్తి కాదు. తనకంటే సీనియర్లుగా ఉన్నవారితో, ఎంతో జూనియర్లుగా ఉన్నవారితో కూడా పని చేస్తూ తరాల అంతరాలను పూడ్చేందుకు, దెబ్బతిన్న ఉద్యమాన్ని ఇతరులతో కలసి నిలబెట్టేందుకు, ఒకడుగు ముందుకు తీసుకుపోయేందుకు దోహదం చేశారు. 'ఏరా బాబూ' అంటూ

> ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పొగాకు పంట తరువాత ఆకర్షించిన పత్తి రైతులకు కాస్త ఆదాయం సమకూర్చటంతో పాటు అనేక మందిని ఆత్మహత్యలకు సైతం పురికొల్పింది. ఒకానొక సందర్భంలో అలాంటి ఆత్మహత్యలు తమ ప్రాంతంలో సాధారణమే అన్నట్లుగా కార్యకర్తలు చెప్పిన అంశాన్ని తీవ్రంగా పరిగణించి ప్రకాశం జిల్లాలో కొరటాల అనేక గ్రామాలను సందర్శించారు. విపరీతమైన తెల్లదోమ, అది రెచ్చిపోయినతీరు, సింథటిక్ పైరిత్రాయిడ్స్ కలిగించిన పర్యావరణహాని, దాంతో రైతులు నష్టపడి అప్పులపాలు కావటానికి, బలవన్మారణాలకు సంబంధం ఉందన్న అంశాన్ని తొలిసారిగా మీడియా ద్వారా వెలుగులోకి తీసుకు వచ్చిన ప్రత్యేకత కొరటాలదే.

భుజం మీద చేయి వేసి ఉద్యమంలోకి వచ్చిన యువకులతో కొరటాల మాదిరి మమేకం కావటం మరొకరి నుంచి ఊహించలేం. ఆయనతో పరిచయం ఉన్నవారెవరూ దీన్ని గురించి మర్చిపోలేరు. గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని అమృతలూరు మండలంలోని ప్యాపర్రు గ్రామంలో 1926 సెప్టెంబరు 24న ఒక ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. ఆ కుటుంబం, ఇతర సమీప బంధువులు కాంగ్రెస్, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారే. ఆ ప్రభావంతోనే పాఠశాలల్లో కొత్తగా ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తురిమెళ్ల హైస్కూలు విద్యార్థిగా పద్నాలుగేండ్ల ప్రాయంలోనే ఉద్యమకారుడిగా మారారు. పదకొండు రోజులు సమ్మె జరిగినా హెడ్‌మాస్టర్ దిగిరాకపోవటంతో అప్పటికే గుంటూరులో విద్యార్థి సంఘనేతగా ఉన్న మాకినేని బసవపున్నయ్యను కలిసి ఆందోళన తీవ్రతకు సంప్రదింపులు జరిపారు. దాంతో హెడ్‌మాస్టర్ డిటెన్షన్ విధానాన్ని తొలగించేందుకు అంగీకరించారు. దాని కొనసాగింపుగా గుంటూరు ఆంధ్రాక్రిస్టియన్(ఏసి కాలేజి) కాలేజీలో విద్యార్థి ఉద్యమంలో భాగస్వామిగా మారారు. మాకినేని, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు తదితరులతో ఏర్పడిన పరిచయం కమ్యూనిస్టుగా మార్చింది. ఇంటర్‌తో చదువుకు స్వస్తి చెప్పి పార్టీ కార్యకర్తగా రేపల్లె ప్రాంత ఉద్యమంలోకి వచ్చారు. అప్పటి నుంచి మరణించేవరకు ఎర్రజెండా, కష్టజీవులను వదలకుండా నిలిచారు.

ప్రజాసమస్యలను అధ్యయనం చేయటంలో ప్రతి వామపక్ష, కమ్యూనిస్టు నేత ముందుంటారు. వారిలో కొరటాల ఒక ప్రత్యేకతను కనపరిచారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త సమస్యలు ముందుకు వస్తుంటాయి. వాటిని గ్రహిస్తేనే జనానికి దగ్గర అవుతారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పొగాకు పంట తరువాత ఆకర్షించిన పత్తి రైతులకు కాస్త ఆదాయం సమకూర్చటంతో పాటు అనేక మందిని ఆత్మహత్యలకు సైతం పురికొల్పింది. ఒకానొక సందర్భంలో అలాంటి ఆత్మహత్యలు తమ ప్రాంతంలో సాధారణమే అన్నట్లుగా కార్యకర్తలు చెప్పిన అంశాన్ని తీవ్రంగా పరిగణించి ప్రకాశం జిల్లాలో కొరటాల అనేక గ్రామాలను సందర్శించారు. విపరీతమైన తెల్లదోమ, అది రెచ్చిపోయినతీరు, సింథటిక్ పైరిత్రాయిడ్స్ కలిగించిన పర్యావరణహాని, దాంతో రైతులు నష్టపడి అప్పులపాలు కావటానికి, బలవన్మారణాలకు సంబంధం ఉందన్న అంశాన్ని తొలిసారిగా మీడియా ద్వారా వెలుగులోకి తీసుకు వచ్చిన ప్రత్యేకత కొరటాలదే. అంతే కాదు మహబూబ్‌నగర్ జిల్లాల్లో తలెత్తిన తీవ్రకరవు పరిస్థితుల్లో గంజి కేంద్రాల ఏర్పాటు చొరవ కూడా ఆయనదే. దేశంలో తలెత్తిన అస్తిత్వ ఉద్యమాలు అనేక తరగతులను ఊపివేస్తున్న తరుణం. కమ్యూనిస్టులు వర్గ సమస్యలను తప్ప కులవివక్ష వంటి సామాజిక అంశాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరనే విమర్శలు వెలువడ్డాయి. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాదు వచ్చిన ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ ఈ అంశాలను కొరటాలతో చర్చించారు. వాటిని తీవ్రంగా పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకత్వం వేసిన ముందుడుగు కులవివక్ష వ్యతిరేక సంఘం రూపంలో ఉనికిలోకి వచ్చింది. అనేక గ్రామాల్లో అది జరిపిన పరిశీలనలో రెండు గ్లాసుల పద్ధతి, ఇతర తీవ్ర వివక్ష రూపాలు, తరువాత జస్టిస్ పున్నయ్య కమిటీ ఏర్పాటు, అది సమర్పించిన నివేదికలో కొనసాగుతున్న వివక్షను నిర్ధారించిన తీరు తెలిసిందే. వర్గసమస్యల మీదనా లేక కుల అంశం మీద ముందుగా పోరాడాలా ఏది ముందు ఏది వెనుక, దేనికి ప్రాధాన్యత అనే తర్కం అవసరం లేదని, ఎక్కడ ఏ అంశం ముందుకు వస్తే దాని మీద, రెండు అంశాల మీద ఆందోళనలను కూడా జమిలిగా జరపాలనే అభిప్రాయం, తరువాత కొన్ని రాష్ట్రాలలో, జాతీయ సంఘ ఆవిర్భావం కూడా తెలిసిందే.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాటి బ్రిటిష్ ప్రభుత్వం గ్రోమోర్ ఫుడ్ అనే నినాదంతో ఎక్కడ సాగుభూమి ఉంటే అక్కడ పంటలు పండించాలని పిలుపునిచ్చింది. పూర్వపు గుంటూరు జిల్లాలోని రొంపేరు ప్రాంతంలో బంజరు భూములు కొన్ని పడావుగా ఉండగా మరికొంత అన్యాక్రాంతమైంది. ఈ భూములతో పాటు రేపల్లె ప్రాంతంలోని కృష్ణానది లంకల్లో తేలిన భూములను భూస్వాములు, జమిందార్లు ఆక్రమించుకున్నారు. వాటిని పేదలకు పంచాలని, చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఇతర నేతలతో కొరటాల కూడా భాగస్వామిగా ఉన్నారు. రేపల్లె ప్రాంతంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉండటం, కుల సంఘాల పేరుతో ఉన్న నేతలు వారి గురించి పట్టించుకోకపోవటం, ఆ తరగతికి చెందిన వారు కమ్యూనిస్టు అభిమానులుగా గణనీయంగా


నేడు 17వ వర్ధంతి

> మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా సరిహద్దులోని ఆంధ్ర ప్రాంత జిల్లాల్లో కమ్యూనిస్టులు అండగా నిలిచారు. ఆ కక్షతో నాటి కాంగ్రెస్ పాలకులు అనేక మందిని పట్టుకొని నిలువునా కాల్చిచంపారు, గ్రామాల మీద దాడులు చేశారు. అనేక మందిని జైలుపాలు చేశారు. అలాంటి వారిలో కొరటాల ఒకరు. 1948లో కడలూరు జైలుకు పంపారు. అక్కడి పరిస్థితుల మీద ఆందోళనకు దిగినపుడు దెబ్బతీన్న జీర్ణ వ్యవస్థ కొరటాలను జీవితాంతం బాధించింది.1975 ఎమర్జెన్సీ, అంతకు ముందు, నాలుగు సంవత్సరాల పాటు అజ్ఞాతవాసం గడిపారు.

> ప్రజా ఉద్యమాలు, వాటికి తోడుగా మార్గదర్శిగా ఉండే పత్రికల నిర్వహణ గురించి కొరటాల వంటి వారు పడిన తపనను నేటి తరాలు అవగతం చేసుకొని వాటిని మరింతగా ముందుకు తీసుకుపోవటం, అంతిమ లక్ష్యమైన సమసమాజ దిశగా అడుగులు వేయటమే ఘనమైన నివాళి. కార్యకర్తలతో నేతల దగ్గరితనం అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించటాన్ని ప్రోత్సహిస్తుంది. కమ్యూనిస్టు పార్టీల్లో హోదాలు అనేవి బాధ్యతలు తప్ప దర్పాన్ని ప్రదర్శించుకొనేందుకు కాదు. ఎంత మంది నేతలు, కార్యకర్తలు అలా ఉన్నారో కొరటాల వర్ధంతి సందర్భంగా ఆత్మవిమర్శ చేసుకోవాలి. అవసరమైతే పద్ధతులు మార్చుకోవాలి.

ఉండటంతో కొరటాల వారి సమస్యలను లోతుగా పరిశీలించారు. ఎంతగా అంటే అసెంబ్లీలో, వెలుపలా చేనేత గురించి కొరటాల చేసిన ప్రస్తావనలు, ఆందోళనలకు నాయకత్వం వహించిన తీరు గురించి వారంతా కొరటాల తమ సామాజిక తరగతికి చెందిన వారనే నమ్మేంతగా మమేకమయ్యారు. తరువాత చేనేత కార్మిక సంఘం ఏర్పాటు జరిగింది. అదే విధంగా రైతు, వ్యవసాయ కార్మిక సమస్యల మీద కూడా కొరటాలకు పట్టు ఉంది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో తెనాలి నుంచి పోటీ చేసి కొన్ని వందల ఓట్ల తేడాతో కొరటాల ఓడినా తరువాత కాలంలో కేంద్ర మంత్రిగా పని చేసిన కొత్త రఘురామయ్య తరువాత ఎన్నికలలో గుంటూరుకు మారేట్లుగా పోటీనిచ్చారు. తరువాత రెండుసార్లు ఎంఎల్‌ఏగా గెలిచారు.

మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా సరిహద్దులోని ఆంధ్ర ప్రాంత జిల్లాల్లో కమ్యూనిస్టులు అండగా నిలిచారు. ఆ కక్షతో నాటి కాంగ్రెస్ పాలకులు అనేక మందిని పట్టుకొని నిలువునా కాల్చిచంపారు, గ్రామాల మీద దాడులు చేశారు. అనేక మందిని జైలుపాలు చేశారు. అలాంటి వారిలో కొరటాల ఒకరు. 1948లో కడలూరు జైలుకు పంపారు. అక్కడి పరిస్థితుల మీద ఆందోళనకు దిగినపుడు దెబ్బతీన్న జీర్ణ వ్యవస్థ కొరటాలను జీవితాంతం బాధించింది.1975 ఎమర్జెన్సీ, అంతకు ముందు, నాలుగు సంవత్సరాల పాటు అజ్ఞాతవాసం గడిపారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ సారధిగా, పత్రికలో తెచ్చిన మార్పులకు, అది తనకాళ్ల మీద తాను నిలిచే విధంగా ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు తీసుకున్న అన్ని చర్యలు, విస్తరణ వెనుక కొరటాల చోదకశక్తిగా ఉన్నారు. పత్రిక అందించే వార్తలు, విశ్లేషణల్లో రావాల్సిన మార్పులు, సూటిదనం గురించి నిరంతరం తపన పడేవారు. కార్యకర్తలు, వారి కుటుంబాల పరిస్థితుల గురించి పట్టించుకోవటంలో కూడా తనదైన ముద్ర వేశారు. ప్రజా ఉద్యమాలు, వాటికి తోడుగా మార్గదర్శిగా ఉండే పత్రికల నిర్వహణ గురించి కొరటాల వంటి వారు పడిన తపనను నేటి తరాలు అవగతం చేసుకొని వాటిని మరింతగా ముందుకు తీసుకుపోవటం, అంతిమ లక్ష్యమైన సమసమాజ దిశగా అడుగులు వేయటమే ఘనమైన నివాళి. కార్యకర్తలతో నేతల దగ్గరితనం అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించటాన్ని ప్రోత్సహిస్తుంది. కమ్యూనిస్టు పార్టీల్లో హోదాలు అనేవి బాధ్యతలు తప్ప దర్పాన్ని ప్రదర్శించుకొనేందుకు కాదు. ఎంత మంది నేతలు, కార్యకర్తలు అలా ఉన్నారో కొరటాల వర్ధంతి సందర్భంగా ఆత్మవిమర్శ చేసుకోవాలి. అవసరమైతే పద్ధతులు మార్చుకోవాలి.

సెల్: 8331013288



సవాళ్లను అధిగమిస్తూ... 'సంఘటితం'గా ముందుకెళ్తూ...

'ఒంటరితనం నుండి సంఘటితం దిశగా' నినాదంతో 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్' (ఏఐఐఇఏ) 1951 జులై 1వ తేదీన ఆవిర్భవించింది. ఇన్సూరెన్స్ రంగ జాతీయాకరణ కోరుతూ మొదటి సమావేశంలోనే తీర్మానాన్ని ఆమోదించి... ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను అన్నింటిని కలిపి జాతీయాకరణ చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేసేలా పోరాడిన చైతన్యపూరిత చరిత్ర 'ఏఐఐఇఏ'ది. ఈ జనవరిలో కలకత్తాలో జరిగిన యూనియన్ జాతీయ మహాసభలో సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తపన్‌సేన్ సందేశమిస్తూ... 'జీతభత్యాల గురించి, ఉద్యోగ భద్రత గురించి చర్చించుకోవడం సాధారణంగా మహాసభలలో జరుగుతుంటుంది. కానీ, సామాజిక స్పృహగల ఒక సంఘంగా సమాజంలోని రుగ్మతలకు కారణాలను చర్చించి వాటిని నివారించేందుకు అన్ని వర్గాలతో కలిసి ఏ విధంగా పోరాటం చేయాలో చర్చించటం ఏఐఐఇఏ విశిష్టత' అని పేర్కొనటం గమనార్హం. ఏఐఐఇఏ తొమ్మిదవ మహాసభ 1978లో కలకత్తాలో జరిగినప్పుడు సోషలిజం స్థాపనే లక్ష్యమనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన చరిత్రాత్మక నేపథ్యం ఉంది. అప్పటి ఎమర్జెన్సీకి కారణమైన ఇందిరా గాంధీ ప్రభుత్వానికి దేశ ప్రజలు చరమగీతంపాడి దేశ ప్రజాస్వామ్యంపై నమ్మకం, విశ్వాసం పాదుగొల్పిన గొప్ప సందర్భమది.

ఎల్ఐసిని ఐదు ముక్కలుగా విభజన చేయాలన్న బిల్లుకు వ్యతిరేకంగా యూనియన్ సాగించిన పోరాటాన్ని పార్లమెంట్‌లో ప్రతిబింబించేలా వామపక్షాలు గొప్ప కృషి చేశాయి. ఏఐఐఇఏ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కామ్రేడ్ సునీల్ మైత్రా అప్పటి పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. నాటి ప్రధాని రాజీవ్ గాంధీని కలిసి ఎల్ఐసి విభజన బిల్లు దేశ సమగ్రతకు ఏ విధంగా విఘాతం కలిగిస్తుందో వివరించి ఆ బిల్లును పార్లమెంట్ నుంచి విరమించుకునేలా చేయడం యూనియన్ పోరాట ప్రస్థానంలో మరొక ముఖ్య ఘట్టం. జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించటానికి ఏఐఐఇఏ ఏడు దశాబ్దాలుగా నిరంతర పోరాటాన్ని కొనసాగించింది. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సు కోసమే' అనే ఇన్సూరెన్స్ జాతీయాకరణ లక్ష్యాల సాధన కోసం ప్రచార, పోరాట కార్యాచరణతో నిరంతరం సైద్ధాంతిక నిబద్ధతతో పయనించింది. ఎమర్జెన్సీ కాలంలోనే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు గొంతెత్తి నినదించింది. ఎల్ఐసిని ఐదో స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా విభజించాలన్న నాటి ప్రభుత్వ ప్రయత్నాలకు, మల్హోత్రా కమిటీ, బీమా రంగ సంస్కరణలు, ప్రయివేటీకరణ వంటి అంశాలకు వ్యతిరేకంగా కోటి యాభై లక్షల సంతకాల సేకరణతో విస్తృత ప్రజాభిప్రాయాన్ని కూడగట్టింది. బీమా రంగ ప్రయివేటీకరణ ప్రతి పాదనలకు వ్యతిరేకంగా 'పీపుల్స్ పిటిషన్' పేరుతో వాటిని పార్లమెంట్‌కు సమర్పించడం వంటి ప్రచార ఆందోళనా ఉద్యమాలను చేపట్టింది.

ఎల్ఐసి, ఇన్సూరెన్స్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను కలిసి వివరించి పార్లమెంట్‌లో అనేక సార్లు జాతీయ ఇన్సూరెన్స్ రంగ పరిరక్షణ కోసం చర్చ జరిగేలా కృషి చేసింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రయివేటీకరణ విధానాలపై జాతీయ కార్మిక సంఘాలతో కలిసి సమ్మెలలో పాల్గొని సమర శంఖం పూరించింది. దీంతోపాటు వేతన సవరణలు, పెన్షన్ సాధనతో సహా అనేక సౌకర్యాలు, సదుపాయాలను సాధించి మెజారిటీ ఉద్యోగుల మన్ననలు పొందింది. ఎల్ఐసి, జాతీయ సాధారణ బీమా పరిశ్రమల వ్యవస్థాగత లక్ష్యాలను పరిరక్షించడం, విశాల ఉద్యోగుల ఐక్యతను కాపాడడం, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల పోటీని ఎదుర్కొని సంస్థను మార్కెట్ లీడర్‌గా నిలపడం, ప్రభుత్వ ప్రయివేటీకరణ, డిజిన్వెస్ట్‌మెంట్ విధాన ప్రభావం నుంచి జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవడం, ఎల్ఐసి-ఐపీఓ అనంతర పరిణామాలపై పట్టాదారులకు భరోసా కల్పించడం వంటి అనేక రూపాలలో నేడు ఏఐఐఇఏ బహుముఖ సవాళ్ళను ఎదుర్కొంటోంది. ప్రస్తుత సవాళ్ల గతంలో ఎదుర్కొన్న వాటి కంటే పెద్దవి. ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ప్రభావమే ఇందుకు కారణం. ప్రజాస్వామిక భిన్నాభిప్రాయాన్ని, ప్రశ్నించేతత్వాన్ని ఆహ్వానించే పరిస్థితి కూడా నేడు లేదు.

ఏఐఐఇఏ గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంతో అనుసంధానం చేస్తూ ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పాలసీ దారుల ప్రయోజనాలను ఎల్ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఏఐఐఇఏ నేటి లక్ష్యంగా ఉంది. పాలక వర్గాల మతతత్వ, విచ్ఛిన్నకర పోకడలను, కార్మిక చట్టాల మార్పుల వంటి విధానాలను తిప్పికొట్టాలి. ఇన్సూరెన్స్ పరిశ్రమలో ఉద్యోగుల ఐక్యతకే పరిమితం కాక, విశాల కార్మిక వర్గ ఐక్యత-నిర్మాణం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి. ఈ లక్ష్యాల సాధనకు ఏఐఐఇఏ 73వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పునరంకితమవ్వడం దేశవ్యాప్తంగా ఇన్సూరెన్స్ ఉద్యోగుల నేటి కర్తవ్యం.

(నేడు ఏఐఐఇఏ 73వ వ్యవస్థాపక దినోత్సవం)

- జి. కిషోర్‌కుమార్, సెల్:9440905501

సిగ్గుపడవలసింది ఎవరు కామ్రేడ్?

> బూర్జువా పార్టీలకున్నట్లు కమ్యూనిస్టు పార్టీలకు ఆర్థిక వనరులు ఉండవు ఆ కారణంగా జరగవలసినంత కృషి జరగలేదన్నది వాస్తవం. అయితే చెరుకూరి సత్యనారాయణ రాసిన వికృత కోణం తమ నుంచి విడిపోయిన లేదా విభేదించిన వారిని అతి దారుణంగా నిందించడం, కొన్ని సందర్భాలలో హత్య చేయడం, ప్రత్యేకించి సీపీఐ(ఎం)పైనా, పార్లమెంటరీ పోరాటాన్ని కూడా ఒక పోరాట మార్గంగా గుర్తించిన వామపక్షాల పైనా అలుపెరగకుండా నిందలు వేయడం, వర్గ శత్రువు పట్ల సరళంగా ఉండటం చేస్తున్నది ఎవరో, సిగ్గుపడవలసింది ఎవరో మీరే నిర్ణయించండి కామ్రేడ్.

'కొంచెం సిగ్గుగా ఉంది కామ్రేడ్స్' అనే శీర్షికతో చెరుకూరి సత్యనారాయణగారి వ్యాసం ఆంధ్రజ్యోతి పత్రికలో జూన్ 11న ప్రచురిత మైంది. శ్రామికవర్గ ప్రయోజనాల కోసం పనిచేస్తూ భూస్వాములచేత, పోలీసులచేత, అధికారపార్టీ వాళ్ళ చేత చంపబడిన కార్యకర్తల పట్ల మన ఎర్రజెండా పార్టీలెప్పుడైనా బాధ్యత తీసు కున్నాయా అని అంటూ ఇంకా కొన్ని ప్రశ్నలు సంధించారు. వారి ప్రశ్నలలోని కొన్ని విషయా లకు సమాధానంగా, ఒక కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా (హెూల్ టైమర్) నా అనుభవాలను పాఠకుల దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తాను...

నేను 1976 నుండి అదిలాబాద్ జిల్లా (ప్రస్తుతం మంచిర్యాల) భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిర్మాణంలో పాలుపంచుకుంటూ 2017లో జిల్లా కార్యదర్శిగా బాధ్యతల నుండి (వయస్సు రీత్యా) రిలీవ్ అయ్యాను. పార్టీలో పనిచేసే పూర్తికాల కార్యకర్తల పిల్లల విద్యకు విజయవాడలోని నేతాజీ స్కూలు, వైరాలోని మధు విద్యాలయాలు బాధ్యత వహించాయి. ఆర్థిక పరిస్థితిని బట్టి ఫీజు రాయితీలు ఇస్తూ ఉండేవారు. పాఠశాల విద్య ముగిసిన తర్వాత ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం వారి ఉన్నత చదువులకు బాధ్యత స్వీకరించి వారి ఆసక్తి మేరకు చదివించడం జరిగినది. ఆ విద్యార్థులు తరువాత ఇంజనీర్లు, టీచర్లు, బ్యాంకు ఉద్యోగులు, పార్టీ పూర్తికాలం కార్యకర్తలుగా తమ తమ అభిరుచికి అనుగుణంగా పని చేసుకుంటున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌లోని ప్రగతి విద్యానిలయం వాటికి తోడైంది. చిలుమూరు, గుంటూరులలో అలాంటి స్కూళ్ళు నడుస్తున్నాయి.

కార్యకర్తల కుటుంబాలలో ఆరోగ్య సమస్యలు వస్తే ప్రభుత్వ, ప్రభుత్వరంగ ఆస్పత్రులలోనూ, ప్రయివేటు ఆసుపత్రుల లోనూ పనిచేస్తున్న మాతో సత్సంబంధాలు కలిగి ఉన్న వైద్యుల సహకారంతో వారికి సహాయం అందించడం జరుగుతున్నది. అత్యవసరమైతే హైదరాబాద్‌కు, లేదా నెల్లూరు ప్రజావైద్యశాలలకు పంపించి వైద్యం చేయించే బాధ్యతను పార్టీ రాష్ట్ర కేంద్రమే తీసుకునేది. అంతేకాక పార్టీ సభ్యులైన అనేక మంది డాక్టర్లు ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ స్వచ్ఛందంగా ప్రజావైద్యశాలలు నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తలకూ, సభ్యులకు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలకు కూడా వైద్యసేవలు అందిస్తున్న విషయం జగమెరిగిన సత్యం. పార్టీ కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబాలకు ఆర్థికసహకారం అందించి నిలబెట్టడం జరిగేది. తాత్కాలిక సహాయం అందించడంతో సరిపుచ్చక వారి విద్యా స్థాయిని బట్టి వారికి శాశ్వత ఉపాధి కల్పనకు పార్టీ తన శక్తి మేరకు కృషి చేసింది. విద్యుత్ పోరాటంలోనూ, ముదిగొండ కాల్పులలోనూ అమరులైన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆయా కుటుంబాలను నిలబెట్టింది. వారి పిల్లలు పెద్ద వారై ప్రస్తుతం ఉద్యోగాలు చేసుకుంటున్నారు.


సూర్యదేవర సత్యనారాయణ

అమర వీరుల విషయంలో మరొక వికృత కోణం కూడా ఉంది అంటూ 1964, 1968లలో పార్టీ చీలిన తర్వాత తమ నుండి విడిపోయిన వారు ఎంతటి త్యాగధనులైన ఉద్యమకారులైనా గుర్తించరు అనడం పాక్షిక సత్యమే. సీపీఐ(ఎం)కు సంబంధించి నంత వరకు 1976లో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అమరు డైనప్పుడు అత్యవసర స్థితి కారణంగా రహస్య జీవితం గడుపుతున్న కామ్రేడ్ సుందరయ్య, నీలం సంజీవరెడ్డి ద్వారా సోదరి లక్ష్మికి నా సంతాపం తెలపడం తప్ప మరేమీ చేయగలను అని తన అశక్తతను తెలియజేస్తూ సుదీర్ఘమైన లేఖను రాశారు. కామ్రేడ్ కొల్లా వెంకయ్య అమరుడైనప్పుడు సీపీఐ నాయకుడు వేములపల్లి శ్రీకృష్ణ విశాలాంధ్ర పత్రికలో ఒక వ్యాసమే రాశారు. అంతేకాదు అత్యవసర స్థితి కాలంలో వెంగళరావు ప్రభుత్వం జరిపిన బూటకపు ఎన్‌కౌంటర్లలో అమరులైన కామ్రేడ్ల విషయంలో విచారణకు భార్గవ కమిషన్‌ను ఏర్పాటు చేయడంలో సీపీఐ(ఎం) ప్రత్యేకించి కామ్రేడ్ సుందరయ్య చేసిన కృషి మరువ లేనిది.

తెలుగు నేలలో తెలంగాణ సాయుధ పోరాటంలోనూ ఆ తరువాత జరిగిన పోరాటాలలోనూ అమరులైన వారిని గురించి, వారి కుటుంబాల ప్రస్తుత స్థితి గతులపై లెక్క ఏ ఎర్రజెండా పార్టీ అయినా చెప్పగలదా? అని మరొక ప్రశ్న సంధించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన 1983మంది అమరుల పేర్లను జిల్లా, తాలూకాలవారీగా 1973లో ప్రచురించిన సుందరయ్య గారి రచన "వీర తెలంగాణ విప్లవ పోరాటం-గుణ పాఠాలు"లో ప్రచురించారు. ఆ తరువాత ఈ శతాబ్దంలో సీపీఐ(ఎం)కు చెందిన ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లా కమిటీలు వారికి అందుబాటులో ఉన్న అమరుల చరిత్రను సంక్షిప్తంగా వివరిస్తూ పుస్తకాలు ప్రచురించారు. ఇందులో గుంటూరు జిల్లా కమిటీ ప్రచురించిన 642 పేజీల గుంటూరు జిల్లా కమ్యూనిస్టు వీరులు అన్న పుస్తకం పాత గుంటూరు జిల్లా అంటే పొరాట కాలంనాటి గుంటూరు జిల్లాకు చెందిన అమరుల చరిత్రను ఎంతో శ్రమకు ఓర్చి అమరుడు కామ్రేడ్ హరిబాబు, మిత్రులు డాక్టర్ కొల్లా రాజమోహన్, వాసిరెడ్డి నాగేంద్ర ప్రసాద్‌ల సహకారంతో సేకరించగా ప్రొఫెసర్ ఎం.వి.ఎస్., కోటేశ్వరరావు, శ్రీమతి సుధాకిరణ్ గార్లు సంకలనం చేశారు. ఇంకా మరొక సంపుటికి సరిపడా అమరుల సమాచారం కూడా సేకరించబడినది, కానీ మిత్రుడు హరి అకాల మరణంతో ప్రచురణకు నోచుకోలేదని తెలిసింది. మిత్రుడు చెరుకూరి సత్యనారాయణ లోకేష్, భువనేశ్వరి గురించి రాయడానికి సమాచారం సేకరణకు వెచ్చించిన సమయంలో కొంతైనా వీటికోసం వెచ్చించే ప్రయత్నం చేస్తే సీపీఐ(ఎం), ఇతర కమ్యూనిస్టు పార్టీలు ఈ దిశగా చేసిన కృషి తెలిసి ఉండేది.

చివరగా సీపీఐ(ఎం) శాసన సభ్యులు తమ వేతనాలను మొత్తం పార్టీకే చెల్లించి కడు పేదరికంలో గడిపారని కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. పార్టీ అనుసరిస్తున్న విధాన పరంగానే శాసనసభ్యులే కాదు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ తమ వేతనాలను పార్టీకి చెల్లించి, పూర్తికాలం కార్యకర్తలు మాదిరిగా అలవెన్సులు తీసుకుం టారు. పదవీ విరమణ తరువాత కూడా అవసరం ఉన్న వారికి అలవెన్సులు అందు తున్నాయి. అంతేకాదు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో కేటాయించిన ఇండ్ల స్థలాలను కూడా తిరస్కరించారు సీపీఐ(ఎం) శాసనసభ్యులు.

బూర్జువా పార్టీలకున్నట్లు కమ్యూనిస్టు పార్టీలకు ఆర్థిక వనరులు ఉండవు ఆ కారణంగా జరగవలసినంత కృషి జరగలేదన్నది వాస్తవం. అయితే చెరుకూరి సత్యనారాయణ రాసిన వికృత కోణం తమ నుంచి విడిపోయిన లేదా విభేదించిన వారిని అతి దారుణంగా నిందించడం, కొన్ని సందర్భాలలో హత్య చేయడం, ప్రత్యేకించి సీపీఐ(ఎం)పైనా, పార్లమెంటరీ పోరాటాన్ని కూడా ఒక పోరాట మార్గంగా గుర్తించిన వామపక్షాల పైనా అలుపెరగకుండా నిందలు వేయడం, వర్గ శత్రువు పట్ల సరళంగా ఉండటం చేస్తున్నది ఎవరో, సిగ్గుపడవలసింది ఎవరో మీరే నిర్ణయించండి కామ్రేడ్.

ఉద్యోగులకు పదవి విరమణ సహజం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సుదీర్ఘ ఉద్యోగ విధుల నిర్వహణ అనంతరం ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని ఎన్నెస్పీ డీఈలు బుచ్చిబాబు,కేశవ్, రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాల మార్కెటింగ్ డీఈ నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం ఎన్నెస్పీ సబ్ డివిజన్-1 లో లస్కర్‌గా విధులు నిర్వహించిన సక్రునాయక్ ఉద్యోగవిరమణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సాగునీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని రైతులకు నీరందించే విషయంలో తగు చర్యలు తీసుకోవడంలో సక్రునాయక్ విశేష కృషి చేశారని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం సమాజసేవకు అంకితమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీనివాస్, ఏడీఈ అనిత, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, సీతారాంనాయక్, సైదానాయక్, శంకర్‌నాయక్, హనుమానాయక్, మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని పలు వార్డులలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని సూచించారు. 4వ వార్డ్ లోని ఇంద్రానగర్ ,6వ వార్డ్ లోని రాంనగర్ , 11వ వార్డ్ కే. కే వీధి ,12వ వార్డ్ లోని భావన ఋషి పేట లో పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వార్డుల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చినట్టయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి తమ లక్ష్యమన్నారు. ప్రజల మధ్య ఉండి ప్రజా సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు ,పార్టీ నాయకులు పాల్గొన్నారు .

పేదలకు 120 గజాల స్థలం, నిర్మాణానికి 5లక్షలు ఇవ్వాలి

- 3న కలెక్టరేట్ ధర్నా
- ఆవాస్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాషం

నవతెలంగాణ- నలగొండ కలెక్టర్



ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని ఈ నెల 3న కలెక్టరేట్ వద్ద జరుగే ధర్నాను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశమ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్‌లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో 3న జరుగు కలెక్టరేట్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని అవి పెరుగుతున్న సిమెంటు, స్టీలు, ఇటికలు, వర్కర్ ఛార్జీల ధరలకు ఏమాత్రం సరిపోవని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద పేదల ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణాలలో జీవనోపాధి కోసం వలసలు వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఒక్క నల్లగొండ పట్టణంలోనే పదివేల మంది అర్హులుగా ప్రభుత్వం గుర్తించినప్పటికీ ఎక్కడ ఇంటి స్థలం చూపించలేదని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ప్రతి కుటుంబానికి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారిందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. పేదల ఇంటి సమస్య నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం జరుగుతున్న 3న కలెక్టరేట్ ధర్నాలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, ఉపాధ్యక్షులు ఎండి సలీం, రైతు సంఘం సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కెవిపిఎస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శులు దండెంపల్లి సరోజ, భూతం అరుణ, గాదే నర్సింహ, గుండాల నరేశ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు మారగొని నగేష్, పోలే సత్యనారాయణ,సలివొజు సైదాచారి, పాలాది కార్తిక్, కోట సైదులు, తెలకలపల్లి శ్రీను,దొమ్మటి యాదగిరి పాల్గొన్నారు.

బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత
- ఎస్పీ కె.అపూర్వ రావు

నవతెలంగాణ -నల్లగొండడెస్క్



బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ నెల 1 నుండి నెల రోజుల వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్-IX కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్‌అధికారులతో శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి అని అన్నారు. నేటి నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలో మూడు సబ్ డివిజన్లో పోలీస్, లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, ఐసీడీఎస్, శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి బృందంగా ఏర్పడి తప్పి పోయిన బాల బాలికలను గుర్తించుట,పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే అలాంటి వారిని గుర్తించి సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఓ కృష్ణవేణి , డీసీపీవో గణేష్ , సీడబ్ల్యూసీ ఛైర్మెన్ కృష్ణ ,నల్గొండ , మిర్యాలగూడ, దేవరకొండ లేబర్ అధికారులు పాల్గొన్నారు.

దామరచర్ల రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు చర్యలు

నవతెలంగాణ-దామరచర్ల

ఎట్టకేలకు దామరచర్ల రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు రైల్వే అధికారులు చర్యలకు ఉపక్రమించారు.రైల్వే స్టేషన్ ఏర్పాటు కోసం రైల్వే కమర్షియల్ మేనేజర్ కమలాకర్‌బాబు,ఇంజినీరింగ్ అధికారి సుధాకర్,ట్రాఫిక్ విభాగం అధికారి రవి,సీసీఐ అధికారి ఆదిత్యలు దామరచర్ల రైల్వేస్టేషన్‌ను శుక్రవారం పరిశీలించారు .స్టేషన్‌అవసరం, ఉపయోగాల గూర్చి స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడ నిర్మిస్తున్న అతిపెద్ద విద్యుత్ కేంద్రంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నందున రైల్వేస్టేషన్ అవసరం ఎంతో ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలలక్ష్మీసత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చొరవతో... దామరచర్ల రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలని సీఎంఓ కార్యాలయం నుండి వచ్చిన ప్రతిపాదన మేరకు రైల్వే అధికారులు దామరచర్ల రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరణకు చర్యలు తీసున్నట్లు తెలిసింది.ముఖ్యమంత్రి కేసీఆర్ మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ పరిశీలనకు వచ్చిన సమయంలో స్థానిక నాయకులు దామరచర్ల రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.కేసీఆర్ ఆదేశాల మేరకు సీఎంవో కార్యాలయం నుండి రైల్వేశాఖకు ప్రతిపాదన వెళ్ళింది.దీంతో అధికారులు చర్యలు తీసుకున్నారని నాయకులు తెలిపారు.



3న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు, స్థలాలు అందజేయాలని కోరుతూ ఈనెల 3న సూర్యాపేటలో జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.హుజూర్‌న గర్ పట్టణంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పదేండ్ల కిందటే సుమారు రూ.100 కోట్లు ఖర్చుపెట్టి 2000 కుటుంబాలకు సరిపడా గృహాలు నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేశారన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ఇండ్లు లేనటువంటి పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.మేళ్లచెర్వు మండలకేంద్రంలో పదేండ్లకిందటే 23 ఎకరాలలో పేద ప్రజలు చిన్నచిన్న గదులు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న నేటికీ వారికి ప్రభుత్వం వారికి పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ, సీతారాంపురంలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లను పూర్తి చేసి అర్హులైనపేదలకు ఇవ్వాలని కోరారు.గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షలు కాకుండా రూ.6 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు ,నర్సింగ్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మహిళలకు కలిసి వరి నట్లు వేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని నీర్నముల గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు, లక్ష్మాపురం గ్రామంలో 25 లక్షలతో నిర్మించనున్న, కొత్తగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్వహించనున్న గ్రామపంచాయతీ నూతన భవనంతో పాటు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. నిర్నేముల గ్రామ సమీపంలో పొలంలో వరి నాట్లు వేస్తున్న మహిళల దగ్గరికి వెళ్లి ముచ్చటించి వారితో కలిసి నాట్లు వేశారు. అంతకుముందు మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన శివాలయం ఛైర్మన్ నన్నూరి నర్సి రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ గాలయ్య, ఎంపీపీ కే జ్యోతి, వైస్ ఎంపీపీ నాదటి ఉపేందర్, గ్రామ సర్పంచులు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య పిఏసిఎస్ ఛైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, బద్దుల రమేష్, పోతరాజు సాయి, బత్తుల శంకరయ్య, పున్న వెంకటేశం, పులిపలుపుల వీరాస్వామి, జాడ సంతోష్, బొల్లం సతీష్, ఆవుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్‌లోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు మునుగోడు నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే దారి సరిగా లేకపోవడంతో విద్యార్థులు, వాహనదారులు కిందపడి గాయాలకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేకపోవడంతో ఇంటి వద్ద నుండే మధ్యాహ్న భోజనం తెచ్చుకుంటున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సమయానికి బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌యాదవ్, శ్రావణ్, సందీప్‌చారి, శివప్రసాద్, దిలీప్, సాయి, భాస్కర్, రాము, రవి, శ్రీధర్, దేవేందర్ పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలపరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ స్టేజీ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్మాణంలో ఉన్న పాఠశాల పనులను వారు పరిశీలించి మాట్లాడారు.కస్తూర్బాగాంధీ పాఠశాలను ప్రారంభించి ఐదేండ్లు కావొస్తుందన్నారు.అద్దె భవనంలో అరకొర వసతులతో పాఠశాల నడుపుతున్నారని, రాత్రివేళలో అగాంతకులు పాఠశాలలకు చేరబడి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కస్తూర్బాగాంధీ నిర్మాణ పనులను వెంటనే చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొండల్, రాహుల్, శ్రావణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వేతనం ప్రభుత్వానిది...
సేవలు రాజకీయానికి

- ఎవరు ఎలా తిరిగినా పట్టించుకునే వారే లేరు

నవతెలంగాణ- రామన్నపేట



ప్రభుత్వ ఉద్యోగాలు రాక ఎంతో మంది నిరుద్యోగులు అసువులు బాస్తున్న నేటి రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాజకీయాలలో నిసిగ్గుగా, యథేచ్ఛగా పాల్గొంటున్న ఒక ఉద్యోగిని చూస్తుంటే ఉద్యోగం కంటే రాజకీయాలపైననే ఆయనకు ఆసక్తి బాగా ఉందనిపిస్తోంది. రామన్నపేట మండలం నిర్నేముల గ్రామానికి చెందిన సర్పంచ్ ముత్యాల సుజాత భర్త మండల కేంద్రంలోని 132 / 11 కేవీలో జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తూ నెలరోజుల క్రితమే నార్కెట్ పల్లి ట్రాన్స్‌కో 220/132 కేవికి బదిలీపై వెళ్లారు. భార్య సర్పంచ్ అయినప్పటికీ గ్రామపంచాయతీ సంబంధించిన అనేక అంశాలలో ఆయనే చక్రం తిప్పుతున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో, మండలంలో ఏ గ్రామంలో ఎమ్మెల్యే ప్రోగ్రాం ఉన్న అక్కడికి వెళ్లి పాల్గొంటూ రాజకీయ సేవలు చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని నీర్నేముల, లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని శంకుస్థాపన చేయగా అన్ని గ్రామాలలోనీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంటే తిరుగుతూ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగిననే ఆలోచన కూడా లేకుండా ఫోటోలకు సైతం పోజులిచ్చారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి ఎక్కడ తిరిగినా ఎలాంటి కార్యక్రమాలలో పాల్గొన్న ఏ ఉన్నతాధికారి కూడా పట్టించుకోకపోవడంతో కొందరు ఉద్యోగులది ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని విమర్శలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. వీరికి ప్రజాప్రతినిధుల అండ దండ కూడా పుష్కలంగా ఉందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించే విధంగా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రూప్-4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మెన్ జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గ్రూప్-4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి అధికారులకు సూచించారు. రేపు నిర్వహించే గ్రూప్-4 పరీక్షల ఏర్పాట్లపై ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరగనున్న గ్రూప్-4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాల రికార్డింగ్ ఉండాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు వివరిస్తూ పరీక్షల నిర్వహణకు 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దీని కోసం18 రూట్లను రూపొందించడం జరిగిందని, పరీక్షల నిర్వహణకు 70 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 74 మంది లైజనింగ్ అధికారులు, 38 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. జిల్లాలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, గిరిధర్ పాల్గొన్నారు.



పేదల మనిషి పాండు రంగారెడ్డి

150 మంది రైతులకు ఉచితంగా జింకు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్,వైష్ణవి కన్‌స్ట్రక్షన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండు రంగారెడ్డి ప్రేమతో చేస్తున్న సేవలు అమోఘం అద్భుతమని పెద్దవూర రైతులు కొనియాడారు.శుక్రవారం పెద్దవూర మండలకేంద్రంలో రైతు సేవాసంఘం మండల ఛైర్మెన్ సోమా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 150 మంది రైతులకు ఉచితంగా జింకును అందజేశారు.ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇంతవరకు మండలం లో ఎవరుకూడా రైతులకు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని తెలిపారు.బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రైతులకు జింకు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు.పాండు రంగారెడ్డి పేదల మనిషన్నారు.అన్నిమండలాల ప్రజలకు వివిధ రకాల సేవలు అందించడం, ప్రజల కష్టాలు తెలిసి వారికి సహాయం చేయడం పాండు రంగారెడ్డికే సాధ్యమన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన రైతులకు ఉచిత అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నడ్డి లింగయ్య,ఎస్బిఐ నల్గొండ, సూర్యాపేట జిల్లాల. మేనేజర్లు రైతులు పాల్గొన్నారు.

రాయలి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - భువనగిరి

భారతీయ జీవిత బీమా సంస్థలో 34ఏండ్లుగా పాలసీదారులకు ఏజెంట్లకు సేవలందించినటువంటి రాయలి శ్రీనివాస్ పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం భువనగిరి బ్రాంచ్ ఆఫీసులో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లియాఫీ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ ఏజెంట్లకు పాలసీదారులకు చేసినటువంటి సుదీర్ఘమైన సేవలను గూర్చి కొనియాడారు అదేవిధంగా శ్రీనివాస్ గారు ఏజెంట్ మిత్రులతో చాలా సన్నిహితంగా స్నేహపూర్వకంగా ఉండేవారని వారు చేసినటువంటి సేవలు మరువలేని అని కొనియాడారు. రాయలి శ్రీనివాస్ అమ్మ నాన్నతో పాటు వారి మాధవి కూతుళ్ళు మానస మహతి తో పాటు అల్లుడు త్రిషుల్ పాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ పాటు డెవలప్మెంట్ ఆఫీసర్లు, స్టాఫ్ యూనియన్ సెక్రెటరీ కె. వెంకటేశం ,క్లియా సౌత్ సెంట్రల్ జోన్ క్లియ అధ్యక్షులు గుజ్జ సోమనర్సయ్య లియాఫీ బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకన్న, కోశాధికారి గజవెల్లి ప్రవీణ్ కుమార్, డివిజన్ నాయకులు గద్దె నరసింహ అబ్బగాని వెంకట్ , అన్నం వీరారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు

- గర్భిణులకు నవజాతి శిశువులకు ప్రత్యేకమైన వార్డులు
- కేసిఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు
- వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ మల్లికార్జునరావు

నవ తెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి లోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి గర్భిణీ స్త్రీలకు నవజాతి శిశువులకు ప్రత్యేక వార్డులు ఉండడంతో పాటు 24 గంటల పర్యవేక్షణతో వైద్యం అందిస్తున్నాము. ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణులకు, నవజాతి శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కె.సి.ఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రులలో , పీహెచ్‌సీ సెంటర్‌లలో గర్భిణీ స్త్రీల నమోదు నుండి బిడ్డకు జన్మనిచ్చి పూర్తి వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వరకు వారికి ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. మాతృ , శిశు మరణాల రేటును తగ్గించడానికి మరియు రాష్ట్రంలో సంస్థాగత డెలివరీలను ప్రోత్సహించడం కూడా ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం.

ప్ర : కే.సి.ఆర్ కిట్ లో ఉండే వస్తువులు?

తల్లి మరియు బిడ్డలకు ఉపయోగపడే సబ్బులు,బేబీ నూనె, బేబీ బెడ్, దోమ తెర, డ్రస్సులు, చీరలు, హ్యాండ్ బ్యాగ్, టవల్ మరియు నేప్కిన్లు, పౌడర్, డైపర్, షాంపూ, కిడ్ కోసం బొమ్మలు ఉంటాయి. ప్రభుత్వ ఆసుపత్రి లో రెండు సార్లు పరీక్షలు చేసుకొన్న గర్భిణీ స్త్రీ కి మొదటి విడత గా రూ.3 వేలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన తరువాత రెండోవ విడత గా బాబు కి రూ. నాలుగు వేలు, పాప పుడితే రూ.5 వేలు, 3½ నెలల టీకా అనంతరం మూడవ విడత గా రూ. రెండు వేలు, 9 నెలల టీకా అనంతరం నాలుగోవ విడత గా రూ. మూడు వేలు, బాబు పుట్టిన వారికీ మొత్తం రూ.12వేలు, పాప పుట్టిన వారికీ మొత్తం రూ.13వేలు, నేరుగా వారి బ్యాంక్ ఖాతా లో జమచేయడం జరుగుతుంది.

ప్ర: గర్భిణులకు పోషక ఆహారం అందిస్తున్నారా?

గర్భిణుల్లో రక్తహీనతను తగ్గించి, మాతృ మరణాలను నివారించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. కిలో న్యూటీషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, కొలత కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ లు ఉంటాయి. బాబు పుట్టిన వారికీ మొత్తం రూ.12వేలు, పాప పుట్టిన వారికీ మొత్తం రూ.13 వేలు నేరుగా వారి బ్యాంక్ ఖాతా లో జమచేయడం జరుగుతుంది.



గర్భిణులకు పోషకా ఆహారం అందిస్తున్నారా?

జిల్లాలో గర్భిణీలో రక్తహీనతను తగ్గించి మాతృ మరణాలను నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వము కె.సి.ఆర్ న్యూట్రి కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. న్యూట్రీషన్ కిట్లలో కిలో న్యూట్రీషన్ మిక్స్, పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, కొలత కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్, అందిస్తున్నాము

పల్లె దవాఖాన ఎన్ని ఉన్నాయి?

పల్లెలో ప్రజల వద్దకే వైద్యం అందించుటకు జిల్లా లోని 143 ఆరోగ్య ఉప కేంద్రాలలో 99 ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖాన గా మార్పు చేసి 66 మంది వైద్యులను, 33 స్టాఫ్ నర్స్ లను ఎం ఎల్ హెచ్ పి లుగా నియామకం చేయడం జరిగింది. . పల్లె, బస్తి దవాఖానాలలో 105 రకాల మందులు,14 రకాల రోగ నిర్ధారణ పరిక్షలు చేయడం జరుగుతుంది.

కంటి వెలుగు కార్యక్రమం?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి "నివారించదగిన అంధత్వం లేని తెలంగాణ" చేయడానికి, "కంటి వెలుగు కార్యక్రమన్ని" ప్రజలందరికి సార్వత్రిక నేత్ర పరీక్షను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో రెండోవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 39 బృందాల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు 3,33,311 మంది లబ్దిదారులకి ఆటో రిఫ్రాక్టర్ మిషన్ ద్వారా కంటి పరీక్షలు చేయడం జరిగింది. 47,788 మంది లబ్దిదారులకి దగ్గరి చూపు కంటి అద్దాలు మరియు 33,082 మంది లబ్దిదారులకి దూరపు చూపు కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది.

మాతా శిశు సంరక్షణ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మాతా శిశు మరణాలను తగ్గించడానికి ప్రభుత్వం సంరక్షణ పథకాలు తీసుకుంది జిల్లాలో వారికి ప్రత్యేకమైన వార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 63,982 ప్రసవాలు కాగా అందులో 36,503 (58%) ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగాయి ఇందులో 25,428 ప్రసవాలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయి. 27,179 (42%) ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రి లో జరిగాయి ఇందులో 45,397 (71%) సి- సెక్షన్ ప్రసవాలు జరుగగా 18,285 (29%) నార్మల్ ప్రసవాలు జరిగాయి. 62,871 మంది శిశు వులకు 100% వ్యాది నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది.

ప్ర: సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాము సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాము డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులు గతంలో ప్రబలిన గ్రామాలను గుర్తించాము ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము.

ప్ర: లింగ నిర్ధారణ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లాలో వైద్యశాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యశాలను సీజ్ చేస్తాము. జరిమానా విధించడంతోపాటు వైద్యులు పై చర్యలు తీసుకుంటాము. జిల్లాలో ఎప్పటికప్పుడు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాము.

రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలి

- బాలింతలు పోషకాహారం తీసుకోవాలి
- వైద్యుల సూచనలు పాటించాలి
- సీనియర్ గైనకాలజీ డాక్టర్ పద్మజ



మహిళలు ముఖ్యంగా బాలింతలు రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మజా తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యాధునిక వైద్య విధానాలను అందిస్తున్న డాక్టర్ పద్మజ సంతాన సాఫల్యకేంద్రం, హైదరాబాద్ నవ్య నర్సింగ్ హోమ్, భువనగిరి నిర్వాహకులు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజా దివాకర్ నవ తెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ-భువనగిరి

మీ వైద్యశాలలో లభించే సేవలు?

మా వైద్య కేంద్రాలలో మటేర్నిటీ, శాస్త్ర చికిత్సలు, సంతాన సాఫల్య వైద్య విధానాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. అండవాహికల్లో లోపాల నిర్ధారణకు హెచ్.ఎస్.జి పరీక్ష, లేపరోస్కోపిక్, స్టడీ హిస్టరీస్కోపీ, టీసా, పిసా విధానాలు అందుబాటులో ఉన్నాయి

గర్భిణులు ఎదుర్కొనే సమస్యలు ?

మానవ సమాజానికి మూలం మహిళ. జీవితంలో కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకుపోవడంలో మహిళ పాత్రకు వెలకట్టలేము. అలాంటి మహిళ నేటి ఆధునిక సమాజంలో రక్తహీనతతో బాధపడుతుంది. ప్రతి పదిమంది మహిళల్లో సుమారు ఎనిమిది మంది రక్త హీనతతో బాధ పడుతున్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని మహిళలు అధిక మంది మంచి పోషక ఆహారం తీసుకోక పోవడంతో రకరకాల ఆరోగ్య సమస్యలకు గురువుతున్నారు. ముఖ్యంగా గర్భ సంచి ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ సమస్యపై అవగాహన ఉంటే ముందే పసిగట్టవచ్చు. 10 ఏండ్లు నిండిన అమ్మాయిల నుండి పెళ్లి అయ్యే వరకు ఉన్న మహిళలకు హెచ్ పివి వ్యాక్సిన్ ఒకటి లేదా రెండు డోసులు వేసుకుంటే భవిష్యత్ లో గర్భ సంచి ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుంది. ప్రతి మహిళ 22 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు వచ్చే వరకు ప్రతి 6నెలలకు ప్యాప్సి యర్ టెస్ట్ చేయించుకోవాలి. దీనివలన క్యాన్సర్ దశలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికి టీనేజ్ ప్రెగ్నెన్సీ, అబార్షన్ లు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటివి మహిళల ప్రాణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. తెలిసి తెలియని వయసులో లైంగికంగా కలవడం వల్ల ఇలాంటి అవాంఛనీయ గర్భాలు వస్తాయని అన్నారు.

రక్తహీనత నివారణకు ఏ చర్యలు చేపట్టాలి?

మహిళల్లో రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలి. ఆడపిల్లలకు 3 సంవత్సరాల వయసు వచ్చినప్పటి నుండి ప్రతి రోజు అర లీటర్ పాలు, ఉడకబెట్టిన గుడ్డు అందించాలి. ఇక మహిళలు ఆకు కూరలు, పల్లిపట్టీలు, రాగి మురుకులు, పాలు, గుడ్లు, బెల్లం, మటన్, కర్జూమ్, కర్జుర పండ్లు వంటివి తినే ఆహారంలో ఉంచుకోవాలి. గైనకాలజి వైద్యుల సలహా మేరకు ఐరన్ ట్యాబ్లెట్లు, టానిక్ లను వాడాలి. ముఖ్యంగా రక్త హీనత ఉంటే అధిక నిద్ర, కళ్ళు తిరగడం, నీరసం, వంటి లక్షణాలు ఉంటాయి. రక్త హీనత తెలుసుకోవడానికి హేపీ టెస్టింగ్ – చేసుకోవాలి. తీసుకోవాలి. మహిళలు ఎదుర్కొంటున్నాసమస్యల్లో మరొకటి ఋతు క్రమ సమస్య. ఋతుక్రమం వచ్చినప్పుడు ప్యాడ్స్ ను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. లేదా ఇప్పుడు మార్కెట్ లోని మిన్సరి కప్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిని శుభ్రపరుచుకొని తిరిగి ఉపయోగించుకోవచ్చు. వీటి వలన పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

శిశువుకు మురుగు పాలు ఎప్పటినుండి పట్టించాలి?

పుట్టిన పసికందుకు మురుగుపాలు వైద్యుల సలహాతో వేంటనే పట్టించాలి. చాలామంది మహిళలు ప్రసవం అనంతరం మురుగు పాలు పుట్టిన శిశువు కు పట్టించకుండా ఉంటారు. ఇది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. బిడ్డ పుట్టిన నిమిషం లోపలే తల్లి రొమ్ము పట్టించి మురుగు పాలు పట్టించాలి. శిశువు ఆరు నెలల వచ్చే వరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహారం ఇవ్వొద్దు. తల్లి పాలు ఎంత తాగిస్తే అంత రోగనిరోధక శక్తి అభివృద్ధి అవుతుంది. గర్భిణీలు తమ కాన్పుల మధ్య కనీసం మూడు సంవత్సరాల గ్యాప్ ఉండే విధంగా చూసుకోవాలి.

డెంగ్యూ జ్వరం - కారణాలు, లక్షణాలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, మరియు రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం మరియు షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగ్యూ జ్వరం కారణంగా

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి.సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరుబీ బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది – కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి మరియు 10 రోజుల వరకు ఉంటాయి:ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు),తీవ్రమ్కైన తలనొప్పి,కళ్ళు వెనుక నొప్పి,తీవ్రమైన ఉమ్మడి , కండరాల నొప్పి,అలసట,వికారం,వాంతులు అవుతున్నాయి

అతిసారం

చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది,తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి),కొన్నిసార్లు, డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు తేలికపాటివి,ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. చిన్నపిల్లలు మరియు మునుపెన్నడూ ఇన్ఫెక్షన్ లేని వ్యక్తులు పెద్ద పిల్లలు మరియు పెద్దల కంటే తేలికపాటి కేసులను కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేయవచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు మరియు చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం మరియు రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరియు మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సింద్రోమ్ (DSS) అంటారు.బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు మరియు రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు మరియు లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గింది. ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం,మరణానికి కూడా దారితీస్తుంది.తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ప్రారంభమవుతాయి

సంకేతాలివే..

తీవ్రమైన కడుపు నొప్పి,తరచుగా వాంతులు,చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం,మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం,చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు,శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస),అలసిపోవడం

మీరు ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్లయితే. మీకు జ్వరం వచ్చినప్పుడు పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.తీవ్రమైన డెంగ్యూ జ్వరం అవయవాలు దెబ్బతినడం మరియు అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది. రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోతుంది, ఇది షాక్‌కు కూడా దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో, తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది.గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీలు డెలివరీ సమయంలో శిశువుకు వైరస్ను ప్రసారం చేయగలరు. అదనంగా, గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీల శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
7
శనివారం 01 జులై 2023



డీఈఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని గుంజలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను డీఈఓ అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మన ఊరు- మనబడి పనులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ మన ఊరు- మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.పాఠశాలలలో పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీపర్‌గా విధులు నిర్వహి స్తున్న ఊట్కూరి పెంటయ్యను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు తన తోటి సిబ్బంది ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి సన్మా నించారు. ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ పాల్గొని సన్మా నించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు,ఏపీఓ ఉపేందర్,ఈసీ నగేష్, కంప్యూటర్ ఆపరేటర్ సంతోష,రేణుక, నవీన్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

3న కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలి

నవతెలంగాణ-మునగాల

ఇంటి స్థలాలకు పట్టా హక్కులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మీ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడికి వేలాదిగా కదిలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు.శుక్రవారం నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా వేలాది మంది పేదలు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మాణం చేసుకున్నారని, వారికి వెంటనే పట్టాహక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం తగదని అర్హత కలిగిన పేదలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.9 ఏండ్లు గడుస్తున్నా ప్రభుత్వ హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.సంక్షేమపథకాల పేరుతో అధికారంలోకొచ్చిన కేసీఆర్ అట్టి పథకాలను తుంగలో తొక్కి కొత్త పథకాల పేరుతో పేదలను మోసం చేస్తున్నారని వారు విమర్శించారు.ప్రభుత్వ పథకాల కోసం పేదలు ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు. పథకాల సాధన కోసం సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ముట్టడిలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు అరే రామ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు నెమ్మాది సురేష్, ఇంటి స్థలాల పోరాట కమిటీ నాయకులు నెమ్మాది మేరీ, మేడి చిట్టెమ్మ, పులి సుజాత,కందుకూరి ప్రమీల, నెమ్మాది వెంకటమ్మ, పులిరాణి, పోలంపల్లి సాయమ్మ, చేకూరి ఆనందరావు,పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

ప్రజా సమస్యల పరిష్కారం కోసంఈనెల 3న ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడికి అధిక సంఖ్యలో పేద ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాము లు కోరారు. శుక్రవారం అమరవీరుల స్మారకభవనంలో ప్రజాసంఘాల పోరాట వేదిక జనరల్ బాడీ సమావేశం ఎస్‌కె సైదా అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ



గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి ఇంటికి రూ.5లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.రూ.లక్షలోపు ఉన్న రుణాలను ఒకేసారి మాఫీ చేయాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నా ప్రభుత్వ హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,సీఐటీయూ మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, మహిళా సంఘం జిల్లా నాయకురాలు జ్యోతి, అనంతు గురవయ్య, వ్యకాస నాయకులు లింగయ్య పాల్గొన్నారు.



జీవో 46ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

జీవో నెంబర్ 46 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.టీఎస్‌ఎస్పీ నియామకాన్ని పక్క దారిన పట్టించేందుకు జీవో 46ని తెర మీదకి తీసుకువచ్చి మరోసారి తెలంగాణ నిరుద్యోగ యువతను రోడ్డు పాలు చేస్తుందని ఆరోపించారు.తద్వారా హైదరాబాద్,సైబరాబాద్, రాచకొండ మూడు జిల్లా వారికి 53శాతం, మిగిలిన 12 జిల్లాలకు 47శాతం ఇవ్వడం వలన ఖమ్మం, ములుగు, ఆదిలాబాద్,సూర్యాపేట ఇంకా కొన్ని జిల్లాల్లో 130 మార్కులు వచ్చిన జాబ్ వచ్చే పరిస్థితి కనబడడం లేదు అని ఆగ్రహం చేశారు.కానీ హైదరాబాదులో 80 మార్కులకే జాబ్ వచ్చే పరిస్థితి ఉందన్నారు.90000 మంది దరఖాస్తు చేసుకోగా ప్రిలిమ్స్,మెయిన్స్ దాటుకొని ఎంతో వేయ ప్రయాసలకు లోనై ఉద్యోగం వస్తది అని ఆశతో ఉండగా ఈ ప్రభుత్వం వారి ఆశలపై నీళ్లు చల్లిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మునగాల మండలఅధ్యక్షులు అనంత శ్రీనివాస్ గౌడ్,బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ శెట్టి వెంకటేష్‌గౌడ్,టీఎస్‌ఎస్పీ దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బరిలో ఉంటా

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి

నవతెలంగాణ-తుంగతుర్తి

రానున్న ఎన్నికల్లో తుంగతుర్తినియోజకవర్గంలో కాంగ్రెస్‌లో తాను బరిలో ఉంటానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డితోనే తన ప్రయాణ మని, ఆయనతోనే కాంగ్రెస్‌లో చేరుతా నన్నారు. స్థానికత, కులం అనేవి తెలంగాణ ఉద్యమకారునిగా తనకు వర్తించవని, ఉద్యమ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తిరిగానని తెలిపారు.తెలంగాణ ప్రజలు



మార్పు కోరుకుంటున్నారని,కేసీఆర్ ఉద్యమకారులను పక్కకు పెట్టి, తెలంగాణద్రోహులను అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు.నియోజకవర్గంలో తనకు మంచి అనుబంధం ఉందని, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, ఎంపీ వెంకట్‌రెడ్డి మద్దతు కోరుతానని తెలిపారు. నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

ఉపాధి కూలీలకు త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని సోలిపేట గ్రామంలో శుక్రవారం నర్సరీ నుండి ట్రాక్టర్‌లో మొక్కలు తీసుకెళ్తున్న ఉపాధి హామీ కూలీల ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోవడంతో 8 మంది కూలీలకు గాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం వెంటనే గాయాలైన కూలీలను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూర్యాపేటకు తరలించారు.విషయం తెలుసుకున్న సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, డీసీఎంఎస్‌చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి



గాయాలైన వారికి తక్షణమే చికిత్స అందేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈదుల యాదగిరి,గ్రామశాఖ అధ్యక్షులు ఉగ్గం మల్లికార్జున్, నర్రా పరమేష్,ఈదుల లింగయ్య, మధుసూదన్,పబ్బా ప్రేమ్‌రాజ్, సురేష్, నరేష్,జానయ్య, గౌతమ్, వెంకన్న,రమేష్, నాగరాజు,లీకుమార్ ,కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపతి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-4 పరీక్ష అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రూట్ ఆఫీసర్లు ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ రాంప్రసాద్ తెలిపారు.మండల కేంద్రంలో మొత్తం ఐదు పరీక్షాకేంద్రాల్లో గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో మొత్తం 1608 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాలలో సీఎస్‌లుగా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లను నియమించామన్నారు.పరీక్షలకు గతంలో బయోమెట్రిక్ ఉండగా, ఈసారి తంబు విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్ -1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగుతుందని తెలిపారు.పరీక్షాకేంద్రంలోకి 8:30 గంటల నుంచి అనుమతిస్తారన్నారు. పేపర్-1కు 9.45, పేపర్-2 కు 2.15 కే పరీక్ష గేట్లు మూసివేస్తారని తెలిపారు.అభ్యర్థులు సమయపాలన పాటించాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.



తిరుమలగిరిలో...

తిరుమలగిరి :తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 4 పరీక్షలకు సంబంధించి రెండు పరీక్షాకేంద్రాలను తెలంగాణ మోడల్ స్కూల్,ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్‌లో 384 మంది,ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 240 మంది హాజరుకానున్నట్లు మోడల్ స్కూల్ చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ చీఫ్ సూపరిండెంట్ రామాంజనేయులు, లైసెన్ అధికారి పి.గణేష్ తెలిపారు.పరీక్షలకు సంబంధించి ఇన్విజిలేటర్లకు తగు సూచనలు అందించారు.

బీజేపీలో దళితులకు గుర్తింపు నిల్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో బీజేపీ జెండా పట్టి 9 ఏండ్లవుతున్నా ఆ పార్టీలో సరైన గుర్తింపు లేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వల్దాస్ ఉపేందర్ తెలిపారు.శుక్రవారం ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.అనంతరం స్థానిక ఎస్‌ఆర్‌ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బీజేపీలో దళితులకు గుర్తింపు వస్తుందని ఇన్నేండ్లకాలంలో ఎదురు చూశానన్నారు.ఇక గుర్తింపు వస్తుందనే ఆశ లేదన్నారు.సూర్యాపేట నియోజక వర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి చేస్తున్నారని,అభివృద్ధిని తాను కనులారా చూశానన్నారు.సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ వాళ్లకే వస్తాయన్న అపోహలు మిగతా పార్టీల్లో ఉన్నాయని మంత్రి అన్ని



పార్టీలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొని యాడారు.సూర్యాపేట ప్రజలు మంత్రి జగదీశ్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.బీజేపీకి రాజీనామా చేసిన వారిలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బల్గూరి రాజు, ఓబీసీ మోర్చా పట్టణకార్యదర్శి సోమగాని లక్ష్మణ్, మహేందర్, మహేష్ తదితరులు ఉన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జరిగిన (ఎన్‌సీఓఆర్డీ) జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి మాట్లాడారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. హైస్కూల్, ఇంటర్ చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వల్ల జరిగిన నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీశాఖ, వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల గ్రామాలలో పంటలను అటవీ ప్రాంతాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రవర్తనను, రోజువారి కార్యక్రమాలను నిశితంగా పరిశీలిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. హైస్కూల్ కాలేజీలు చుట్టుపక్కల సిగిరెట్ షాప్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలను ఆదేశించారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల క్రైమ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలోని అన్ని చెక్‌పోస్టులలో ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వాహనాలను తనిఖీ చేయాలని,సూర్యాపేట జిల్లా ఇతర జిల్లాలకు బోర్డర్‌లో ఉండడం వలన



ఇతర రాష్ట్రాల నుండి గంజాయి రవాణా కావడానికి ఎక్కువ అవకాశం ఉన్నందున పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో నేరేడుచర్ల, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల పోలీసు, అటవీ ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బోర్డర్ చెక్‌పోస్టులలో అటవీశాఖ, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీఎస్పీ నాగభూషణం, డీఈఓ అశోక్, డీఐఈ ప్రకాష్ రావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆటో ప్రమాదంలో మహిళ మృతి

- మరో 9మందికి గాయాలు

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని ఆకుపాముల సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి.ఎస్సైలోకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన ముంజల రామకృష్ణ తన స్వంత ఆటోలో భార్య ఉమారాణి, కూతురు నిహారికతో కలిసి కోదాడ వైపు వెళ్తున్నాడు.ఆ క్రమంలో బరాఖత్‌గూడెం-ముకుందాపురం గ్రామాలలో మరి కొంతమంది ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో ఆకుపాముల గ్రామశివారులో ఇటుకబట్టీల వద్దకు రాగానే అతి వేగంగా విజయవాడ వైపు వెళ్తున్న కారు ఆటోను వెనక నుండి ఢీకొట్టింది.ఈ ఘటనలో తాడువాయి గ్రామానికి చెందిన ఉమారాణి (30) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి కూతురు నిహారికతో పాటు వివిధ గ్రామాలకు చెందిన చల్లా సత్యనారాయణ, రాయపూడి దివ్య, కుంభం కోటేశ్వరి, నర్రా లీలమ్మ నర్రా ప్రమీల, పిడమర్తి పద్మ, పిడమర్తి నాగమణికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఇంకా మెరుగైన వైద్యం అందించేందుకు ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు.మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరామ్‌సాగర్ జలాలు తెచ్చింది కాంగ్రెస్సే



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతానికి శ్రీరాంసాగర్ జలాలు అందించిన ఘనత ముమ్మాటికి కాంగ్రెస్‌కే దక్కుతుందని టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు గోదావరి జలాలను ప్రాంతానికి తామే తీసుకొచ్చామని చెప్పుకోవడమంటే మందికి పుట్టిన బిడ్డను ఎత్తుకుని ముద్దాడిన సామెత మాదిరిగా ఉందన్నారు.శ్రీరామ్‌సాగర్ జలాల కోసం మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి అనేక ఉద్యమాలు చేసి గోదావరి నీటిని తీసుకొచ్చారన్నారు.2009 వెలిశాల ప్రాంతంలో శ్రీరాంసాగర్ కాలును ప్రారంభించినప్పుడు ఈ మంత్రి ఎమ్మెల్యే ఎక్కడ ఏ స్థాయిలో ఉన్నారో వారే గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు.నిన్న జరిగిన బీఆర్ఎస్ సమావేశం ప్రగతి నివేదన సభ కాదని ప్రగతి నిరోధకుల సభగా మారిందన్నారు.మంత్రి కేటీఆర్ మాట్లాడుతుండగానే ప్రజలు సభా ప్రాంగణం నుంచి బయటికి వెళ్లడమే దీనికి నిదర్శనమన్నారు.తిరుమలగిరి మండలకేంద్రంలోబీఆర్ఎస్ నాయకుల అవినీతిని నిత్యం ప్రశ్నిస్తున్నందుకే నిన్న జరిగిన బీఆర్ఎస్ సభ వేదిక ప్రాంగణానికి పిలవకుండా దళిత మహిళ,మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రాజశేఖర్‌ను అవమానించారన్నారు.ఇది తుంగతుర్తి నియోజకవర్గ యావత్ దళిత మహిళ సమాజాన్ని అవమానించడ మేనన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు.కన్న తల్లి లాంటి కాంగ్రెస్‌కు మద్దతు పలికి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ మహ్మద్ హాఫీజ్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, ఎస్టీ సెల్ చైర్మెన్ గుగులోతు ప్రేమ్‌ప్రసాద్, సర్పంచ్ రామోజీ, మండల నాయకులు దుప్పెల్లి అబ్బాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు బోండ్ల వంశీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపల్లిఉపేందర్, యశ్వంత్, కంబాల రాకేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మందులసామేల్ రాజీనామా

నవతెలంగాణ-అర్వపల్లి

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.శుక్రవారం మండ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారునిగా పనిచేసే ఏదైనా గుర్తింపుని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ మాదిగలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.గురువారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో తనకు సమాచారం ఇవ్వలేదని మండిపడ్డారు.ఆయన వెంట పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్పు వచ్చేనా?

- బాధ్యులపై చర్యలు ఉండేనా
- వారం గడుస్తున్నా

ఉన్నతాధికారుల చర్యలు శూన్యం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఇవ్వాల్సిన మందులు ఇవ్వకుండా మందులను దాసిపెట్టి కాలం చెల్లాక గుట్టు చప్పుడు కాకుండా ఆస్పత్రి వెనకాల తగుల బెట్టిన సంఘటన ఇటీవల ఆలస్యంగా వెలుగులోకి వచ్చి పత్రికలలో ప్రచురితమైన విషయం విధితమై.కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ హర్షవర్ధన్ సందర్శించి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా హాస్పిటల్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి



అనుకూలంగా నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేసి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వర్షానికి హాస్పిటల్ రికార్డులు??

హాస్పిటల్‌లో భద్రపర్చాల్సిన రికార్డులను హాస్పిటల్స్ సిబ్బంది హాస్పిటల్ వెనక భాగంలో చెత్త కుప్పలాగా పడవేయడంతో వర్షానికి అవి తడిసి పోయాయి.ఇన్ని రోజులు హాస్పిటల్లో భద్రపరిచి మెడిసిన్ తగుల బెట్టిన తరువాత వాటిని హాస్పిటల్ వెనకాల భవన నిర్మాణపనులు జరుగుతున్నాయనే సాకుతో ఆధారాలను మటుమాయం చేయాలని ఇలా చేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వైద్యాధికారులు సలహా మేరకే రికార్డులు వర్షం లో తడిసేలా బయట పడేసి ఉంటారని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వారంగడుస్తున్న చర్యలు శూన్యం

సంఘటన వెలుగులోకొచ్చిన తర్వాత డిప్యూటీ డీఎంహెచ్ఓ హాస్పిటల్‌ను సందర్శించి వెళ్లి వారం గడుస్తుంది.హాస్పిటల్‌లో ఎన్ని మందులు కాల్చి వేశారు.వాటి విలువ ఎంత ఉంటుంది.వాటిని కాలం చెల్లిపోయే వరకు ఎందుకు ఉంచారు. మందులు కాల్చి వేసింది ఎవరు?ఎవరి సలహా ప్రకారం కాల్చేవేశారు?అనే నిజ నిజాలు తెలపకపోవడం పట్ల అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.విచారణను తప్పు దోవ పట్టించడానికి పెద్దమొత్తంలో భేరసారాలు కుదిరినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండలప్రజలు కోరుకుంటున్నారు.



వయోజనులకు బట్టలు, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మునగాల

వనపర్తి సేవాదళం ట్రస్ట్ ఆధ్వర్యంలో ముకుందాపురం ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం అనాథ వయోజనులకు బట్టలు, బియ్యం పంపిణీ చేశారు. కొక్కు వినయ్‌వర్మ తండ్రి వెంకటేశ్వర్లు తృతీయ వర్ధంతి సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ దళం ట్రస్టు చైర్మెన్ వనపర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇందిరా వృద్ధాశ్రమంలో పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఆశ్రమ నిర్వాసితులకు సహకరిస్తున్న దాతల దాతృత్వం చిరస్మరణీయమని కొనియాడారు. వయోవృద్ధులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమనిర్వాహకులు నాగిరెడ్డి,విజయమ్మ, దాతలు కొక్కువినయ్‌వర్మ, బీఆర్ఎస్ సీనియర్ నేత కొక్కులక్ష్మీనారాయణ,బీసీ సంఘం నాయకులు కాసాని శివ, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

5న స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 5న పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక ఉంటుందని ఎంఇఓ సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నియోజకవర్గంలోని అనంతగిరి మునగాల, నడిగూడెం,కోదాడ మండలం, చిలుకూరు మండలం ఐదు మండలాలలోని ఆసక్తి కలిగిన బాలబాలికలకు ఎంపికకు హాజరుకావొచ్చన్నారు.నాల్గో తరగతిలో ఎంపిక చేయడానికి 01/09/ 2013 నుండి31/8/2014 మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు.మూడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఐదవ తరగతిలో ఎంపిక కావడానికి 01/09/2012 నుండి 31/08/2013 మధ్యలో జన్మించి ఉండాలని, నాలుగో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.ఎంపిక సమయంలో ఆధార్‌కార్డు జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు.పూర్తి వివరాలకు పీఈటీ జి.కొండల్‌రావు 951845824 సంప్రదించాలని కోరారు.స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ నిర్వహణ కోసం ఐదు మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలలలో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయులు జులై 3న సోమవారం ఉదయం 10 గంటలకు బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సన్నాహక సమావేశానికి హాజరుకావాలని కోరారు.

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

గిరిజనుల జీవితంలో వెలుగులు నింపడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతగిరి మండలానికి చెందిన గిరిజనులకు గిరిజన కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.47.65 లక్షల విలువగల చెక్కులను 40 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, అనంతగిరి మండలఅధ్యక్షులు గింజుపల్లి రమేష్, అనంతగిరి సర్పంచుల ఫోరం అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యాకోబ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్‌నాయక్,బొజ్జగూడెంతండా సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాలారంతండా సర్పంచ్ శ్రీనుబాబు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో బింగి రోహిదాసు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య శుక్రవారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరు కృష్ణమూర్తి ,ఎంపీటీసీ బాకీ లక్ష్మి రా మల్లయ్య ,నాయకులు రవీందర్ రెడ్డి, బందారపు మధు, మాటూరు రవి ,కవిత నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

శరాజిపేటలో వాటర్ క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

శరాజిపేట గ్రామంలో 600 కుటుంబాలకు శుక్రవారం బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన ఆరవ వార్డు సభ్యులు మొరిగాడి అనిత శ్రీనివాస్ రాజీనామా చేసి ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు ,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు దూదల అనిత ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి మధు ,నాయకులు అజయ్, రమేష్, స్వామి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు శుక్రవారం మత్స్యశాఖ అధికారి శ్రీ రాజారాం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సంఘం లక్కారం గ్రామ సొసైటీ అధ్యక్షులు చౌటుప్పల్ మండలానికి చెందిన పాశం సంజయ్ బాబు ని చీఫ్ ప్రమోటరుగా, డైరెక్టర్లుగా 10 మందిని ఎన్నుకున్నారు. డైరెక్టర్స్ గా చెక్క వెంకటేశం పోచంపల్లి మండలం, కృష్ణ (మసాయిపేట) యాదగిరిగుట్ట, సోమవారం బోయిన సతీష్ , వలిగొండ మండలం, మాటూరి కుమార్ భువనగిరి, కుశంగల గణేష్ బీబీనగర్, బోయిని జాన్సి మోట కొండూరు బెదరబోయిన శంకరయ్య ఆలేరు,బి నరసింహులు - రామన్నపేట, రవిశంకర్ బొమ్మలరామారం వారిని ఎన్నుకున్నారు.139 మంది అధ్యక్షులు (గ్రామ సొసైటీ) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ , జిల్లా కార్యదర్శి పెంట నరసింహ, పల్లెపాటి బాలయ్య, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, సాదు విజయ్, ఇండ్ల వెంకటేష్, జిల్లా ముదిరాజ్ నాయకులు శెట్టి శ్రీనివాస్, ఎంపీపీ వలిగొండ నూతి రమేష్, బీసుకుంట్ల సత్యనారాయణ, వలిగొండ సర్పంచ్ బోళ్ళ శ్రీనివాస్, వెంకిర్యాల సర్పంచ్ ఆరిగె సుదర్శన్, పాల్గొన్నారు.

కూరగాయల ధరలను తగ్గించాలని నిరసన

నవతెలంగాణ - ఆలేరు రూరల్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షురాలు దీప ఆధ్వర్యంలో కూరగాయల బుట్టలతో రోడ్డుపై బైఠాయించి పెరిగిన కూరగాయల వస్తువుల నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు రేణుక,యాదమ్మ,పోషమ,ఉపేంద్ర, విజయ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని ధర్నా

నవతెలంగాణ -వలిగొండ



ప్రభుత్వ పాఠశాల్లో కనీస వసతులను కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు అదే విధంగా పాఠశాల ప్రారంభం అయినా నెల అయిపోయేందుకు వచ్చినా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలతో స్వాగతం పలికిన పరిస్థి ఉంది ఉందన్నారు ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్, అందించి పాఠశాలల్లో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలన్నారు, మండలంలోని ప్రయివేట్ పాఠశాల ఫీజులు అరికట్టలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వేములకొండ వంశీ ఫార్డన్,మాసోళ్ల నరేందర్,కంచర్ల శివ,సుదర్శన్,సంజయ్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ బిల్లులను చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి



మధ్యాహ్న భోజన కార్మికులకు గత విద్యా సంవత్సరం సెప్టెంబర్ నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పు తెచ్చి అనేక కష్టాలు పడుతూ విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారని విద్యార్థులకు పెండింగ్ వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు . వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, అంజమ్మ వెంకటమ్మ కవిత సరస్వతి యాదమ్మ సాలమ్మ లక్ష్మీబాయి బొందమ్మ శివమ్మ సరోజన జ్యోతి వసంత కవిత లలిత జయమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ కమిషనర్ ప్రదీప్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆర్‌డి స్పెషల్ కమిషనర్ ప్రదీప్ మొదటిసారిగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో శురకవారం ఆలేరు మండల ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ఎంపీడీవో కార్యాలయంలో పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వెంకటరమణ ,ఎంపీ ఓ సలీం, సీనియర్ అసిస్టెంట్ హవిలా, జూనియర్ అసిస్టెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



ఇటీవల ఎంపికైన అఖిలభారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండలంలోని శేరి గూడెం గ్రామానికి చెందిన పాలెం వీరేశం గౌడ్ ని శుక్రవారం జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి,అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటేష్ గౌడ్,రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ , శంకర్, గంగాపురం నాగేష్ గౌడ్, సుర్వి లింగస్వామిగౌడ్, లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం పాల సంఘం చైర్మెన్‌గా రాణి

నవతెలంగాణ- రామన్నపేట



సిరిపురం ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో నూతన డైరెక్టర్లుగా బెడద నరసింహ, బి సత్తిరెడ్డి ఎన్నిక కాగా శుక్రవారం నిర్వహించిన చైర్మన్ ఎన్నికల్లో సిపిఐ (ఎం) పార్టీకి చెందిన ఏళ్ల రాణి సంతోష్ రెడ్డి చైర్మన్ గా నిర్వహించిన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏళ్లరాణి మాట్లాడుతూ పాడి రైతులు నాపై నమ్మకం ఉంచి చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పాడి రైతులకు సంఘం ఆధ్వర్యంలో అన్ని సేవలు అందిస్తానన్నారు. ప్రతి రైతు పాలను సంఘంలోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం ఛైర్మన్ గా పబ్బు సత్తయ్య, డైరెక్టర్ గుండెపురి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనబోయిన బిక్షపతి, ఉప సర్పంచ్ నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి, పాల సంఘం మాజీ చైర్మన్ నరసింహ, మాజీ సర్పంచ్ శంకరయ్య పాల సంఘంమాజీ చైర్మెన్ సురేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని శాలివాహన నగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా తిరిగి బైక్ అని అశోక్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి చిలువేరు అంజయ్య తెలిపారు. శుక్రవారం పాల సంఘం భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షునిగా బైకని అశోక్ యాదవ్,డైరెక్టర్లుగా జక్కుల యాదయ్య,చిలువేరు సోమయ్య,జక్కుల గంగరాజు,చిలువేరు అంజయ్య,చిలువేరు వెంకటేశం,చిలువేరి యాదయ్య,చిలువేరు జంగయ్య,ఎర్రోళ్ల రాములు,కడారి సుశీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

స్ట్రీట్ లైట్లకు టైమర్ ఏర్పాటు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని తాజుపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ పదివేల రూపాయల ఖర్చుతో స్ట్రీట్ లైట్లకు టైమర్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందుకు సహకరించిన ర్యాకల శ్రీనివాస్ కి మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాణిక్యాలను వెలికి తీసే బాధ్యత అందరిది

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే బాధ్యత అందరిదని, క్రీడాకారులలో క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సాయి, సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ క్రీడా పోటీలలోక్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఓటమిని, గెలుపు కోసం మెట్లుగా వాడుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు న్యాతకాని మల్లికార్జున్ క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేశారు. నల్లగొండ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ, గురుకుల పాఠశాలల విద్యార్థులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా మండలాల నుండి ఎంపికకు హాజరయ్యారు. పీఈటీ గడసంతుల మధుసూదన్ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే, ఈ ఫుట్‌బాల్ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య క్రీడా దుస్తులు అందజేశారు. పీఈటీ గడసంతుల మధుసూదను అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బొమ్మపాల గిరిబాబు, స్టాలిన్ బాబు, ఎంఈవో కృష్ణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, పూల నాగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే సంపత్ ,పత్తి వెంకటేష్, మోట కొండూరు జెడ్పీటీసీ పళ్ళ వెంకటరెడ్డి, ముడకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం,జిల్లా ఆర్పీఏ సభ్యులు పంతం కృష్ణ, ఆత్మ చైర్మెన్ జల్లి నరసింహులు,ఆలేరు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ భేతి రాములు,మోర్తాల సునీత రమణారెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కూళ్ల వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య , పిఇటీ లు , నిర్మల, స్థానికులు కోటగిరి ఆంజనేయులు, శివమాలు, శ్రీలత, రేణుక,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గొప్పది

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గొప్పదని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ప్రొఫెసర్ పీసీ మహలనబీస్ జయంతి పురస్కరించుకొని 17వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీ మహలనబీస్ దేశానికి ఒనగూరే వనరుల కోసం, వాటి గణాంక వివరాల ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవం 2007 సంవత్సరం నుండి జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణాంక దర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022) పుస్తకాన్ని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, స్టాటిస్టికల్ అధికారి రాజ్యం, ఉపగణాంక అధికారులు, మండల ప్లానింగ్, స్టాటిస్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- తూర్పు గూడెం గ్రామాన్ని దత్తత తీసుకుంటా
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య.

నవతెలంగాణ -ఆలేరు రూరల్



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ఒకసారి ఎమ్మెల్యేగా ఒకసారి ఛాన్స్ ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు .శుక్రవారం మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో నీటి శుద్ధికరణ కేంద్రం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండుసార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ను ఆలేరులో గెలిపిస్తే అభివృద్ధి ఏమి చేసిందని ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గం లో 160 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఫ్లోరిన్ సమస్య లేకుండా చేశానని తెలిపారు. ఆలేరులో ఎమ్మెల్యేగా గెలిపిస్తే తూర్పు గూడెం గ్రామాన్ని దత్తత తీసుకుంటానని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ ,మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ,గ్రామ సర్పంచ్ శ్రీశైలం ,ఎంపీటీసీ లు నరేందర్ రెడ్డి ,లక్ష్మీ రా మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అందే అఖిల్, మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు వల్లపు ఉప్పలయ్య, తండా నర్సింలు, గాజుల దశరథ, సంజీవరెడ్డి ,బంధారపు మధు, నర్సింగరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉద్యమించాలి



నవతెలంగాణ - భువనగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, పి వైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా 8వ మహాసభను నిర్వహించారు.పీవైఎల్ జెండాను జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువకులను కాపాడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. యువత యొక్క శక్తి సామర్థ్యాలను పాలకవర్గాలు ఉపయోగించుకున్నట్లయితే దేశం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆలా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్పొరేట్ కు అనేక రాయితీలిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని అన్నారు ఈ విధానాలపై యువత ప్రశ్నించడం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిలో యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు. జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరేంద్రబాబు, నాయకులు షకీలా వెంకటేష్, దడిగే కృష్ణ, పురుమ భాస్కర్, అంగిడి వెంకటేష్, మహంకాళి సిద్దులు, ఆర్ ఉదయ్, సుంచు భాను, బీబీ నగరం బాబు, కడకంచి మధు, నర్మెట భరత్, బండి ప్రశాంత్, నోముల ప్రవీణ్, సుంచు ఆంజనేయులు, బాల చంద్రమౌళి, చింతపండు ప్రసాద్, నమిల ఎల్లయ్య, గ్యార మాతయ్య, పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



భువనగిరి మండలంలో కునూరు గ్రామంలో రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ ఆ గ్రామంలో కార్యకర్తలతో బూతు స్థాయి, వార్డు స్థాయి కమిటీలను వేశారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జిలు నరాల వెంకటస్వామి యాదవ్, పుట్ట వీరేష్ యాదవులు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, గ్రామ సర్పంచ్ మురళి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ అబ్బగాని వెంకట్, మండల యూత్ అధ్యక్షులు నాగేంద్రబాబు, మదర్ డెయిరీ చైర్మెన్ నుచు మల్లేష్, వార్డు సభ్యులు,శ్రీను,శేఖర్,కోఆప్షన్ కర్ణాకర్, మాజీ ,గ్రామశాఖ అధ్యక్షులు, నుచు రమేష్,వడ్లకొండ వెంకటేష్,యూత్ అధ్యక్షులు భాను,,యూత్ నాయకులు, కార్యకర్తలు, బుగ్గ కానక రాజు,,బుగ్గ రమేష్, బతిని కుమార్ పాల్గొన్నారు,

బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



తెలంగాణ బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపీఎస్ అధికారులని ఆదేశించారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలో త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ నిర్వహణకు సంబంధించి శుక్రవారం రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ నేరెడ్మెట్ లోని కమిషనరేట్ ఆఫీసులో రాచకొండ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని, పోలీసులతో సహకరించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన క్రైం రివ్యు సమావేశంలో, అన్ని జోన్లలో నేర శాతం తగ్గింపు కోసం చర్యలు చేపట్టాలని, పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాచకొండ జాయింట్ సీపీ సత్యనారాయణ, డీసీపీఅభిషేక్ మొహంతి , డీసీపీ జానకి, డీసీపీ రాజేష్ చంద్ర, డీసీపీ గిరిధర్ , డీసీపీ అనురాధ, డిసిపి బాలస్వామి, డీసీపీ సాయిశ్రీ, డీసీపీ శ్రీ బాల, డీసీపీ శ్రీనివాస్, డీసీపీ మురళీధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీ షమీర్, అదనపు డీసీపీ శ్రీనివాస్, అదనపు డీసీపీ లక్ష్మి ఏసిపిలు, తదీతరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీపై ప్రజా వేదికలో సోషల్ ఆడిట్

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై ఆలేరు మండలంలోని 13 విడత సోషల్ ఆడిట్ ప్రజా వేదిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ కమిషనర్ ప్రదీప్ ,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి హాజరై మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ అమలులో వేతనాలను జరిగిన పనులలో పొరపాట్లను గుర్తించారు. గ్రామాలలో ఉపాధి హామీ పని ఎంత జరిగింది డబ్బులు ఎంత మందికి రావాలి అనే విషయాలపై చర్చించారు. మొక్కలు ఎన్ని నాటారు.. ఎన్ని చనిపోయాయి ఎన్ని రక్షించగలిగారు అనే అంశంపై ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు, చేసిన పనికి పెండింగు బిల్లులు ఎంత రావాలి ఎంతోమందికి రావాలి అనే విషయంపై అధికారులు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి సుబ్రహ్మణ్యం ,జెడ్పీటీసి నాగేష్ ,ఏపీ డి శ్యామల ,ఏపీవో చండీ రాణి, విజిలెన్స్ మేనేజర్ ఆర్య వర్ధన్ ,హెచ్ ఆర్ మేనేజర్ సంపత్ కుమార్ ,ఎస్ఆర్పి రవికుమార్ ,ఏపీవో వెంకట కిషన్ ,టెక్నికల్ అసిస్టెంట్ లు చారి ,మానస పంచాయతీ కార్యదర్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,సోషల్ ఆడిట్ రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.

33వ సారి పాల సంఘం చైర్మెన్‌గా బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో శుక్రవారం 33 వ సారి పాల సంఘం చైర్మన్ గా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పాడి రైతులకు ధన్యవాదాలు తెలిపారు. సైదాపూర్ కే కాకుండా మీ ఆశీర్వాదం తో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సేవ చేసే అవకాశం కల్పించిన రైతుల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను శుక్రవారం మండలనోడల్ అధికారి పి.ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలోని బుక్స్ యూనిఫామ్ ఫీజులు ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆరోపణలు రావడంతో జిల్లా డీఈవో అధికారి ఆదేశాల మేరకు పాఠశాలలో తనిఖీ నిర్వహించామన్నారు. ప్రైవేట్ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ ఫీజులు తోపాటు స్కూల్ బస్సుల ఫిట్నెస్ స్కూల్ అనుమతుల పత్రాలను పరిశీలించారు. బుక్స్ ,యూనిఫామ్ అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హరి ఉన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలను జిల్లా విద్యాదికారి ఆదేశాల మేరకు మండల నోడల్ అధికారి యదగిరి శుక్రవారం తనిఖీ చేశారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు విక్రయించరాదన్నారు,నిర్ణీత విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులను నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్ పి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



ప్రహరీ నిర్మాణం కోసం పోసిన ముగ్గును తొలగించి నిలిపివేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ ట్రస్టు భవనం, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుండి 65వ నెంబర్ జాతీయ రహదారి వరకు చాలా ఏళ్ల తరబడి ఉన్న దారిని టీఎస్ఆర్టీసీ అధికారులు ప్రహరీ కోసం పోసిన ముగ్గును తొలగించి నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం స్థానిక తహశీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డిని క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం ఎటువంటి పనులు చేయవద్దని ఆర్టీసీ ఈఈ కిరణ్, డిపో మేనేజర్ వెంకటరమణలకు ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ రామచంద్రం, బత్తుల శ్రీహరి, ఎమ్ఎ.ఖయ్యూమ్, జీంద్రు అంజిరెడ్డి, నల్ల నర్సింహా, గడ్డం రఘుపతి, ఊదరి శ్యామ్, మల్యాపురం నర్సింహా, ఆవుల యేసు, ఎర్రగోని లింగస్వామి, మారగోని శేఖర్, రాంబాబు, ఎమ్‌డి.వసీమ్ ఉన్నారు.


సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -బీబీనగర్

మండల అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వంచే సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ యెర్కల సుదాకర్ గౌడ అధ్యక్షతన ఎంపీడీలో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సందర్భంగా అధికారులు అందచేసిన అభివృద్ధి నివేదిక లపై ప్రజప్రతినిదులు పలు అభ్యంతారాలు తెలిపారు. దీని పై ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు అధికారులు ప్రజప్రతినిధులతో కలిసి పాలుపంచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ శ్రీవాణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



కుటుంబ వ్యవస్థకు మూలాధారం వివాహం. అందుకే పెండ్లంటే నూరేళ్ళ పంట అంటారు పెద్దలు. ప్రతి భార్యా తన భర్త తనకు మాత్రమే సొంతం అనుకుంటుంది. భర్త కూడా అంతే. అయితే నేడు వివాహేతర సంబంధాలు ఎక్కువయ్యాయి. దీనికి అనేక కారణాలు ఉంటున్నాయి. దీని వల్ల ఎన్నో జంటలు విడిపోవల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటి సమస్యతోనే దీపిక ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది.



ఆవేశం కాదు ఆలోచన కావాలి

ఐద్వా అదాలత్

చాలా మంది ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోలుస్తూ ఉంటారు. భాగస్వామి తాను ఆశించినట్లుగా లేకపోతే అసంతృప్తితో ఇతరులతో సంబంధాలు పెట్టుకుంటారు. రహస్యంగా ఉన్నంత వరకు ఎలాంటి సమస్యా ఉండదు. అవి బయట పడ్డప్పుడు కాపురాలు కూలిపోతున్నాయి. అలా దీపిక కూడా తన భర్త నుండి విడాకులు కావాలని ఐద్వా అదాలత్‌కు వచ్చింది.

దీపిక, కుమార్‌లది ప్రేమ వివాహం. కుమార్ వాళ్ళ ఇంట్లో ఒప్పించి దీపికను పెండ్లి చేసుకున్నాడు. దీపిక ఇంట్లో వాళ్ళు పెండ్లయిన మూడేండ్లకు ఒప్పుకున్నారు. ఇద్దరూ ఉద్యోగస్తులే. వారికి ఇద్దరు పిల్లలు. పెండ్లయి 20 ఏండ్లు గడిచిపోయింది. దీపిక చేసే ఉద్యోగరీత్యా నెలలో వారం రోజులు ఇతర ప్రాంతాలకు వెళ్ళాలి. కుమార్‌కు నైట్ షిఫ్ట్ ఉంటుంది. తన ఆఫీసులో పని చేసే ఓ మహిళతో పరిచయం పెంచుకున్నాడు. మొదట కేవలం ఆఫీసులో మాత్రమే మాట్లాడుకునే వారు. తర్వాత ఫోన్‌లో చాట్ చేయడం మొదలు పెట్టాడు. మరి కొన్ని రోజులకు నైట్ డ్యూటీ అని చెప్పి వాళ్ళ ఇంటికి వెళ్ళేవాడు. ఆమెను తీసుకుని బయట కూడా తిరిగేవాడు. దీపిక లేనప్పుడు పిల్లలతో ఉండకుండా ఆమె దగ్గరకే వెళ్ళడం మొదలుపెట్టాడు.

పిల్లలకు తోడుగా దీపిక తల్లిని ఇంట్లో పెట్టి వెళ్ళిపోయేవాడు. ఆమె లేకపోతే వాళ్ళను ఇంట్లోనే పెట్టి బయట తాళం వేసి వెళ్ళేవాడు. గత ఐదేండ్ల నుండి ఇలానే జరుగుతుంది. ఇదంతా గమనించిన దీపిక తోటి కోడలు 'నీవు వేరే ఉద్యోగం చూసుకో. కుమార్ ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది' అని దీపికను హెచ్చరించింది. కానీ అప్పట్లో ఆ మాటలు ఆమె పెద్దగా పట్టించుకోలేదు. ఒక రోజు కుమార్ ఆమెతో ఫోన్ మాట్లాడుతుంటే దీపిక విన్నది. భరించలేక పోయింది. భర్త ఇంకో అమ్మాయితో సంబంధం పెట్టుకున్నాడని తట్టుకోలేకపోయింది. దాంతో తోటి కోడలిని వెంటబెట్టుకొని భర్త నుండి విడాకులు ఇప్పించమంటూ ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది.

విషయం మొత్తం తెలుసుకున్న లీగల్ సెల్ సభ్యులు కుమార్‌ని పిలిపించి మాట్లాడితే 'నాకు ఎవరితో సంబంధం లేదు. నేను దీపికను ప్రేమించి పెండ్లి చేసుకున్నాను. నాపై అనవసరంగా నిందలు వేస్తున్నారు' అన్నాడు.

'మీరు మాకు నిజం చెబితేనే మీ జీవితం, మీ పిల్లల జీవితం బాగుంటుంది. లేకపోతే మీతో పాటు మీ పిల్లల జీవితం కూడా పాడుచేసిన వారవుతారు. పిల్లలు చిన్న వాళ్ళేం కాదు. మీ ప్రవర్తన ఇలా ఉంటే మీ నుండి వాళ్లేం నేర్చుకుంటారు. మీది ఉమ్మడి కుటుంబం. మీ పిల్లలతో పాటు మీ అన్నయ్య, తమ్ముడి పిల్లలు కూడా ఉన్నారు. నిజం చెబితేనే మేము దీపికతో మాట్లాడే అవకాశం ఉంటుంది. లేకపోతే ఆమె మీకు విడాకులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది' అన్నారు లీగల్ సెల్ సభ్యులు.

దాంతో అతను కంగారు పడి 'దీపిక ఉద్యోగం చేస్తున్నా నన్ను అర్థం చేసుకోదు. నేను ఉద్యోగంతో పాటుగా బిజినెస్ కూడా చేస్తాను. అందులో నష్టం వచ్చింది. దాంతో దీపిక, వాళ్ళ అమ్మ కలిసి నన్ను తిట్టారు. ఆ సమయంలో మా ఆఫీసులో ఫ్రెండ్ నాకు సపోర్ట్ చేసింది. అప్పుడే కాదు నాకెప్పుడు ఆర్థిక ఇబ్బంది వచ్చినా ఆమె నాకు డబ్బులు ఇస్తుంది. నన్ను బాగా అర్థం చేసుకుంటుంది. పైగా ఆమె భర్త కూడా ఇక్కడ ఉండడు. వేరే రాష్ట్రంలో ఉంటాడు. ఆమె ఒక్కతే పిల్లలను చూసుకుంటుంది. అలాంటి ఆమెకు నేను తోడుగా ఉన్నాను. ఆమె నన్ను చాలా ప్రేమగా చూసుకుంటుంది. దీపిక ఉద్యోగం అంటూ నన్ను, పిల్లలను వదిలేసి వేరే ప్రాంతాలకు వెళుతుంది. ఆమె లేని లోటు ఈమె తీరుస్తుంది. ఇందులో తప్పేముంది' అన్నాడు.

బిజినెస్‌లో నష్టం వచ్చినప్పుడు నేనే కాదు మా కుటుంబం మొత్తం ఆయనకు సహాయం చేసింది. ఆయన ఉద్యోగం చేసి సంపాదించింది ఆయన అప్పులకే సరిపోతుంది. నాకు వచ్చిన జీతంతోనే పిల్లల్ని చదివించుకుంటున్నాను. నేను ఉద్యోగం చేయకపోతే ఇల్లు గడవడం చాలా కష్టం. అందుకే చేస్తున్నాను. నేను వేరే ప్రాంతాలకు వెళ్ళడం కుమార్‌కి ఇష్టం లేకపోతే మానేస్తానని ముందే చెప్పాను. జాబ్ చేసేందుకు ఆయనే ఒప్పుకున్నాడు. ఇప్పుడు నాకు టైం ఇవ్వడం లేదని అంటున్నాడు.

దానికి దీపిక 'అంతా అబద్ధం మేడమ్, బిజినెస్‌లో నష్టం వచ్చినప్పుడు నేనే కాదు మా కుటుంబం మొత్తం ఆయనకు సహాయం చేసింది. ఆయన ఉద్యోగం చేసి సంపాదించింది ఆయన అప్పులకే సరిపోతుంది. నాకు వచ్చిన జీతంతోనే పిల్లల్ని చదివించుకుంటున్నాను. నేను ఉద్యోగం చేయకపోతే ఇల్లు గడవడం చాలా కష్టం. అందుకే చేస్తున్నాను. నేను వేరే ప్రాంతాలకు వెళ్ళడం కుమార్‌కి ఇష్టం లేకపోతే మానేస్తానని ముందే చెప్పాను. జాబ్ చేసేందుకు ఆయనే ఒప్పుకున్నాడు. ఇప్పుడు నాకు టైం ఇవ్వడం లేదని అంటున్నాడు' అంటూ బాధపడింది.

దాంతో లీగల్ సెల్ సభ్యులు 'కుమార్ మీరు తప్పు చేస్తూ కూడా మీ తప్పేం లేనట్టు మాట్లాడుతున్నారు. తాత్కాలిక సంతృప్తి కోసం మీ కుటుంబాన్నే చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఒకసారి ఆలోచించండి. ఇతరులతో సంబంధాలు పెట్టుకోవడం మంచిది కాదు. అనవసరంగా సమస్యలు పెంచుకుంటున్నారు. రేపు ఆమె భర్త వస్తే ఏం చేస్తారు. అప్పుడు సమస్యలు మరింత ఎక్కువవుతాయి. మిమ్మల్ని మీ ఇంట్లో వాళ్ళంతా బాగా అర్థం చేసుకుంటున్నారు. అందుకే మీ వదినె విషయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా విడాకులు తీసుకుంటానంటున్న దీపికకు నచ్చజెప్పడానికి మా దగ్గరకు తీసుకొచ్చింది. మిమ్మల్ని మార్చి ఇద్దరినీ కలపాలని మీ వదిన కోరుకుంటుంది. ఇలాంటి కుటుంబం ఉండడం మీ అదృష్టం. రేపు ఈ విషయం మీ ఇంట్లో అందరికీ తెలిస్తే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి' అన్నారు.



దీపికతో 'మీరు వెంటనే వేరే ఉద్యోగం చూసుకోండి. కుటుంబం కోసం కష్టపడుతున్నారు. కానీ సంతోషంగా ఉండలేకపోతున్నారు. కాబట్టి ఆలోచించి మీరిద్దరూ ఓ మంచి నిర్ణయం తీసుకోండి. మీ భర్తకు కొంచెం సమయం ఇవ్వండి. అయినా ఆయనలో మార్పు రాకపోతే అప్పుడు విడాకుల గురించి ఆలోచించండి' అని చెప్పి ఇద్దరినీ పంపించారు.

నెల తర్వాత దీపిక లీగల్‌సెల్‌కు వచ్చి 'కుమార్‌లో చాలా మార్పు వచ్చింది. ఆమెతో మాట్లాడటం మానేశాడు. మా బావగారు ఆమెను వేరే ప్రాంతానికి బదిలి చేయించారు. నేను కూడా వేరే ఉద్యోగం చూసుకున్నాను. ఇప్పుడు మేము మా పిల్లలతో చాలా సంతోషంగా ఉంటున్నాం. మీరు చెప్పకపోతే ఆవేశంలో నిర్ణయం తీసుకునేదాన్ని. నా జీవితాన్ని నేనే నాశనం చేసుకునేదాన్ని' అని చెప్పి సంతోషంగా వెళ్ళింది.

- వై. వరలక్ష్మి, 9948794051



ఎవరిపై ఆధారపడకుండా...

చాలా మంది మహిళలు ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడకుండా సొంత కాళ్ళ మీదే నిలబడాలనుకుంటారు. అలా బతకాల్సిన అవసరం నేటి సమాజంలో చాలా ఉంది. అయితే ఇందుకోసం ఆర్థిక ప్రణాళికలను ముందే రూపొందించుకోవాలి. ఈ విషయంలో కొంత జాగ్రత్తగా కూడా వ్యవహరించాలి. అంతేకాదు, రిటైర్‌మెంట్ ఫండ్స్ సమకూర్చుకోవడానికి పురుషులతో పోలిస్తే మహిళలు రెండింతలు ఎక్కువ డబ్బు ఆదా చేయాలని అంటున్నారు ఆర్థిక నిపుణులు. అందుకే మహిళలు తమ ఆర్థిక ప్రణాళికలను ఎలా రూపొందించుకోవాలో చూద్దాం..



ఆర్థిక నివేదికల ప్రకారం భారత్‌లో మహిళల ఆదాయం పురుషులతో పోల్చి చూస్తే దాదాపు 20 శాతం తక్కువ. ఒంటరి మహిళలకు సేవింగ్స్ మరింత ముఖ్యం. భారత్‌లో ఎనిమిది కోట్ల మంది ఒంటరి మహిళలు ఉన్నారు. వారిలో పెండ్లి కాని మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు లేదా ఇతర కారణాల వల్ల తమ జీవిత భాగస్వాములకు దూరంగా ఉంటున్న వారున్నారు. భారత్‌లో పురుషుల సగటు ఆయుష్షు 66.9 ఏండ్లయితే మహిళల సగటు ఆయుష్షు 69.9 ఏండ్లు. కుటుంబ బాధ్యతలు, పిల్లలు, వారి పెంపకం వంటి బాధ్యతల వల్ల మహిళలు తమ వృత్తి నుంచి, చేసే ఉద్యోగాల నుంచి విరామం తీసుకోవాల్సి వస్తుంది. అది వారి సేవింగ్స్‌ను ప్రభావితం చేస్తాయి. దీని వల్ల ఆ మహిళలు ఆర్థికంగా తమ జీవిత భాగస్వాముల మీదే ఆధారపడుతున్నారు.

క్రమపద్ధతిలో పెట్టుబడులు

ఆర్థిక నిపుణులు చెబుతున్న ప్రకారం మహిళలు ఎక్కువ డబ్బు పొదుపు చేయడం, ఆరోగ్య బీమా తీసుకోవడం, ఉద్యోగాలలో చేరే ముందే జీతాలకు సంబంధించి స్పష్టంగా చర్చించడం, ఎంత వీలైతే అంత ఎక్కువ కాలం వృత్తిలో కొనసాగడం, సరైన విధంగా పెట్టుబడులు పెట్టడం వంటివి చేయాలి. ఉదాహరణకు ఇండ్లలోనే ఉండే మహిళలు తాము దాచుకున్న డబ్బును క్రమపద్ధతిలో పెట్టుబడులకు ప్రణాళిక వేసుకోవాలి. అంటే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. వేరే ఇంకేవైనా చిన్న మొత్తంలో పొదుపులు ప్రయత్నించవచ్చు.

సరైన సమయం...

మహిళలు అధిక లాభాలు పొందేందుకు, ఎక్కువ డబ్బును పొదుపు చేసుకునేందుకు ఎన్నో బ్యాంకులు కస్టమైజ్డ్ అకౌంట్లు ఓపెన్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. అలాగే క్యాష్ బ్యాక్ ఆఫర్లు, రివార్డ్ పాయింట్స్ లాంటి అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక మరొక ప్రత్యామ్నాయం టర్మ్ ఇన్సూరెన్స్. ఎన్నో బీమా కంపెనీలు పురుషులతో పోల్చి చూస్తే మహిళలకు బీమా పాలసీ ప్రీమియంలో ఎక్కువ డిస్కౌంట్లు అందిస్తున్నాయి. దీనికి ముఖ్య కారణం మహిళల సగటు ఆయుష్షు పురుషులకంటే ఎక్కువ ఉండడం. ఇవే కాకుండా ఇంకా ఎన్నో ఆకర్షణీయ ఆఫర్లు మహిళల కోసం అందుబాటులో ఉన్నాయి. ఇలాంటివన్నీ సరైన సమయంలో ఉపయోగించుకుంటే మహిళలు అవసరమైతే వృద్ధాప్యంలో కూడా ఎవరి మీదా ఆధారపడకుండా జీవించవచ్చు.

విభజన చట్టం హామీలపై.. మాట తప్పిన మోడీ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విభజన చట్టంలో రాష్ట్రానికి ఇవ్వాల్సిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఇవ్వనందుకు ప్రధాని మోడీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో పోడు భూముల పట్టాలను సాగుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. విభజన చట్టంలో ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 360 ఎకరాలు కేటాయించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్మించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నియోజకవర్గంలోని బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాల్సి ఉండగా తొమ్మిదేండ్లయినా ఏర్పాటు చేయలేయకపోవడం దారుణమన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకపోగా.. గుజరాత్‌లో రూ.21వేల కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి బదులు రైళ్లను మరమ్మతులు చేసే షెడ్‌ను మనకు మంజూరు చేశారని, దీని శంకుస్థాపనకు ప్రధాని వస్తున్నారన్నారు. గుజరాత్‌కు ఒక న్యాయం, మనకో న్యాయమా అని ప్రశ్నించారు. మీరు గుజరాత్‌కు మాత్రమే ప్రధాని కాదని, దేశానికి ప్రధాని అని గుర్తు చేశారు. కొమురం భీం ఒకనాడు జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేశారని, ఆయన కలను నేడు గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వడం ద్వారా సాకారం చేశామని తెలిపారు. 'జల్' విషయంలో ఇప్పటికే సీఎం కేసీఆర్ కాలంతో పోటీపడుతూ నీళ్ల సమస్యను పరిష్కరించారన్నారు. జంగల్ విషయంలో హరితహారం కార్యక్రమం ద్వారా ఈ తొమ్మిదేండ్లలో 240 కోట్ల మొక్కలను నాటి 5.13 లక్షల ఎకరాల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరించామన్నారు. ఇక జమీన్ విషయంలో.. ఈ ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 1.50లక్షల మందికి 4లక్షల ఎకరాల పోడు భూముల్లో పట్టాలిస్తున్నామని తెలిపారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే 67,730 ఎకరాల్లో 24,181 మంది గిరిజనులకు పట్టాలిచ్చినట్టు చెప్పారు. ఈ పట్టాలతో ప్రభుత్వ పథకాలైన రైతు బంధు, రూ.5లక్షల రైతు బీమా వారికి వర్తిస్తాయని, ఈ నెలలోనే రైతు బంధు కింద రూ.68కోట్ల నిధులు గిరిజన రైతుల ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్ర ఏర్పాటుకు ముందు పదేండ్లలో 26 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తే, రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం ఈ తొమ్మిదేండ్లలో 1.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 80 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు. ఇటీవల మహబూబాబాద్‌లో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నేత భట్టి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని ప్రస్తావిస్తూ 50 ఏండ్లు పాలించి ఏం చేశారని, ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెసోళ్ల మాటలు వింటే చక్కెరొచ్చి పడిపోతారని, రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తరంట.. అధికారం కోసం హామీలపై హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు, ప్రభుత్వ అధికారులు, పోడు రైతులు పాల్గొన్నారు.

స్థానిక జిల్లాల్లోనే గురుకుల పోటీ పరీక్షలను నిర్వహించాలి

- గురుకుల బోర్డు కన్వీనర్‌కు పీవైఎల్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గురుకుల టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్ పోటీ పరీక్షలను స్థానిక జిల్లాల్లోనే నిర్వహించాలని పీవైఎల్ కోరింది. ఈ మేరకు టీఆర్ఈఐఆర్‌బీ కన్వీనర్ మల్లయ్య బట్టును శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కెఎస్ ప్రదీప్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆగస్టులో ఆ పరీక్షలను నిర్వహిస్తామంటూ గురుకుల బోర్డు ప్రకటించిందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో స్థానిక జిల్లాల్లో నిర్వహిస్తామంటూ ఆప్షన్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించాల్సి వస్తే హైదరాబాద్ పరిధిలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశముందని కూడా బోర్డు ప్రకటించిందని తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో పరీక్ష నిర్వహించినపుడు అభ్యర్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

పోడు రైతులపై కేసులు రద్దు...

(మొదటిపేజీ తరువాయి)

సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 24గంటలపాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అటవీ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు, గిరిజన బిడ్డల పొలాలకు రెండు మూడు నెలల్లోనే రూ.300 కోట్లు ఖర్చుపెట్టి త్రీఫేజ్ కరెంట్ అందజేస్తామని చెప్పారు. దేశంలో సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రమే మొదటి స్థానంలో ఉందని తలసరి ఆదాయం, శుభ్రమైన మంచినీరు, కేసీఆర్ కిట్, రైతుబంధు తదితర పథకాలు ఇక్కడే అమలవుతున్నాయని వ్యాఖ్యానించారు. ధరణి పుణ్యంతో రైతుబీమా రూ.5లక్షలు చెక్కు రూపంలో ఇంటికే వస్తుందన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడుతోందని చెప్పారు. ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ చెబుతోందని, ధరణి లేకపోతే పైరవీకారులు బలవంతంగా భూములు దోచుకుంటారని అన్నారు. ధరణిపోతే రైతుబంధు ఎలా వస్తుందని, వడ్ల పైసలు ఎలా పడతాయని, వీటి కోసం షావుకారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసమే రైతుబంధు తీసుకొచ్చామని వివరించారు. ఈ పథకాలు చూసి మహారాష్ట్రలోని సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని.. అక్కడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని వివరించారు. తన ప్రాణం పోతుందని తెలిసినా తెలంగాణ కోసం పోరాటం చేశానని, పేదలే దేవుళ్లుగా పని చేస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ఎంబీబీఎస్, ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లో సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. దళిత, గిరిజన, ముస్లిం మైనార్టీ తరగతుల బిడ్డలు అభివృద్ధి సాధించేందుకు దోహదం చేస్తున్నామన్నారు. అందుకే రాబోవు ఎన్నికల్లోనూ వందశాతం మనమే గెలుస్తున్నాం.. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత గొప్పగా తీర్చిదిద్దుకుందామని వ్యాఖ్యానించారు.

వరాల జల్లు

ఆసిఫాబాద్ జిల్లాలోని 335 గ్రామ పంచాయతీలకు ఒక్కో దానికి రూ.10లక్షల చొప్పున, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలకు రూ.25కోట్ల చెప్పున మంజూరు చేస్తున్నామని.. మంచిర్యాల జిల్లాలోనూ ఏడు మున్సిపాలిటీలకు రూ.25కోట్లు, 311 పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. దేశంలో 20గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తే అందులో 19 గ్రామాలు తెలంగాణలోనివేనని తెలిపారు. కౌటాల నుంచి మహారాష్ట్ర వెళ్లేందుకు వార్ధా నదిపై రూ.75కోట్లతో వంతెన మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన జీఓను కూడా ఎమ్మెల్యే కోనప్పకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్‌అలీ, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కుమురంభీం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ సిర్పూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మెల్సీ దండె విఠల్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి అటవీ ప్రాంతాల్లో పర్యటించానని.. అనేక దశాబ్దాలుగా ఇక్కడి గిరిజనులు మానవాటే.. మావరాజ్(మాఊళ్లో..మారాజ్యం) నినాదంతో పోరాటం చేసినా సాధ్యం కాలేదని తెలిపారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత 4వేల గూడేలు, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో ఇది సాధ్యమైందని చెప్పారు.

తమిళనాడు గవర్నర్‌ను తొలగించండి

(మొదటిపేజీ తరువాయి)

దిగుతున్నారని, తాజాగా ఒక మంత్రిని తొలగించిన దారుణమైన చర్య రవి రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవిని నిర్వహించడానికి తగినవాడు కాదని స్పష్టంగా తెలియజేస్తుందని పొలిట్ బ్యూరో తన ప్రకటనలో పేర్కొంది. రవిని తక్షణమే భారత రాష్ట్రపతి రీకాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది.

గ్రూప్-3 పోస్టులు 1,388

- అదనంగా 13 పోస్టులు : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -3లో అదనంగా మరో 13 పోస్టులు కలిశాయి. దీంతో గ్రూప్-3 పోస్టులు 1,388కు పెరిగాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా 13 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కలుపుతున్నట్టు వివరించారు. గ్రూప్-3 పోస్టులకు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసిన విషయం తెలిసిందే.

హృదయవిదారకం
మణిపూర్‌లో పరిస్థితులపై రాహుల్

- రెండో రోజూ రాష్ట్రంలో పర్యటన
- బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేత

ఇంఫాల్ : జాతి హింసతో అట్టుడికిన మణిపూర్‌లో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ రెండో రోజూ పర్యటించారు. హింసతో ప్రభావితమైన ప్రజలను తాను కలిసిన తర్వాత అక్కడి పరిస్థితి గుండెను కలచివేసిందని అన్నారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన పోస్టు చేశారు. "మణిపూర్‌లో హింస కారణంగా తమ ప్రియమైనవారిని, ఇండ్లను కోల్పోయిన బాధితుల వేదన వినటం, వారి పరిస్థితిని చూస్తే హృదయవిదారకంగా ఉన్నది. నేను కలిసిన ప్రతి ఒక్క సోదరుడు, సోదరి, చిన్నారి ముఖంలో సాయం కోసం ఏడుపు కనిపించింది" అని రాహుల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతికి ఆయన పిలుపునిచ్చారు. " మన ప్రజల జీవితాలు, జీవనోపాధికి భద్రత కల్పించటం కోసం మణిపూర్‌నకు ఇప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం శాంతి. ఆ లక్ష్యం దిశగా మన ప్రయత్నాలన్నీ ఏకం కావాలి" అని రాహుల్ తన పోస్టులో వివరించారు.

శుక్రవారం బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరాంగ్‌లో గల రెండు సహాయ శిబిరాలను రాహుల్ సందర్శించారు. ఈ రెండు శిబిరాల్లో దాదాపు వెయ్యి మంది ప్రజలు ఆశ్రయం పొందుతున్నారు. ఇంఫాల్ నుంచి మోయిరాంగ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న రాహుల్.. బాధిత ప్రజలను కలిసి వారి బాధను విన్నారు. రాహుల్ తన పర్యటనలో మణిపూర్ సివిల్ సొసైటీ సంస్థల సభ్యులను కలిసి వారి సమస్యలను విన్నారు. కోఆర్డినేషన్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటీగ్రిటీ, యునైటెడ్ నాగా కౌన్సిల్ ప్రతినిధులు, షెడ్యూల్ ట్రైబ్ డిమాండ్ కమిటీ, జేఎన్‌యూ ప్రొఫెసర్ బిమోల్ ఎ వంటి ముఖ్య నాయకులను రాహుల్ కలిశారు. రాహుల్ పర్యటనలో ఆయనతో పాటు మణిపూర్ మాజీ సీఎం ఓక్రమ్ ఇబోబి సింగ్, పార్టీ జనరల్ సెక్రెటరీ(ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షులు కెశం మేఘచంద్ర, ఇతర నాయకులు ఉన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మణిపూర్‌కు గురువారం చేరుకున్న రాహుల్.. అల్లర్లకు కేంద్ర స్థానమైన చురాచాంద్‌పూర్‌నకు తన వాహనశ్రేణితో వెళ్లడానికి యత్నించిన విషయం విదితమే. అయితే, బిష్ణుపూర్ ప్రాంతంలో ఆయన కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకోవటం.. అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనటం.. ఆ తర్వాత రాహుల్ ఇంఫాల్‌కు తిరిగి వచ్చి అక్కడి నుంచి ప్రభుత్వం కల్పించిన హెలికాప్టర్‌లో చురాచాంద్‌పూర్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అక్కడ సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్న ప్రజలతో రాహుల్ కలిసి మాట్లాడారు.

కలిసే ముందుకెళ్తాం...

(మొదటిపేజీ తరువాయి)

జాన్‌వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, కలవేణి శంకర్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊహాగానాలపై నిర్ణయం తీసుకోలేం : తమ్మినేని

అనంతరం మీడియాతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పొత్తులపై రకరకాల వార్తలు మీడియాలో వచ్చాయని చెప్పారు. బీఆర్‌ఎస్‌తో కమ్యూనిస్టులు ఇటీవల దూరమయ్యారని, కాంగ్రెస్‌తో జతకడతారంటూ ప్రచారం జరిగిందన్నారు. అవి పూర్తిగా నిరాధార ఆరోపణలని, దాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో పొత్తులు రాజకీయ విధానాల ప్రాతిపదికన ఉంటాయి తప్ప ఓట్లు, సీట్ల ప్రాతిపదిక కాదన్నారు. అఖిల భారత స్థాయిలో బీజేపీని ఓడించడమే తమ రాజకీయ విధానమని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగానే రాష్ట్రంలోనూ ఆ విధానమే ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్‌తో తమ మైత్రి ఆ ప్రాతిపదికనే ఏర్పడిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని వివరించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉండడం, ఓట్లు చీలకుండా ఉండేందుకే మునుగోడులో బీఆర్‌ఎస్‌తో స్నేహంగా ఉన్నామని చెప్పారు. మద్దతివ్వాలంటూ కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందని గుర్తు చేశారు. కానీ బీజేపీని ఓడించే శక్తి బీఆర్‌ఎస్‌కు ఉందని అన్ని కమిటీల్లో చర్చించి నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ తర్వాత ఖమ్మం సభలో, ఇతర సభల్లో వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసే ఉంటామని సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. బీజేపీని కేంద్రంలో గద్దెదించేదాకా విశ్రమించేది లేదంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అయితే బీజేపీకి బీఆర్‌ఎస్ బీటీం అంటూ ఊహాగానాలొచ్చాయని, అవి ఆధారాల్లేనివని చెప్పారు. కేంద్ర మంత్రులను కలవడం, కవిత కేసు వంటి విషయాలపై కేటీఆర్, కేసీఆర్ బహిరంగంగా ప్రకటించారని అన్నారు. అయితే ఊహాగానాల మీద ఆధారపడి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేశారు. బీజేపీ వ్యతిరేక శక్తులను ఐక్యం చేయడమే తమ పని అని చెప్పారు. అందులో సీఎం కేసీఆర్ ముఖ్యమైన శక్తి అని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధానం కొనసాగుతుందన్నారు. సీట్ల పంపకం ఉంటుందా? ఎన్ని సీట్లు కోరుకుంటున్నాం, తక్కువ సీట్లకు అంగీకరిస్తారా?, ఇది అవమానకరరంటూ వస్తున్న వార్తలపై తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అయితే సీట్ల పొత్తు ఉండాలనేది ఏం లేదన్నారు. తమకు బలమున్న నియోజకవర్గాల్లో కేంద్రీకరించి పనిచేస్తున్నామని, ప్రజలను సన్నద్ధం చేస్తున్నామని వివరించారు. తాము అనుకున్న సీట్లు గెలవడానికి ఆలోచనలు చేస్తున్నామని అన్నారు.

బీఆర్‌ఎస్‌పై యూటర్న్ తీసుకోలేదు : కూనంనేని

పార్టీలో చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నాక కార్యదర్శి ఏది పడితే అది మాట్లాడేది ఉండబోదని, ఆ నిర్ణయం మారబోదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. నిర్ణయం మారాలంటే కిందిస్థాయి నుంచి మళ్లీ చర్చించాల్సి ఉంటుందన్నారు. అయితే బీఆర్‌ఎస్‌పై యూటర్న్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులు అసెంబ్లీ, పార్లమెంటులో ఉండాలని అన్నారు. అనేక సమస్యలపై పోరాడుతున్నామని చెప్పారు. సీట్ల కోసం దిగజారాల్సిన అవసరం లేదన్నారు. అయితే రోజుకో పార్టీ మారే వారు తమను విమర్శిస్తున్నారని వివరించారు. కమ్యూనిస్టులను విమర్శించడమంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని అన్నారు. బీజేపీని నిలువరించడంలో కమ్యూనిస్టులు ప్రధాన భూమిక పోషించారని చెప్పారు. మునుగోడులో అదే చేశామని అన్నారు. అయితే అందరినీ కలుపుకుని పోవాల్సిన బాధ్యత సీఎం కేసీఆర్‌పైనే ఉందన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టాల్సిన బాధ్యత బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌పై ఎక్కువ ఉంటుందని అన్నారు. కేరళలో కాంగ్రెస్‌తోనే కమ్యూనిస్టులకు పోటీ ఉంటుందని, అయినా తమిళనాడులో కాంగ్రెస్, డీఎంకే, సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి ఉన్నాయని చెప్పారు. బీజేపీని ఓడించేందుకు కేసీఆర్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ అందరూ కలవాల్సిన అవసరముందన్నారు. అయితే తాము పిలుపు కోసం వేచిచూడం, సీట్ల కోసం వెంపర్లాడబోమని, బలమున్న నియోజకవర్గాల్లో తమపని తాము చేసుకుంటూ పోతామని స్పష్టం చేశారు. పోడు భూముల సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. నాలుగు లక్షల ఎకరాలకే హక్కు పత్రాలిస్తున్నామని చెప్పారు. సీఎం హామీ ఇచ్చినట్టుగా 11 లక్షల ఎకరాలకు హక్కుపత్రాలివ్వాలని, గిరిజనేతరులకూ పోడు భూములు ఇవ్వాల్సిన అవసరముందని వివరించారు. ఈ అంశంపై ఓ కార్యక్రమ చేపడతామని, పత్రాలు రానివారు, పేర్లు గల్లంతైన వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా

సమగ్ర తెలుగు దినపత్రిక



08 పేజీలు | శనివారం 01 జులై 2023 | www.navatelangana.com

ఊపిరి పోసే ప్రాణదాతలు

నేడు డాక్టర్స్‌డే..



02లో...

c m y k

కొంచెం కష్టమైనా.. నిత్యజీవితంలో చేసే పనులే ఫిజియోథెరపీ వ్యాయామాలైతే..

- డాక్టర్ సైదులు(ఫిజియోథెరపిస్ట్) గారి సలహాలు

నవతెలంగాణ-నకిరేకల్

సాధారణంగా పక్షవాతంతో అవయవాలు చచ్చుపడ్డా లేదా ఇతరత్రా ఏదైనా ప్రమాదం కారణంగా అవయవాల్ని కొద్ది రోజులు పని చేయించ లేకపోతే.. అవి మళ్లీ నార్మల్‌గా పనిచేయడానికి ఫిజియోథెరపీ వ్యాయామాలు అవసరమవుతాయి. మునుపటిలా పనిచేయడానికి ఉపకరిస్తాయి, కాబట్టి కొన్ని సందర్భాల్లో వీటినే రీహబిలిటేషన్ వ్యాయామాలని కూడా అంటారు. వ్యాయామం అనగానే ఏదో శ్రమతో కూడిన పని అని ఎలాగోలా తప్పించుకుంటే బెటర్ అని అనిపించే వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉంది. చాలా సందర్భాల్లో కంప్యూటర్ సహాయంతోనూ లేదా రోబోటిక్ సహాయంతోను వినోదాత్మకంగా తీర్చిదిద్దిన వ్యాయామాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఈ కంప్యూటర్ లేదా రోబోటిక్ పద్ధతుల కంటే మనం రోజు చేసే పనులనే ఫిజియోథెరపీ వ్యాయామ పద్ధతులుగా తీర్చిదిద్దడమే మంచిదని,అవే ఎక్కువ మేలు చేస్తాయి అంటున్నారు.. మన నకిరేకల్ లోని సురక్ష ఫిజియోథెరపీ డాక్టర్ దోమల సైదులు.

ఫిజియోథెరపీ వ్యాయామాలు అనగానే పక్షవాతంలాంటి స్ట్రోక్ కి గురై కోలుకునే ఏ కొందరికి మాత్రమే పరిమితమైనవి అనే భావన చాలా మందిలో ఉంది.కానీ మన మొత్తం దేశ జనాభాలో... ఆ మాటకొస్తే ప్రపంచ జనాభాలోని 15% మందికి ఫిజియోథెరపీ అవసరం అనేది డబ్ల్యూహెచ్ఓ అంచనా. పక్షవాతం వచ్చిన వారే కాదు, ప్రమాదాలకు లోనై మళ్ళీ కోలుకునే క్రమంలో తమ అవయవాలను మునుపటిలా కదిలించడానికి, కొన్ని జబ్బులతో చాలాకాలం పాటు మంచం పట్టి... ఆ తర్వాత మళ్లీ తమ పనులు యధావిధిగా చేసుకోవాలనుకుంటున్న వారికి,మోకాళ్ళ కీలు మార్పిడి చికిత్సల తర్వాత మళ్లీ మునుపటిలా నడవాలని, జాగింగ్ చేయాలనుకునేవారు... ఇలా ప్రపంచమంతా కనీసం 100 కోట్ల మందికి రీ-హాబ్ అవసరం.లేటెస్ట్ సినిమా క్రీడలు బిజినెస్ వీడియోలు ఫ్యామిలీ ఫోటోలు ట్రెండింగ్ అన్వేషిస్తుంటారం. ఉదాహరణకి కంప్యూటర్ స్క్రీన్ మీద చుక్కల్ని వరుసలో కలిపి ఒక ఆకృతి వచ్చేలా చేయడం. లేదా ఏదో ఓ టాస్క్ ని నిర్ణీత/నిర్దేశిత పద్ధతుల్లో పూర్తి చేయడం వంటివి.ఒక రకంగా చెప్పాలంటే చిన్నపిల్లలు కంప్యూటర్ గేమ్స్ ఆడి విజయం సాధించినప్పటి థ్రిల్ పొందేలా ఈ కంప్యూటర్ లేదా రోబోటిక్ ఆధారిత ఫిజియో గేమ్స్ పద్ధతులు ఉంటాయి. ఇవి కూడా చాలా వరకు మేలే చేస్తాయి..



కంప్యూటర్ రోబోటిక్ వ్యాయామాల్లో పరిమితులు

అయితే వాటిలో కొన్ని పరిమితులు ఉండేందుకు అవకాశం ఉంది. 2008లో దాదాపు 330 మందిపై జరిగిన ఓ అధ్యయనంలో ఈ సంగతి రుజువు అయింది. ఏ వ్యాయామ రీతిలోనైనా.. భారం ఎక్కువగా పడుతూ, తక్కువ రిపిటిషన్లతో సమకూరే వ్యాయామం కంటే తక్కువ భారం పడుతూ.. ఎక్కువ రిపిటేషన్లతో సమకూరే వ్యాయామంలోనే కండరానికి ఎక్కువ సామర్థ్యం అలవడుతుంది. ఇలా బరువును క్రమంగా పెంచుకుంటూ, దానికి అనుగుణంగానే రేపిటేషన్లను పెంచుతూ పోవడం వల్లనే ప్రయోజనం ఎక్కువ అని అనేక అధ్యయనాలు నిరూపించాయి.

అధిగమించడం ఇలా..

పైన పేర్కొన్న అధ్యయనం ప్రకారం ఆ పరిమితుల్ని అధిగమించేందుకు కొన్ని దేశీయ పద్ధతులతో వ్యాయామ రీతుల్ని మన నిపుణులు అభివృద్ధి చేశారు.మనం రోజు చేసే పాత పనులనే వ్యాయామ రీతులుగా సరికొత్తగా రూపొందించారు. రోబోటిక్ రిహాబ్ ప్రక్రియల్లో కంప్యూటర్ ఆధారంగా కొన్ని డిజైన్లు వచ్చేలా చుక్కల్ని కలపడం,రోబోటిక్ కదలికలతో కండరం బలం పెంచుకున్నా కదలికల నైపుణ్యం తగ్గడం వల్ల పొనగురాల్సిన ప్రయోజనం అందదు.కానీ రోజువారి పనులతో రూపొందించిన పద్ధతులతో చచ్చుబడ్డ కండరానికి బలము నైపుణ్యము కూడా పెరుగుతాయి.

ప్రయోజనం ఎక్కువ స్వావలంబన సహజమే

ఇలాంటి దేశీయ పద్ధతులతో ఓ ప్రయోజనము కూడా ఉంది. కంప్యూటర్ పై ఆటలు చిన్నతనంలో ఆసక్తిగా ఉండవచ్చు, కానీ స్ట్రోక్ లాంటివి మధ్య వయసు దాటాకే వస్తుంటాయి. అందువల్ల ఆ వయసులో కంప్యూటర్ పై రొటీన్ సీక్వెన్సింగ్ పనులు బోర్ గా అనిపించవచ్చు.
కానీ రోజువారి పనులు చేస్తుండటం వాటిలో రోజురోజుకు మెరుగుదల కనిపించడంతో పేషెంట్లకు ఆత్మస్థైర్యం పెరుగుతుంది. పైగా అవి అటు తర్వాత కూడా వారి రోజువారి జీవితంలో చేసుకోవాల్సిన పనులు కావడంతో స్వావలంబన,ఎవరిపైన ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకోగలమన్న ఆత్మవిశ్వాసము ఉంటుంది.

రోజువారి పద్ధతులలో కొన్ని..

రోటీలు చేయడం ద్వారా..

చచ్చుబడ్డ కండరాల సహాయంతోనే రోటీలు చేసే ప్రక్రియ కొనసాగుతుంది. రొట్టెలు చేయడంలో అప్పడాల కర్రతో రొట్టెల్ని గుండ్రంగా వచ్చేలా చేయడం. ఇందులో చేతివేళ్లన్నింటితో పాటు ముంజేతి కండరాలు, మోచేతి కీలు వంటి వాటికీ వ్యాయామం సమకూరుతుంది.

కూరగాయలు తరగడం ద్వారా..

పూర్తిగా నైపుణ్యంతో కాకపోయినా.. వీలైనంత మేరకు కూరగాయలు తరిగేలా చేయిస్తారు. దాంతో బొటనవేలుతో పాటు, కత్తి చుట్టూ మిగతా వేళ్ళ గ్రిప్ పెరుగుతుంది.చేయి,ముంజేతి,మోచేతి కండరాలతో పాటు మణికట్టు ఎముకల కదలికలతో చేతికి కావలసిన రీ-హ్యాబ్ వ్యాయామం సమకూరుతుంది.ఇది క్రమంగా బలము కూడా పెంచుతుంది. నైపుణ్యాలను సైతం పెరిగేలా చేస్తుంది.

చీర కుచ్చుల కదలికల ద్వారా...

మహిళల్లో అయితే వారు రి-హాబ్ కార్యక్రమంలో ఉన్నప్పుడు నైటీ మీదే చీర కట్టుకునేలా ప్రోత్సహించడం. ఈ ప్రక్రియలో చీర కుచ్చీలను అల్లుకునేలా మాటిమాటికి చేతులు కదిలించేలా చేస్తారు. స్ట్రోక్ తో చేతుల్లోని,వేళ్లలో నరాల కేంద్రం దెబ్బతిన్న వారిలో ఈ వ్యాయామ రీతి వల్ల అతి సున్నితమైన వేలి కండరాలు, వేళ్ళకు సప్లై నరాల్లో కదలికలని క్రమంగా నింపేలా చూస్తారు.

తోట పనుల ద్వారా..

మనం తోట పని చేసేటప్పుడు గడ్డపారతో తవ్వడం, పారాలాంటి పరికరాలతో మట్టిని నిర్దేశిత రీతిలో పోగు పడేలా చేయడం. కింద పడ్డ ఆకుల్ని కాళ్లతో ఒక పక్కకు తోయడం.. ఇవన్నీ పూర్తిస్థాయిలో కాకపోయినా.. ఆ పనుల్లో కాళ్లు చేతులతో ఎలాంటి కదలికలు అవసరమో అవే జరిగేలా చూస్తారు.ఇక్కడ నైపుణ్యానికి తావు లేకుండా తొలిత ఆసక్తిగా తోట పనిలో పాలుపంచుకునేలా చేస్తుంటారు. క్రమక్రమంగా ఆయా అవయవాలకు బలం సమకూరడమే కాకుండా..

నైపున్యమూ పెరుగుతుంది..


వీళ్లే కాదు గుండెపోటు వచ్చాక కూడా వ్యాయామాలు అవసరం.కానీ అవి గుండెపై ఏమాత్రం భారం మోపకుండా ఉండేంత సున్నితంగా ఉంటూనే..శరీరానికి తగినంత పని చెప్పేంత శ్రమతో ఉండాలి.ఈ సున్నితమైన బ్యాలెన్స్ పాటించేలా వ్యాయామాలు రూపొందించడం, చేయించడం "ఫిజియోథెరపీ"డాక్టర్ల పని. వాటిని సైంటిఫిక్ గా రూపొందించడం ఎంతో కీలకం.

ఊపిరి పోసే ప్రాణదాతలు

- ఊపిరి పోసే ప్రాణదాతలు
- నేడు డాక్టర్స్‌డే..

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ప్రతి ఏటా జుల్కై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం



ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తుచేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది. మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జుల్కై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జుల్కై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909%--%11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో

డాక్టర్ బిసి రాయ్

1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922%--%28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు.

1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జుల్కై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్‌డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.



కంప్యూటర్ ముందు పనిచేస్తుంటే త్వరగా అలసిపోతున్నారా.? దానికి కారణమేంటో తెలుసా?

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మారుతోన్న కాలానికి అనుగుణంగా పనితీరులో కూడా మార్పులు కూడా వచ్చాయి. ఒకప్పుడు పనితీరుకు ఇప్పటి పనితీరుకు పూర్తిగా మార్పులు వచ్చాయి. ఇప్పుడు...మారుతోన్న కాలానికి అనుగుణంగా పనితీరులో కూడా మార్పులు కూడా వచ్చాయి. ఒకప్పుడు పనితీరుకు ఇప్పటి పనితీరుకు పూర్తిగా మార్పులు వచ్చాయి. ఇప్పుడు ఏసీలో కంప్యూటర్ ముందు కూర్చొని పనులు చేస్తున్నారు. చెమట కూడా చిందకుండా రూ. లక్షల్లో సంపాదిస్తున్నారు. అయితే శారీరక శ్రమ లేకుండా చేసే ఈ పనివల్ల కలిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావనే విషయం తెలిసిందే. కంప్యూటర్ ముందు గంటల తరబడి కూర్చునే వారిలో పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఇప్పటికే నిపుణులు తేల్చిచెప్పారు. ఇదిలా ఉంటో శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చొని పనిచేస్తే దీర్ఘకాలంలో సమస్యలు వస్తాయనే విషయం తెలిసిందే. అయితే కొందరిలో కంప్యూటర్ ముందు కూర్చున్న కొద్దిసేపటికే అలసిపోయిన భావన కలుగుతుంది. దీనికి గల కారణం విషయమై పరిశోధకులు తాజాగా ఓ విశ్లేషణను వివరించారు. కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం ఒకే విధంగా కూర్చుంటే.. అది స్టాటిక్ లోడింగ్ అనే పరిస్థితికి దారి తీస్తుందని పరిశోధకులు తెలిపారు. కొందరిలో ఇది కేవలం అరగంటకే మొదలువుందని, దీనివల్ల రక్తప్రసరణ 20 శాతం మందగిస్తుందని పరిశోధనల్లో తేలింది. అంతేకాకుండా వారు శ్వాస తీసుకునే విధానంలోనూ మార్పులు వస్తాయని దీనివల్ల ఆక్సిజన్ తగ్గడంతో కొద్దిసేపటికే అలసిపోయిన భావన కలుగుతుంది అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందుకే దీర్ఘకాలంపాటు కంప్యూటర్‌పై పనిచేయాల్సిన వారు కొద్ది కొద్ది సేపటికోసారి లేచి కాసేపు తిరగాలని సూచిస్తున్నారు.

ఎలక్ట్రోపతి వైద్యానికి పెరుగుతున్న ఆదరణ

- ఎలక్ట్రో హోమియోపతి వైద్యులు కే. సత్యనారాయణగౌడ్

నవతెలంగాణ-నకిరేకల్

ఆధునిక వైద్య విధానాలలో ఆయుర్వేదం, హోమియోపతి, అల్లోపతి ప్రాచుర్యంలో ఉన్నాయి. అయితే ఎలక్ట్రో హోమియోపతి అనబడే ఎలక్ట్రోపతి వైద్య విధానానికి కూడా క్రమేపి ప్రజాదరణ పెరుగుతుంది. ఎలక్ట్రోపతి వైద్య విధానం 1865 సంవత్సరంలో కౌంట్ సీజర్ మేటి కనుగొన్నారు. ఈయన జనవరి 11, 18 సంవత్సరంలో గులాబ్జా పట్టణంలో ఒక ఉన్నత రైతు కుటుంబంలో జన్మించాడు. ఇతని విద్యాభ్యాసం అంతా ఫాలో కోస్టల్‌లో పూర్తయింది. ఇతను కొంతకాలం లెఫ్టనెంటు కల్నల్‌గా, మెజిస్ట్రేట్‌గా, పార్లమెంటు మెంబర్‌గా పనిచేశారు. ఆయనకు ఎంతో ఇష్టమైన వైద్యశాస్త్రంపై దృష్టి మళ్లించి అన్ని రకాల వైద్య విధానాలను అధ్యయనం చేసి ప్రతి దానిలోనూ ఏదో ఒక లోపం ఉన్నదని తెలుసుకున్నారు. చివరికి ప్రముఖ ఫార్మతాలజీ సైంటిస్ట్ అయినా పారా సెల్సస్ సూత్రాల పట్ల ఆకర్షితుడై వాటిపై అధ్యయనం చేశాడు. ఈ సిద్ధాంతం సూత్రాల ఆధారంగానే హనీమన్ హోమియోపతి కనుగొన్నాడు. కౌంట్ సీజర్ మేటి హోమియోలో కూడా కొన్ని లోటుపాట్లను కనుగొన్నాడు. రోగాన్ని నివారించడం కాదు రోగం రావడానికి గల కారణాన్ని నిరోధించాలని అనుకున్నాడు. అందుకు అధ్యయనం చేసి ఒక వైద్య విధానాన్ని కనుగొన్నాడు. దానికి 1865లో ఎలక్ట్రో హోమియోపతి ఎలక్ట్రోపతి అని నామకరణం చేశాడు. ఇతని జీవితకాలంలో 90 రకాల ఔషధ మొక్కలతో 38 రకాల మందులను తయారు చేశారు. ఈ వైద్య విధానం ద్వారా కొన్ని వేల మందికి చికిత్స చేసి సీజర్ రోగ విముక్తుల్ని చేశాడు. అందుకుగాను ఇటలీ ప్రభుత్వం 1869 లో మేటి అను గొప్ప బిరుదుతో సత్కరించింది. ఇతనికి పరిశోధనలు చేసుకోవడానికి అవకాశం కూడా కల్పించింది. చీఫ్ మెడికల్ ఆఫీసర్, మెంబర్ ఆఫ్ బోలోజ్ఞ అయినా డాక్టర్ పస్క్యూసీ కూడా డాక్టర్.మేటిని అభినందించారు. కొంతకాలానికి అందరూ డాక్టర్లు ఈ ఎలక్ట్రోపతి మందులను వాడటం ప్రారంభించారు. అన్ని రకాల దీర్ఘకాలిక, తాత్కాలిక వ్యాధులను నివారించుకోగలిగారు. వారిలో డాక్టర్ ఫాదర్ ముల్లర్, డాక్టర్ జే.ఎల్టన్ కూడా ఉన్నారు. 1895లో డాక్టర్ ఫాదర్ బుల్లర్‌చే దక్షిణ భారతంలో మాగ్లర్ సిటీలో ఎలక్ట్రోపతి హాస్పిటల్ కూడా నిర్మించబడింది. అక్కడ ఇప్పటికీ డాక్టర్ కౌంట్ సీజర్ మేటి విగ్రహం కూడా ఉంది. ఈ విధానం కోసం 25 సంవత్సరాలు కృషి చేసి ఎన్నో అద్భుతాలు సృష్టించి ప్రపంచం గర్వించదగ్గ గుర్తించుకోదగ్గ వైద్య విధానాన్ని కానుకగా అందించి చివరకు 1896లో అందరి గుండెల్లో అమరుడైనాడు.



కాంప్లెక్స్, కాంప్లెక్షిస్ క్యూరియర్ అనునవి ముఖ్య సూత్రాలు అంటే మిశ్రమ మిశ్రమంతో చేసే చికిత్స అని అర్థం. దీని ముఖ్య విధానం శరీరంలోని రక్తమును శుద్ధి చేసి సోషరస గ్రంధులపై పని చేయుట (ఎప్పుడైతే రక్తము శుద్ధి అవుతుందో అప్పుడు మనిషి ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క) మరో మూడు విషయాలపై కూడా ఆధారపడి పని చేస్తుంది.

అవి ఒడి ఫోర్స్

టెంపర్మెంట్స్ ా ఆఫ్ పొలారిటీ

ఓడిఫోర్స్ అనగా అత్యంత ప్రాణాధార శక్తిని కలిగించున్నది. ఔషధ మొక్కలు, చెట్లు, పూలు, బెరడు, వేర్లు మొదలగు పకృతిసిద్ధ మైన వాటిలో ప్రాణాదార శక్తి నష్టపోకుండా చేసేదే ఓడిఫోర్స్ దీనివల్ల మానవుని జీవిత కాలాన్ని పెంచవచ్చు.

టెంపర్మెంట్స్ : వ్యాధులను నిర్ధారించి చికిత్స చేయడం

లా ఆఫ్ పులారిటీ : శరీర నిర్మాణం ప్రకృతి సిద్ధంగా ఉండటం, ఎలక్ట్రిసిటీ అనేది కూరగాయల సమ్మేళనమే. మానవుని శరీరం ఆరోగ్యవంతంగా ఉండటానికి ముఖ్యమైనవి, ప్రాణాధారమైనవి. రక్తం, మినరల్స్. వీటిలో ఎలాంటి మార్పులు సంభవించిన హెచ్చుతగ్గులు జరిగిన మనిషి వ్యాధిగ్రస్తుడు అవ్వడానికి అవకాశం ఉంది. కావున మానవుని శరీరానికి కావాల్సిన రక్తము మరియు సోషరశమను విషపూరిత మొక్కల ద్వారా వాటిని విషరహితం చేసిన అనంతరం తయారు చేసిన ఎలక్ట్రోపతి మందుల ద్వారా లభింపజేసి వాటిని ఆనుపాకం ద్వారా 60 రకాల మందులను తయారు చేశారు.

ఎలక్ట్రోపతి అంటే ఎలక్ట్రానిక్ పరికరాలతో చేసే వైద్యం అని చాలామంది అపోహ పడుతున్నారు. కానీ వాస్తవానికి అది కాదు విద్యుత్ మానవ శరీరంలో ఏ విధంగా ప్రవహిస్తుందో అలాగే ఈ మందు కూడా అంత వేగంగా పనిచేస్తుందని అర్థం. దీనివల్ల ఎలాంటి రియాక్షన్ గాని, సైడ్ ఎఫెక్టులు గాని లేకుండా కేవలం రోగాన్ని మాత్రమే కాకుండా రోగం రావడానికి గల కారణాన్ని సైతం తొలగిస్తుంది. అందువల్లనే ఎలాంటి దీర్ఘకాలిక, తాత్కాలిక వ్యాధులు ఉన్న అతి తక్కువ కాలంలో తగ్గిపోతున్నాయి. ఈ వైద్య విధానం ప్రపంచంలో అన్ని దేశాలలోనూ చక్కగా అమల్లో ఉంది. మనదేశంలో కూడా 1920 నుండి అమలు చేస్తున్నారు. అద్భుత వైద్య విధానం గా బహుళ ప్రాచుర్యం పొందుతున్న ఎలక్ట్రో పతి వైద్య విధానం ద్వారా అన్నీ దీర్ఘ కాలిక వ్యాధులకు ఎలాంటి రియాక్షన్, సైడ్ ఎఫెక్టులేని ఈ వైద్య విధానంలోని ఔషధాల ద్వారా సత్వరమే మార్పు కనబడి కొద్ది కాలంలోనే పూర్తిగా నయం అవుతున్నాయి. పక్షవాతం, బోదకాలు, సోరియాసిస్, అన్ని రకాల చర్మ, శ్రీల గర్భకోశ వ్యాధులు, బొల్లి మూల వ్యాధులు, బిపి, షుగర్, థైరాయిడ్, అధిక బరువు, పిట్స్, సంతానము లేని వారికి అన్ని రకముల స్త్రీల గర్భకోశ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, అల్సర్, ఉబ్బసం, రేచీకటి, రక్తహీనత, నరాల బలహీనత, లైంగిక సంబంధిత సమస్యలు, కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, స్పాండిలైసిస్ మరియు అన్ని దీర్రకాలిక వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడుతుంది. ఈ వైద్య విధానంలో ఎటువంటి పద్యం లేదు. ఎలక్ట్రోపతి వైద్య విధానంలో 60 రకాలైన ఔషధాలు ఉన్నాయి. వాటిలో ఐదు రకాలైన ఎలక్ట్రాసిటీస్ ఉంటాయి. వీటిని 114 రక రకాల నూనెలకు సంబంధించిన మొక్కల నుండి తయారు చేయటం జరుగుతుంది. ఈ వైద్య విధానంలో ఔషధాలు 12 విభాగాలుగా ఉంటాయి. ఈ ఔషధములు గ్యోబ్యుల్ ఇంజక్షన్స్ లిక్విడ్ ఆయింట్మెంట్ రూపంలో వాడబడుతున్నాయి. ఈ ఔషధములు అతి తక్కువ ఖరీదు కలిగి ఉండుట వలన సామాన్య మానవునికి అందుబాటులో ఉన్న వైద్య విధానమని చెప్పవచ్చు.

దంత సమస్యలు... జాగ్రత్తలు

- దంత నొప్పిని అశ్రద్ధ చేయొద్దు
- అందుబాటులోకి అధునాతన సేవలు
- డాక్టర్ మంచాల నవీన్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

శరీర ఆరోగ్యానికి ముఖద్వారం నోరే. ఆహారాన్ని తినేటప్పుడు, రకరకాల పానీయాలను తాగేటప్పుడు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల వాటి ప్రభావం దంతాలపై పడుతుంటుంది. దీంతో దంతాల సమస్యల వల్ల పళ్లల్లో తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఆ సమస్యలను అశ్రద్ధ చేయొద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని భువనగిరి పట్టణంలోని ప్రముఖ వాసవి దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ మంచాల నవీన్ కుమార్ తెలిపారు. నేడు దంత సమస్యల పరిష్కారం కోసం అధునాతన సేవలు నేడు అందుబాటులోకి వచ్చాయన్నారు.

ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు



ప్రశ్న : దంత సమస్యలు, ఎన్ని రకాలు?

అన్ని శరీరభాగాల మాదిరిగా దంతాలకు వచ్చే సమస్యలు అంతవేగంగా తగ్గవు. దంతాలు ఆరోగ్యంగా లేకుంటే అవి మరికొన్ని శారీరక అనారోగ్యాలకు కారణమవుతుంటాయి. దంత సమస్యలు నిత్య జీవితంలో తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తాయి. ప్రాణం పోతుందా..? అన్నంత బాధను కలిగిస్తాయి. ఈ సమస్యలు చాలా రకాలున్నాయి. అవి కొన్ని స్వల్పకాలికమైనవైతే, మరికొన్ని దీర్ఘకాలికమైనవి. వీటిలో కొన్ని తగిన పరిశుభ్రత పాటించక పోవడం వల్ల వస్తే.. మరికొన్ని దంత సంరక్షణలో నిర్లక్ష్యం వల్ల వస్తాయి. ఇంకొన్ని సమస్యలు ప్రమాదవశాత్తూ వస్తుంటాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వల్ల దంతాలు పసుపు రంగులోకి మారడం, చారలు వస్తాయి. పంటినొప్పితో పాటు దవడలు వాయడం, మాట్లాడడానికి, ఏమీ తినడానికి వీలుకాకపోవడం. విపరీతమైన నొప్పి, జ్వరం ఇతర సమస్యలూ చాలామందిలో ఎక్కువగా కన్పిస్తాయి.

ప్ర: తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా దంతాలను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోవడానికి మంచి పేస్టు వాడాలి. ఆహారం తీసుకున్న తర్వాత నోట్లో నీళ్లు పోసుకుని పుక్కిలించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేసుకోవాలి. చాలామంది నీరు అతి వేడి, అతి చల్లని నీరు త్రాగుతారు. మిఠాయిలను, ,చాక్లెట్లను అధికంగా దీని వల్ల దంతాలు పాడే పరిస్థితి ఉంటుంది. బ్యాక్టీరియా తొలగించి మీ శ్వాస తాజాగా ఉంచడానికి నాలుక ను శుభ్రం చేసుకోవాలి.

ప్ర:అధునాతన వైద్య చికిత్స లు ఉన్నాయా?

నేడు అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దంతాలను మెరిసేలా చేయడంలోనూ, చిగుళ్ల సమస్యలను నివారించడంలోనూ, సున్నిత దంతాలకు ఉపశమనం కల్గించడంలోనూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. నాటు వైద్యం చేసుకుని రిస్క్ పడొద్దు. రూట్ కెనాల్ లేజర్ ట్రీట్మెంట్, బ్లీచింగ్ లామినేటెడ్ లాంటి ఎన్నో సౌకర్యాలు వచ్చాయి. దంతాలు ఎత్తుగా ఉన్న లేక ముందుకు వచ్చిన పరీక్షల నిర్వహించి సర్జికల్ లేక ఇతర వైద్య సేవల ద్వారా సరి చేయవచ్చు. దంతాలు వరుస క్రమంలో సక్రమంగా లేకపోతే వాటిని తొలగించి స్మైల్ డిజైన్ చేయవచ్చు.

అత్యధునిక లేజర్ చికిత్స?

చాలా ఏళ్ల క్రితమే ఈ లేజర్ ట్రీట్‌మెంట్‌ను కనుగొన్నారు. లేజర్ డెంటిస్ట్రీ సన్నని, శక్తిమంతమైన కాంతి పుంజాన్ని విడుదల చేస్తుంది. ఈ కాంతి పుంజమే లేజర్ చికిత్సలో కీలకమైనది. సమస్య ఉన్నచోట చుట్టుపక్కల కణజాలాలకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్దిష్ట ప్రదేశంలో లేజర్ ద్వారా చికిత్స చేస్తారు. దేశంలోని ప్రధాన నగరాల్లో చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఎలాంటి మత్తుమందూ ఇవ్వకుండానే, చిగుళ్లకు ఎటువంటి కుట్లూ లేకుండానే చికిత్స అందించవచ్చు. ఇది రక్తస్రావాన్ని (బ్లీడింగ్) తగ్గిస్తుంది. బ్యాక్టీరియా సంబంధిత ఇన్ఫెక్షన్లను బాగా తగ్గిస్తుంది. గాయాలను త్వరగా మాన్పుతుంది. చల్లని పదార్థాలు, వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు దంతాలను జివ్వుమనిపించే టూత్ సెన్సిటివిటీకి లేజర్ డెంటిస్ట్రీ ద్వారా చికిత్సననిర్వహిస్తాం.



సాధారణప్రసవాలపై దృష్టి పెట్టాలి

- పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ -సూర్యాపేట

జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ కోటాచలం అన్నారు. డాక్టర్ డే సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'నవతెలంగాణ ప్రతినిధి'తో మాట్లాడారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాం. గతంలో వ్యాధులు ప్రబలిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నాం. ఇదిగాక ఫాగింగ్ స్ప్రే చేస్తున్నాం. అదేవిధంగా గతంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలిన గ్రామాలను గుర్తించాం. ఆయా ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.



పరిసర ప్రాంతాల పరిశుభ్రత పై తీసుకుంటున్న చర్యలు?

గ్రామాలలో గుంతలలో నీరులేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు స్ప్రే చేస్తున్నాం. లార్వా డెవలప్మెంట్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నాం. ఆశాలు, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు.

సాధారణ ప్రసవాల పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?.

మొదటి కాన్పు ఎక్కడైనా సాధారణ ప్రసవం అయ్యేలా ప్రతి ఒక్కరూ చూడాలి. ఇందువలన రెండవకాన్పు కూడా సాధారణ ప్రసవం అయ్యే అవకాశ%శీ% ఎక్కువశాతం ఉంటుంది. మహిళలలో రక్త శాతం తగ్గకుండా ఐరన్ మాత్రలు వాడే విధంగా ప్రోత్సహిస్తున్నాం. అవసరమైన వారికి ఐరన్ ఇంజక్షన్ లు పెట్టాలని సూచి%శీ%చారు. సుఖప్రసవం కోసం సాధారణ వ్యాయామాలు చేసే విధానాన్ని వివరించారు.

లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటాం.హాస్పిటల్ను సీజ్ చేస్తాం. ఆదేవిధంగా జరిమానా విధిస్తాం. ప్రస్తుతం జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం.

అసంక్రమిత వ్యాధుల పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్లపై దృష్టి పెట్టాం.రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్కు సంబంధించిన పరీక్షలు ప్రభుత్వ ఆస్పతుల్లో, ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నాం. క్షయ నిర్ధారణ పరీక్షలు అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది.

జిల్లాలో ఆరోగ్య శ్రీ సేవలు ఉన్నాయా?

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించాం. ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం దీని ద్వారా అందించడం జరుగుతుంది.

పల్లె దవాఖానలు ఉన్నాయా?

జిల్లాలో అన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వం ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు మరింతగా అందే విధంగా కృషి చేస్తున్నాం.

సమస్యాత్మక గ్రామాలు ఏమైనా గుర్తించారా?

ఇప్పటికే చిలుకూరు మండలంలోని బేతవోలు, ఆత్మకూరుఎస్ మండలంలోని కోటపాడు, రాయిపాడు తదితర ప్రాంతాలను గుర్తించాం. ఆ ప్రాంతాల్లో చర్యలు తీసుకుంటున్నాం.ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిధిలోని పీహెచ్సీ ని సంప్రదించాలి.

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు

- **గర్భిణులకు నవజాతి శిశువులకు ప్రత్యేకమైన వార్డులు**
- **కేసిఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు**
- **వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ మల్లికార్జునరావు**

నవ తెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి లోని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి గర్భిణీ స్త్రీలకు నవజాతి శిశువులకు ప్రత్యేక వార్డులు ఉండడంతో పాటు 24 గంటల పర్యవేక్షణతో వైద్యం అందిస్తున్నాము. ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణులకు, నవజాతి శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కె.సి.ఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రులలో , పీహెచ్‌సీ సెంటర్‌లలో గర్భిణీ స్త్రీల నమోదు నుండి బిడ్డకు జన్మనిచ్చి పూర్తి వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వరకు వారికి ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. మాతృ , శిశు మరణాల రేటును తగ్గించడానికి మరియు రాష్ట్రంలో సంస్థాగత డెలివరీలను ప్రోత్సహించడం కూడా ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం.

ప్ర : కే.సి.ఆర్ కిట్ లో ఉండే వస్తువులు?

తల్లి మరియు బిడ్డలకు ఉపయోగపడే సబ్బులు,బేబీ నూనె, బేబీ బెడ్, దోమ తెర, డ్రస్సులు, చీరలు, హ్యాండ్ బ్యాగ్, టవల్ మరియు నేప్కిన్లు, పౌడర్, డ్కైపర్, షాంపూ, కిడ్ కోసం బొమ్మలు ఉంటాయి. ప్రభుత్వ ఆసుపత్రి లో రెండు సార్లు పరీక్షలు చేసుకొన్న గర్భిణీ స్త్రీ కి మొదటి విడత గా రూ.3 వేలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన తరువాత రెండోవ విడత గా బాబు కి రూ. నాలుగు వేలు, పాప పుడితే రూ.5 వేలు, 3½ నెలల టీకా అనంతరం మూడవ విడత గా రూ. రెండు వేలు, 9 నెలల టీకా అనంతరం నాలుగోవ విడత గా రూ. మూడు వేలు, బాబు పుట్టిన వారికీ మొత్తం రూ.12వేలు, పాప పుట్టిన వారికీ మొత్తం రూ.13వేలు, నేరుగా వారి బ్యాంక్ ఖాతా లో జమచేయడం జరుగుతుంది.

ప్ర: గర్భిణులకు పోషక ఆహారం అందిస్తున్నారా?

గర్భిణుల్లో రక్తహీనతను తగ్గించి, మాతృ మరణాలను నివారించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. కిలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, కొలత కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ లు ఉంటాయి. బాబు పుట్టిన వారికీ మొత్తం రూ.12వేలు, పాప పుట్టిన వారికీ మొత్తం రూ.13 వేలు నేరుగా వారి బ్యాంక్ ఖాతా లో జమచేయడం జరుగుతుంది.



గర్భిణులకు పోషకా ఆహారం అందిస్తున్నారా?

జిల్లాలో గర్భిణీలో రక్తహీనతను తగ్గించి మాతృ మరణాలను నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వము కె.సి.ఆర్ న్యూట్రి కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. న్యూట్రీషన్ కిట్లలో కిలో న్యూట్రీషన్ మిక్స్, పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, కొలత కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్, అందిస్తున్నాము

పల్లె దవాఖాన ఎన్ని ఉన్నాయి?

పల్లెలో ప్రజల వద్దకే వైద్యం అందించుటకు జిల్లా లోని 143 ఆరోగ్య ఉప కేంద్రాలలో 99 ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖాన గా మార్పు చేసి 66 మంది వైద్యులను, 33 స్టాఫ్ నర్స్ లను ఎం ఎల్ హెచ్ పి లుగా నియామకం చేయడం జరిగింది. . పల్లె, బస్తి దవాఖానాలలో 105 రకాల మందులు,14 రకాల రోగ నిర్ధారణ పరిక్షలు చేయడం జరుగుతుంది.

కంటి వెలుగు కార్యక్రమం?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి "నివారించదగిన అంధత్వం లేని తెలంగాణ" చేయడానికి, "కంటి వెలుగు కార్యక్రమన్ని" ప్రజలందరికి సార్వత్రిక నేత్ర పరీక్షను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో రెండోవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 39 బృందాల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు 3,33,311 మంది లబ్దిదారులకి అటో రిఫ్రాక్టర్ మిషన్ ద్వారా కంటి పరీక్షలు చేయడం జరిగింది. 47,788 మంది లబ్దిదారులకి దగ్గరి చూపు కంటి అద్దాలు మరియు 33,082 మంది లబ్దిదారులకి దూరపు చూపు కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది.

మాతా శిశు సంరక్షణ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మాతా శిశు మరణాలను తగ్గించడానికి ప్రభుత్వం సంరక్షణ పథకాలు తీసుకుంది జిల్లాలో వారికి ప్రత్యేకమైన వార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 63,982 ప్రసవాలు కాగా అందులో 36,503 (58%) ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగాయి ఇందులో 25,428 ప్రసవాలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయి. 27,179 (42%) ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రి లో జరిగాయి ఇందులో 45,397 (71%) సి- సెక్షన్ ప్రసవాలు జరుగగా 18,285 (29%) నార్మల్ ప్రసవాలు జరిగాయి. 62,871 మంది శిశువులకు 100% వ్యాది నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది.

ప్ర: సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాము సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాము డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులు గతంలో ప్రబలిన గ్రామాలను గుర్తించాము ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము.

ప్ర: లింగ నిర్ధారణ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లాలో వైద్యశాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యశాలను సీజ్ చేస్తాము. జరిమానా విధించడంతోపాటు వైద్యులు పై చర్యలు తీసుకుంటాము. జిల్లాలో ఎప్పటికప్పుడు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాము.

రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలి

- **బాలింతలు పోషకాహారం తీసుకోవాలి**
- **వైద్యుల సూచనలు పాటించాలి**
- **సీనియర్ గైనకాలజీ డాక్టర్ పద్మజ**



మహిళలు ముఖ్యంగా బాలింతలు రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మజా తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యాధునిక వైద్య విధానాలను అందిస్తున్న డాక్టర్ పద్మజ సంతాన సాఫల్యకేంద్రం, హైదరాబాద్ నవ్య నర్సింగ్ హోమ్, భువనగిరి నిర్వాహకులు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజా దివాకర్ నవ తెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ-భువనగిరి

మీ వైద్యశాలలో లభించే సేవలు?

మా వైద్య కేంద్రాలలో మటేర్నిటీ, శాస్త్ర చికిత్సలు, సంతాన సాఫల్య వైద్య విధానాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. అండవాహికల్లో లోపాల నిర్ధారణకు హెచ్.ఎస్.జి పరీక్ష, లేపరోస్కోపిక్, స్టడీ హిస్టరీస్కోపీ, టీసా, పిసా విధానాలు అందుబాటులో ఉన్నాయి

గర్భిణులు ఎదుర్కొనే సమస్యలు ?

మానవ సమాజానికి మూలం మహిళ. జీవితంలో కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకుపోవడంలో మహిళ పాత్రకు వెలకట్టలేము. అలాంటి మహిళ నేటి ఆధునిక సమాజంలో రక్తహీనతతో బాధపడుతుంది. ప్రతి పదిమంది మహిళల్లో సుమారు ఎనిమిది మంది రక్త హీనతతో బాధ పడుతున్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని మహిళలు అధిక మంది మంచి పోషక ఆహారం తీసుకోక పోవడంతో రకరకాల ఆరోగ్య సమస్యలకు గురువుతున్నారు. ముఖ్యంగా గర్భ సంచి ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ సమస్యపై అవగాహన ఉంటే ముందే పసిగట్టవచ్చు. 10 ఏండ్లు నిండిన అమ్మాయిల నుండి పెళ్లి అయ్యే వరకు ఉన్న మహిళలకు హెచ్ పివి వ్యాక్సిన్ ఒకటి లేదా రెండు డోసులు వేసుకుంటే భవిష్యత్ లో గర్భ సంచి ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుంది. ప్రతి మహిళ 22 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు వచ్చే వరకు ప్రతి 6నెలలకు ప్యాప్సి యర్ టెస్ట్ చేయించుకోవాలి. దీనివలన క్యాన్సర్ దశలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికి టీనేజ్ ప్రెగ్నెన్సీ, అబార్షన్ లు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటివి మహిళల ప్రాణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. తెలిసి తెలియని వయసులో లైంగికంగా కలవడం వల్ల ఇలాంటి అవాంఛనీయ గర్భాలు వస్తాయని అన్నారు.

రక్తహీనత నివారణకు ఏ చర్యలు చేపట్టాలి?

మహిళల్లో రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలి. ఆడపిల్లలకు 3 సంవత్సరాల వయసు వచ్చినప్పటి నుండి ప్రతి రోజు అర లీటర్ పాలు, ఉడకబెట్టిన గుడ్డు అందించాలి. ఇక మహిళలు ఆకు కూరలు, పల్లిపట్టీలు, రాగి మురుకులు, పాలు, గుడ్లు, బెల్లం, మటన్, కర్జూమ్, కర్జూర పండ్లు వంటివి తినే ఆహారంలో ఉంచుకోవాలి. గైనకాలజి వైద్యుల సలహా మేరకు ఐరన్ ట్యాబ్లెట్లు, టానిక్ లను వాడాలి. ముఖ్యంగా రక్త హీనత ఉంటే అధిక నిద్ర, కళ్ళు తిరగడం, నీరసం, వంటి లక్షణాలు ఉంటాయి. రక్త హీనత తెలుసుకోవడానికి హేపీ టెస్టింగ్ – చేసుకోవాలి. తీసుకోవాలి. మహిళలు ఎదుర్కొంటున్నాసమస్యల్లో మరొకటి ఋతు క్రమ సమస్య. ఋతుక్రమం వచ్చినప్పుడు ప్యాడ్స్ ను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. లేదా ఇప్పుడు మార్కెట్ లోని మిన్సరి కప్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిని శుభ్రపరుచుకొని తిరిగి ఉపయోగించుకోవచ్చు. వీటి వలన పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

శిశువుకు మురుగు పాలు ఎప్పటినుండి పట్టించాలి?

పుట్టిన పసికందుకు మురుగుపాలు వైద్యుల సలహాతో వేంటనే పట్టించాలి. చాలామంది మహిళలు ప్రసవం అనంతరం మురుగు పాలు పుట్టిన శిశువు కు పట్టించకుండా ఉంటారు. ఇది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. బిడ్డ పుట్టిన నిమిషం లోపలే తల్లి రొమ్ము పట్టించి మురుగు పాలు పట్టించాలి. శిశువు ఆరు నెలల వచ్చే వరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహారం ఇవ్వొద్దు. తల్లి పాలు ఎంత తాగిస్తే అంత రోగనిరోధక శక్తి అభివృద్ధి అవుతుంది. గర్భిణీలు తమ కాన్పుల మధ్య కనీసం మూడు సంవత్సరాల గ్యాప్ ఉండే విధంగా చూసుకోవాలి.

డెంగ్యూ జ్వరం - కారణాలు, లక్షణాలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, మరియు రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం మరియు షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగ్యూ జ్వరం కారణంగా

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి.సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరుబీ బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది – కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి మరియు 10 రోజుల వరకు ఉంటాయి:ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు),తీవ్రమ్మైన తలనొప్పి,కళ్ళు వెనుక నొప్పి,తీవ్రమైన ఉమ్మడి , కండరాల నొప్పి,అలసట,వికారం,వాంతులు అవుతున్నాయి

అతిసారం

చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది,తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి),కొన్నిసార్లు, డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు తేలికపాటివి,ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. చిన్నపిల్లలు మరియు మునుపెన్నడూ ఇన్ఫెక్షన్ లేని వ్యక్తులు పెద్ద పిల్లలు మరియు పెద్దల కంటే తేలికపాటి కేసులను కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేయవచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు మరియు చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం మరియు రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరియు మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సింద్రోమ్ (DSS) అంటారు.బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు మరియు రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు మరియు లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గింది. ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం,మరణానికి కూడా దారితీస్తుంది.తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ప్రారంభమవుతాయి

సంకేతాలివే..

తీవ్రమైన కడుపు నొప్పి,తరచుగా వాంతులు,చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం,మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం,చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు,శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస),అలసిపోవడం

మీరు ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్లయితే. మీకు జ్వరం వచ్చినప్పుడు పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.తీవ్రమైన డెంగ్యూ జ్వరం అవయవాలు దెబ్బతినడం మరియు అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది. రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోతుంది, ఇది షాక్‌కు కూడా దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో, తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది.గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీలు డెలివరీ సమయంలో శిశువుకు వైరస్ను ప్రసారం చేయగలరు. అదనంగా, గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీల శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

సేవచేసే అదృష్టం అందరికీ రాదు



- **ప్రజల్లో అంతర్భాగమే డాక్టర్లు**
- **నల్లగొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. కొండలరావు**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రోగి ప్రాణ రక్షణ కోసం అనుక్షణం తాపత్రయపడుతూ అందుకోసం ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కొంటూ వారికి వైద్యాన్ని అందిస్తూ సేవలు చేస్తారు డాక్టర్లు. నేడు బిసి రాయ్ జయంతి.. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిమల్ కొండలరావుతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

ప్రస్తుత వానకాల సీజన్లో వచ్చే వ్యాధులు? వాటి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఈ కాలంలో వచ్చే జబ్బులను సీజనల్ డిసీజెస్ అంటాం. జూలై నుండి డిసెంబర్ వరకు వస్తూ ఉంటాయి. 1 నీటి ద్వారా వచ్చేవి. 2 క్రిమి కీటకాల వల్ల వచ్చేవి. డయేరియా, టైఫాయిడ్, జాండీస్, డైసెంట్రీ లు నీటి ద్వారా వస్తాయి. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గున్యా, క్రిమి కీటకాల వల్ల వస్తాయి. 2013లో రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ విజృంభించింది. అప్పటినుండి డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉంటు కట్టడి చేస్తున్నాం. ఆశ, ఏఎన్ఎం, సూపర్‌వైజర్, డాక్టర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమావేశం పెట్టి ఆదేశాలు జారీ చేశాం. కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఫ్రైడే ను డ్రైడే గా నిర్వహిస్తున్నాం. గ్రామ సర్పంచ్, డిపిఓ, పంచాయతీరాజ్, మున్సిపల్ సిబ్బందితో కలిసి సమావేశాలు పెట్టి వ్యాధుల నివారణకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి పీహెచ్‌సీలలో పరీక్షా కిట్లు అందుబాటులో ఉన్నాయి. పరీక్షలు చేసి అక్కడే మందులు అందజేస్తాం. సీరియస్ గా ఉంటే తెలంగాణ హబ్ రెడీగా ఉంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటు చేస్తాం. ఒక మెడికల్ ఆఫీసర్, వెహికిల్ అందుబాటులో ఉంటుంది. అత్యవసరమైతే జిల్లా ఆసుపత్రికి తీసుకువస్తారు. జిల్లా కలెక్టర్ తో కలిసి త్వరలో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ప్రోగ్రాం పెట్టేది ఉంది. అది కూడా త్వరలోనే పెడతాం. సమావేశం అనంతరం ఎవరు ఏం చేయాలో కలెక్టర్ శాఖల వారీగా బాధ్యతలను అప్పగిస్తారు.

గతంలో ఎక్కువ వ్యాధులు ఏ ప్రాంతంలో వచ్చాయి? ఈసారి అక్కడ ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు?

గతంలో టైఫాయిడ్ కేసులు 2035 ఉంటే ప్రస్తుతం 1765 కు తగ్గింది. ఇక్కడైతే కేసులు ఎక్కువగా ఉంటాయో అక్కడి మెడికల్ ఆఫీసర్‌ను, సూపర్వైజర్లను హెచ్చరిస్తున్నాం. గతంలో తిప్పర్తి మండలంలో కేసులు ఎక్కువగా నమోదయినట్లు వచ్చింది. ప్రైవేటు డాక్టర్లు సరిగా టెస్టులు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. టెస్టులు చేసి అర్థం కాకపోతే మా వద్దకు పంపిస్తే మేమే నిర్ధారించి పాజిటివ్ అయితే మందులు అందజేస్తాం.

పల్లె, బస్తీ దవఖానాల ఏర్పాటు గురించి వివరించండి?

నల్లగొండ జిల్లాలో ఉన్న సబ్ సెంటర్ లను పల్లె దఖానాలుగా మార్చారు. జిల్లాలో 195 పల్లె దవకానాలు.. 7 బస్తీ దవకానాలు ఉన్నాయి. ఇక్కడ కూడా పీహెచ్సీలో ఉండే సేవలు అన్ని అందుబాటులో ఉంటాయి. డాక్టర్, స్టాఫ్ నర్స్ సంబంధిత సిబ్బంది ఉంటారు. అన్ని పరీక్షలు చేస్తారు. గ్రామీణ స్థాయిలో డీసెంట్రలైజేషన్ చేసి ఎక్కడికక్కడ ఒక సర్వీస్ ను రూట్ లెవల్ లోకి తీసుకువెళ్లాలనేదే తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశం.

ఆరోగ్య మహిళా వివరాలు?

గొప్ప కాన్సెప్ట్ తో తెలంగాణ ప్రభుత్వం జిల్లాలో 6 మహిళ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రతి మంగళవారం మహిళా వైద్యుల చేత 8 రకాల వైద్య సేవలను అందిస్తారు. బ్రెస్ట్ సమస్యలు, గొంతు, థైరాయిడ్, మానసిక జబ్బులు, కొలనోస్కోపి, ఎక్స్ రే, మ్యామోగ్రఫీ, స్కానింగ్ లు ఇలా ఎనిమిది రకాల వైద్య సేవలను అందిస్తారు. ఇప్పటివరకు 12 వేల మందికి పరీక్షలు చేసి మందులు అందించాం.

కంటి వెలుగు ద్వారా ఎంత మందికి లబ్ధి చేకూరింది?

కంటి వెలుగు కార్యక్రమంలో 8 లక్షల మందికి పరీక్షలు చేసి 1.98 లక్షల మందికి కళ్లద్దాలని ఇచ్చాం. 40 నుండి 50 వేల మందికి క్యాట్రాక్ట్ పరీక్షలు కూడా చేసాము. కంటి పరీక్షలకు సంబంధించి అత్యాధునిక ప్యాకో మిషను అందుబాటులో ఉంది. ఇటీవల ప్రారంభించారు. శుక్లాలు, మెల్లకన్ను ఆపరేషన్లు మన దగ్గరే చేస్తారు.

తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగాన్ని ఏ విధంగా బలోపేతం చేస్తుంది?

తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక వైద్యరంగంలో అద్భుత ప్రగతి సాధించింది. 2014కు ముందు గర్భిణీలు డెలివరీ కోసం ప్రైవేటు ఆసుపత్రులకు 70 శాతం ప్రభుత్వ ఆసుపత్రులకు 30 శాతం వచ్చేవారు. నేడు అది తలకిందులుగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే 30 నుండి 50 వేల వరకు అక్కడ ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే మేమే డబ్బులు ఇస్తాం. కెసిఆర్ కిట్టు ద్వారా మగ బిడ్డ పుడితే 12000, ఆడబిడ్డ పుడితే 13000, అందిస్తాం. అంతేకాకుండా 2000 రూపాయల కెసిఆర్ కిట్టు తో పాటు ట్రాన్స్పోర్ట్ తో సహా అన్ని మేము ఇస్తాం. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు జరిగింది. ప్రతిదీ అందుబాటులో ఉంది.

అనుమతి లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అనుమతి లేని ఆసుపత్రులు.. స్కానింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకుంటున్నాం. ఇది నిరంతరాయంగా కొనసాగే ప్రక్రియ.

మెడికల్ కళాశాల ఏర్పాటు తో జిల్లాకు ఏ విధంగా లాభం చేకూరుతుంది?

నేడు రాష్ట్రంలో 26 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. నాడు 5 లక్షల మందికి ఒక డాక్టర్ ఉంటే నేడు 5 వేలు మందికి ఒక డాక్టర్ ఉన్నాడు. మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఐదు సంవత్సరాల తర్వాత బయటికి వచ్చినా అనంతరం వెయ్యి మందికి ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారు.

డెలివరీల సంఖ్య ఏవిధంగా ఉంది? అనవసరంగా ఆపరేషన్లు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి?

ప్రతి ఏడాది మన వద్ద 21 వేల డెలివరీలు అవుతున్నాయి. 14 వేలు వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు కాగా 7 వేలు ప్రైవేట్ హాస్పిటల్ లో అవుతున్నాయి. గతంలో రిస్క్ ఎందుకులే అని 85 నుంచి 90 శాతం సిజేరియన్లు చేసేవారు. నేడు అది 50 శాతాని కంటే తక్కువగా ఉంది. అనవసరంగా సిజేరియన్లను చేసే వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటున్నాం.

డాక్టర్ గా మీ అభిప్రాయం?

సేవ చేసే అదృష్టం అందరికీ రాదు. వైద్య వృత్తి డబ్బుల కోసం పెట్టేది కాదు. గొప్పగా సేవ చేసే డాక్టర్లు అనేకమంది ఉన్నారు. కొద్దిమంది మాత్రమే కమర్షియల్ ఉండొచ్చు. నాకు ఎంతసేపు సర్వీస్ చేయాలని ఆలోచన ఉంటుంది. ఒక డాక్టర్ గా ఎంతో గర్వపడుతున్నా. సర్వీస్ లో ఎక్కడ కాంప్రమైజ్ కాను.

మహిళల మెరుగైన ఆరోగ్యానికి

పౌష్టికాహారం తప్పనిసరి

- **డాక్టర్ సౌజన్య**

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మహిళల మెరుగైన ఆరోగ్యానికి పౌష్టికాహారం, వ్యాయామం, మానసిక ఒత్తిడి లేకుండా ఉండడం, పిజ్జాలు , బర్గర్లు ఆహారంగా తీసుకోకుండా సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు, సమయానికి అనుగుణంగా ఆహారం తీసుకోవడం తప్పనిసరి. గర్భవతి నాటి నుండే మహిళలు పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల శిశువుపై అనేక సమస్యలు ప్రభావం చూపిస్తున్నాయి. మహిళల కుటుంబ పరిస్థితుల కారణంగా మానసిక ఒత్తిడి నేడు ఎక్కువైంది. దీనితో మహిళలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. పుట్టిన శిశువులు నుండి మొదలుకొని యుక్త వయసు వచ్చేసరికి తీసుకునే ఆహారం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఏడు సంవత్సరాలు 8,9,10 సంవత్సరాలకి రజస్వల పెద్దమనిషి కావడం జరుగుతుంది. వైట్ డిశ్చార్జ్ కావడం జరుగుతుంది. ఏడు సమస్యతో బ్లీడింగ్ ఎక్కువగా కావడం జరుగుతుంది. హార్మోన్స్ సమస్యతో నెల ముందే పీరియడ్స్ రావడంతో పిల్లలు సతమతమవుతున్నారు.మళ్లీ తిరిగి మందులు వాడాల్సి వస్తుంది.ఇందులతో తాత్కాలిక ఉపశమనమే లభిస్తుంది. పదిమందిలో ఆరుగురికి ఈ సమస్య నేటి కారణంగా తలెత్తుతుంది. వ్యాయామం లేకపోవడం కూడా అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తాయి. టైంకి ఆహారం తీసుకోకపోవడం, పేస్టిసైడ్ మందులతో నేడు పంటలు పండిస్తున్నారు. పురుగు మందుల కారణంగా నేడు ప్రతి ఒక్కరికి మెరుగైన ఆహారం అందడం లేదు.దీంతో ఒబాయ్ సిటీ వస్తుంది. గర్భసంచిలో మార్పులు వస్తాయి. గర్భసంచి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వ్యాధుల సంక్రమిస్తున్నాయి. ఐదారు సంవత్సరాల నుండి సమస్యలు మహిళలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. గతంలో పెళ్లయిన సంవత్సరం తర్వాత మహిళ గర్భిణి, సాధారణంగా గర్భం ధరించేవారు. పదిమందిలో ఏ ఒక్కరికో గర్భ సమస్య తలెత్తేది.నేడు ఆ పరిస్థితి తీవ్రంగా తలకిందులైంది. ప్రతి పదిమందిలో గర్భం దాల్చడానికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మహిళలకు అండలు లేకపోవడం , విడుదల కాకపోవడం, భర్తకు కణాల సంఖ్య తగ్గడం వంటివి సమస్యలు ఎక్కువయ్యాయి.దీంతో ప్రెగ్నెన్సీలు లేటుగా అవడం జరుగుతుంది. హార్మోన్స్ లేకపోవడంతో అయువైకి వెళ్లడం, లక్షల లక్షల ఖర్చు పెట్టడం జరుగుతుంది. అక్కడ సమస్య పరిష్కారం కాకపోవడంతో, టెస్ట్ ట్యూబ్ బేబీ లకు దంపతులు ప్రాధాన్యత వస్తున్నారు .



ప్రెగ్నెన్సీ కోసం లక్షలు ఖర్చు పెడుతున్నారు.థైరాయిడ్ ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మెరుగైన పౌష్టికాహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతతతోనే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు. ప్రతి కుటుంబంలో ప్రతి మహిళను ఆ ఇంటి బాధ్యులు ప్రేమతో బలమైన ఆహారాన్ని అందిస్తేనే భావిభారత మహిళలను భవిష్యత్ సమాజాన్ని నిర్మించుకోవచ్చు.

మానసిక సమస్యలపట్ల అశ్రద్ధ తగదు

- **మానసిక వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ**

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ప్రతి తల్లిదండ్రులు పిల్లల మానసిన స్థితి పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శివరామకృష్ణ అన్నారు. ప్రధానంగా విద్యార్థులు పరీక్షల సమయంలోనూ, ఫలితాల సమయంలోనూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు ధైర్యాన్ని నింపి వారితో స్నేహభావంగా మెలగాలని అన్నారు. ఇతరులతో మార్కులను పోల్చి పిల్లలను ఇబ్బంది పెడితే వారు తీవ్ర మానిసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ధైర్యం నింపి వారిని ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో సెల్‌ఫోన్ వల్ల తీవ్ర మానసిక సమస్యలు వస్తున్నాయని తెలిపారు. వాటికి బానిసలై మానసిక రోగులుగా మారుతున్నారని తెలిపారు. పిల్లలను శారీరక వ్యాయామం ఉండే ఆటలు ఆడించాలి తప్ప సెల్‌ఫోన్‌లకు అలవాటు చేయవద్దని సూచించారు.



డిప్రెషన్, యాంగ్జైటీ : ఒత్తిడికి గురైన వారు ఉద్వేగాలకు లోనవుతుంటారు. ఇలాంటివారిలో యాంగ్జైటీ కనిపించడం మామూలే. ఇలా దీర్ఘకాలిక భావోద్వేగాలకు గురయ్యేవారిలో 80 శాతం మంది ఒత్తిడులకు లోనవుతుంటారు. వీరిలో చాలామంది కొంతకాలం తర్వాత తీవ్ర నిరాశ, నిస్పృహలకూ దీర్ఘకాలంలో డిప్రెషన్‌కు లోనైన దాఖలాలు చాలా ఉన్నాయి.

ఏ శారీరక లక్షణాల ద్వారా ఒత్తిడి ఉన్నట్లు గుర్తించవచ్చు..?

కొన్నిసార్లు తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ మనకు అది తెలియకపోవచ్చు. కానీ కొన్ని శారీరక లక్షణాలు సైతం ఒత్తిడిని గుర్తించేలా చేస్తాయి...

1. నిద్రపట్టకపోవడం
2. ఆకలి లేకపోవడం
3. కండరాలు బిగుతుగా పట్టేయడం.
4. మాటిమాటికీ తలనొప్పి
5. జీర్ణకోశ సమస్యలు
6. దీర్ఘకాలంగా దిగులు, బాధ లాంటివి ఉండి ఎంతకూ తగ్గకపోవడం.

ఇవి కనిపిస్తున్నప్పుడు ఆ శారీరకబాధలు చిన్నవే కదా అంటూ నిర్లక్ష్యం చేయకూడదు. వీలైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించి మానసిక ఒత్తిడి, శారీరక సమస్యలకు దారితీయకముందే జాగ్రత్తపడాలి.

సాధారణ వ్యక్తులతో పోలిస్తే డయాబెటిస్ రోగులకు డెంగ్యూ సోకితే ప్రమాదమా...

● డాక్టర్లు ఏం చెబుతున్నారు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

సాధారణ వ్యక్తులతో పోలిస్తే డయాబెటిస్ రోగులకు డెంగ్యూ సోకితే ప్రమాదమా.. ఏడిస్ జాతి దోమ కుట్టడం వల్ల డెంగ్యూ వస్తుంది. ఈ దోమలో ఉండే వైరస్ మనుషులకు వ్యాపిస్తుంది. డెంగ్యూ చాలా ప్రమాదకరమైన వ్యాధి. డెంగ్యూ ఇన్‌ఫెక్షన్‌లో ప్లేట్‌లెట్ల సంఖ్య బాగా పడిపోతుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. అటువంటి పరిస్థితిలో, డయాబెటిస్ ఉన్న వ్యక్తులు చాలా జాగ్రత్తగా ఉండాలి, అంతే కాదు ఇటీవల ఓ పరిశోధనలో డయాబెటిస్ ఉన్న రోగులకు డెంగ్యూ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. వారికి అప్పటికే బలహీనమైన రోగనిరోధక శక్తి ఉంటుందని, ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్నప్పుడు ఇన్‌ఫ్లమేటరీ మార్కర్ మరింత చురుకుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

జాగ్రత్తగా ఉండాలి

పూణేలోని కార్డియోమెట్ క్లినిక్‌కి చెందిన డాక్టర్ వైశాలి పాఠక్ ఇదే విషయంపై మాట్లాడుతూ ఆమె డయాబెటిక్ రోగులు జాగ్రత్తగా ఉండాలి ఎందుకంటే వారికి డెంగ్యూ ఉంటే సమస్యలు పెరుగుతాయి. డెంగ్యూలో జ్వరం వస్తోందని, దీని వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో సమస్యలు పెరుగుతాయన్నారు. అందుకే మధుమేహ వ్యాది .గ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలి. డెంగ్యూ జ్వరంలో జీవక్రియ రేటు పెరుగుతుందని డాక్టర్ పాఠక్ చెప్పారు. దీని కారణంగా, రక్తంలో చక్కెర చాలా పెరగడం , తగ్గడం ప్రారంభమవుతుంది. ఇది సకాలంలో తీసుకోకపోతే, తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి డయాబెటిక్ పేషెంట్‌కు డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే డాక్టర్ వద్దకు తీసుకెళ్లాలి.

డయాబెటిక్ పేషెంట్ డెంగ్యూ వస్తే ఏం చేయాలి?:

డయాబెటిక్ రోగికి డెంగ్యూ జ్వరం వచ్చినట్లయితే, రక్తంలో చక్కెరను నిరంతరం తనిఖీ చేయాలి. రోగి రక్తంలో చక్కెర స్థాయి సాధారణం కంటే ఎక్కువగా ఉంటే, ఆలస్యం చేయకుండా డాక్టర్ వద్దకు తీసుకెళ్లాలని డాక్టర్ పాఠక్ చెప్పారు. ఇది కాకుండా, మధుమేహ వ్యాది .గ్రస్తులకు డెంగ్యూ వచ్చినట్లయితే, రోగికి డీహైడ్రేషన్ రాదని గుర్తుంచుకోవాలి. దీని కోసం నిరంతరం నీరు ఇవ్వాలి. డెంగ్యూలో రక్తనాళాల నుంచి ద్రవాలు లీకేజీ అయ్యే అవకాశం ఉందన్నారు. దీని వల్ల రక్తపోటు తగ్గుతుంది. దీని అర్థం శరీరం నుండి ఎక్కువ నీరు రావడం ప్రారంభమవుతుంది. అందుకే రోగి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. డయాబెటిక్ పేషెంట్లకు డెంగ్యూ జ్వరం వస్తే రోజూ కనీసం 3 లీటర్ల నీరు తాగాలని డాక్టర్ పాఠక్ చెబుతున్నారు.













గ్రూప్‌-4 పరీక్షకు అంతా సిద్ధం

నవతెలంగాణ-కోదాడరూరల్‌

శనివారం జరిగే గ్రూప్‌-4 పరీక్షకు అంతా సిద్ధం చేశామని తహసీల్దార్‌ శ్రీనివాస్‌శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పట్టణంలో 23 సెంటర్లలో గ్రూప్‌-4 పరీక్ష జరుగుతున్నట్లు తెలిపారు.పరీక్ష ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు అదే విధంగా మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్ష జరిగే సమయాలలో జిరాక్స్‌ కేంద్రాలను మూసివేయాలని యజమానులను ఆదేశించారు.పరీక్షాకేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్‌ అమలు చేస్తున్నామని తెలిపారు.త్వరగా పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని సూచించారు.



రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించాలి

నవతెలంగాణ-నాగారం

రైతులకు ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డుశంకర్‌ కోరారు.శుక్రవారం నాగారం మండలకేంద్రంలో తహసీల్దార్‌ కార్యాలయం ముందు అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ సీజన్‌ ప్రారంభమై నెలరోజులు గడిచినా రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచలేదన్నారు.రైతులకు బ్యాంకు రుణంతో పాటు అకాల వర్షానికి నష్టపోయిన వారికి అకౌంట్‌లో ప్రకటించిన రూ.10 వేలు వెంటనే ఇవ్వాలని కోరారు.పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలని కోరారు.ప్రతి గ్రామంలో కో-ఆపరేటివ్‌ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు ఎరువులు అందించాలని సూచించారు.అనంతరం తహసీల్దార్‌ హరిశ్చంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్‌ కార్యదర్శి సంపేట కాశయ్య, ఏఐకేఎంఎస్‌ నాయకులు బయ్య లింగయ్య, జాజుల సామేలు, ధనుంజయ్‌, సతీష్‌, విక్రమ్‌, కళింగారెడ్డి,పల్లెర్ల సోమన్న, గాదిదల శ్రీను, రామలింగం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగుకు ఉచిత విద్యుత్‌ ఇచ్చిన ఘనత సీఎందే

నవతెలంగాణ-పెన్‌పహాడ్‌

సాగుకు ఉచిత విద్యుత్‌ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్ర విద్యుత్‌ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, సీఎం కేసీఆర్‌ వల్లే సాధ్య మైందన్నారు.రైతుబంధు సాయాన్ని మండలంలోని 15,725 మంది రైతులకు 18.37 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేశామన్నారు.కొనుగోలుకేంద్రాల ద్వారా వర్షంలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశామని గుర్తుచేశారు.ప్రభుత్వ పాఠశాలలలో రాగిజావతో పాటుగా నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పీఏసీఎస్‌ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్‌ శేషగిరిరావు,ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌, ఏవో కృష్ణసందీప్‌ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో లయన్స్‌ సేవలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా లైన్స్‌ క్లబ్‌ సేవలు అందిస్తున్నామని లయన్స్‌ వనిత డైమండ్‌ క్లబ్‌ అధ్యక్ష కార్యదర్శులు రాయపూడి ఆశాలత, మాశెట్టి గీత తెలిపారు శుక్రవారం స్థానిక ప్రెస్‌ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. నూతనంగా క్లబ్‌ కార్యవర్గం ఎన్నికైందని నేటి నుండి ఏరియా ఆసుపత్రిలో రోగుల బంధువులకు అందించే అల్పాహారం వితరణ ఈ క్లబ్‌ బాధ్యత వహిస్తారని తెలిపారు.



ఇప్పుడు వరకు 234 రోజుల నుండి ఆసుపత్రిలో అల్పాహారం అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా వనిత డైమండ్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు క్లబ్‌ కృషి చేస్తుందన్నారు. పేదలకు అనేక సేవలు అందించేందుకు క్లబ్‌ ముందుంటుందన్నారు ప్రజలకు అవసరమైన సేవలను అందించడమే లక్ష్యంగా వనిత డైమండ్‌ క్లబ్‌ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌ క్లబ్‌ రీజియన్‌ చైర్మన్‌ మాశెట్టి శ్రీనివాస్‌, జోనల్‌ చైర్మన్‌ భాగ్యలక్ష్మి రాయపూడి జగన్మోహన్‌రావు, బిఎం నాయుడు, ఆ క్లబ్‌ కోశాధికారి సామ సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశం ఎమ్మెల్యే కావాలని తిరుపతిలో పూజలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈ ఏడాది జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నకరేకల్‌ నియోజకవర్గం శాసనసభ్యులు గా వేముల వీరేశం గెలిచి ప్రజలకు సేవ చేసే అదృష్టం కలగాలని కోరుతూ శుక్రవారం చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వెంకటేశ్వరస్వామి ఆశీసులు ఉండాలని నకరేకల్‌ నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి చెందాలని స్వామి వారిని కోరారు.



ఇండ్ల కోసం 3న కలెక్టరేట్‌ ధర్నా

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం

నవతెలంగాణ-చండూర్‌

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ నెల 3న కలెక్టరేట్‌ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. శుక్రవారం గట్టుప్పల్‌ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి, ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, 5 లక్షల రూపాయలకు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకునే పేదలందరికీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్‌,కర్నాటి సుధాకర్‌, పగిళ్ల శ్రీనివాస్‌ కుకునూరు నాగేష్‌, దోటి శేఖర్‌,ఎండి రబ్బాని, పడసబోయిన యాదగిరి,అచ్చిన శ్రీనివాస్‌, ఖమ్మం రాములు,దుబ్బాక రాములు,తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్‌ బోల్తా -బాలుడు మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్‌

మండలపరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన షేక్‌ నాగుల్‌మీరా శుక్రవారం వ్యవసాయ పనుల నిమిత్తం తమ వ్యవసాయ క్షేత్రానికి కుటుంబ సభ్యులను తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ బోల్తా పడి కుమారుడు అనుజిత్‌ (7) అక్కడికక్కడే మృతిచెందాడు.తీవ్ర గాయాలపాలైన నాగుల్‌మీరా అతని భార్య అమీనాను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పీవైఎల్‌ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్‌

పీవైఎల్‌ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని డివిజన్‌ అధ్యక్షుడు కామల్ల అనంతరామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పీవైఎల్‌ రాష్ట్ర మహాసభలకు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నాయకులు మద్దెల వెంకన్న, కార్తీక్‌, బుచ్చిబాబు, చారి,చక్రి, పండు,కామల్ల ప్రతాప్‌ తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్‌ విద్యాసంస్థలయాజమాన్యాలతో కుమ్మక్కైన ఎంఈఓ

నవతెలంగాణ-దేవరకొండ

ఎంఈఓ ప్రయివేట్‌ విద్యాసంస్థల యాజమాన్యాలతో కుమ్మక్కయ్యాడని,వెంటనే ఎంఈఓపై తీసుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్‌ రమేష్‌నాయక్‌ డిమాండ్‌ చేశారు.శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకునే నాథుడే లేరన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకునే నాథుడే లేడన్నారు. రెగ్యులర్‌గా టీచర్స్‌ స్కూల్‌కు వస్తున్నారా లేదా అని పర్యవేక్షించాల్సిన ఎంఈఓ పట్టించుకోవడం లేదన్నారన్నారు.ఎంఈఓ కార్యాలయంలో ఒక్కో సంతకానికి ఒక్కో రేట్‌ తీసుకుంటూ విద్యావ్యవస్థను దిగజారుస్తున్నారని ఆరోపించారు.వెంటనే ఎంఈఓపై చర్యలు తీసుకోని పక్షంలో కలెక్టర్‌, డీఈఓకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్‌ కొండ లలిత, పట్టణ అధ్యక్షుడు అట్టికేశ్వరందయాకర్‌, స్వేరో స్టూడెంట్‌ యూనియన్‌ అధ్యక్షులు ఇంజమూరి శేఖర్‌, శ్రీరామదాసు తరుణ్‌చారి, జంతుక అనిల్‌, మాతంగి జాన్‌, అంకురి శ్రావణ్‌ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం లక్ష్యం సాధించేలా కృషి చేయాలి

- మొక్కలు పంపిణీ చేసి ప్రోత్సహించాలి
- కలెక్టర్‌ వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్‌

నల్లగొండ జిల్లాలో 100 శాతం 9వ విడత హరితహారం లక్ష్యం సాధించేలా కృషి చేయాలని కలెక్టర్‌ వినయ్‌ కృష్ణారెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌ నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో జిల్లా కలెక్టర్‌ వీడియో కాన్ఫరెన్స్‌ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు హరితహారం కార్యక్రమంలో అధికారయంత్రాంగం పూర్తిగా భాగస్వామ్యం కావాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, అదేవిధంగా మున్సిపాలిటీలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. 9వ విడత హరితహారం లో భాగంగా 65 లక్షల మొక్కలు లక్ష్యంగా వివిధ ప్రభుత్వ శాఖలకు లక్ష్యంగా కేటాయింపు చేశారు అన్నారు. అందులో ముఖ్యంగా అటవీ శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎక్సైజ్‌, విద్యా శాఖ,మున్సిపాలిటీ, వివిధ శాఖల వారిగా పూర్తి వివరాలు, అదేవిధంగా మండలాల వారిగా లక్ష్యాలను ఎప్పటికప్పుడు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ కు నివేదికలు పంపించాలని ఆయన ఆదేశించారు. గ్రామపంచాయతీల వారిగా మండల స్థాయి అధికారులు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అందులో భాగంగా అటవీ శాఖ వ్యవసాయ శాఖ విద్యాశాఖ అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. మున్సిపాలిటీలలో మున్సిపల్‌ కమిషనర్లు ప్రత్యేక చొరవ తీసుకొని మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి నాటేందుకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. హరితహారం కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. కార్యక్రమ వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ కుష్బుగుప్తా,డీఎఫ్‌ఓ రాంబాబు, జిల్లా పరిషత్‌ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డీఆర్‌డీఓ పీడీ కాళిందిని, పాల్గొన్నారు.

పాల్తీతండాలో మహాజన్‌ సంపర్క్‌అభియాన్‌

పెద్దవూర :మండలంలోని పాల్తీతండాలో మహాసంపర్క్‌అభియాన్‌ కార్యక్రమం భారత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై బూత్‌ 79లో బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్ల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పాల్తీతండా గ్రామంలో బీజేపీ నాగార్జునసాగర్‌ నియోజకవర్గ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌ శంకర్‌నాయక్‌ ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మోడీ సర్కార్‌ 9 ఏండ్ల పాలనలో దేశం సాధించిన విజయాలు, తెలంగాణ రాష్ట్రానికి మోడీ సర్కార్‌ ఇచ్చిన నిధుల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి రమావత్‌ దేవ్‌సింగ్‌, మండల ఉపాధ్యక్షులు దేగావత్‌ జగన్‌, బూత్‌ కమిటీ సభ్యులు పాల్తీహరిలాల్‌, బాణావత్‌ మత్యానాయక్‌, పాల్తీ దస్రు, పాల్తీ కృష్ణ, పాల్తీ రాందాస్‌, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.